# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 10, జనవరి 2026 16 పేజీలు




## చెనా మంజా విక్రయించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు

2వ పేజీలో...

జూనియర్ కళాశాల మైదానంలో ప్రారంభోత్సవ సభ మంత్రుల పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



కళాశాల మైదానాలే అడ్డాలు

పోలీసులు కన్నుగప్పి అక్రమ రవాణా

# గంజాయి మత్తులో చిత్తవుతున్న.. యువత

2 లో..

మంథని ప్రభాతవార్త: మంథని ప్రాంతంలో యువత రోజురోజుకు మత్తుకు బానిస అవుతున్నారు. కళాశాల మైదానాలు వీరు అడ్డాలు గా ఏర్పాటు చేసుకొని విచ్చలవిడిగా గంజాయిని సేవిస్తున్నారు. ప్రధానంగా యువత దీనికి బానిసలుగా మారి పోవటంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. యువతకు కొంతమంది వ్యక్తులు అక్రమ మార్గంలో గంజాయిని చేరవేస్తుండ గా వారు దానిని సిగరెట్ల ద్వారా నిర్మానుషమైన ప్రాంతాల్లో ముఖ్యంగా కళాశాలలకు చెందిన మైదానాల్లో వారు గంజాయిని సేవిస్తూ మత్తులోకి జారిపోతున్నారు.

గత రెండు రోజుల క్రితం మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గంజాయి సేవిస్తున్న పలువురిని పోలీసులు పట్టుకున్న విషయం తెలిసిందే. ఇదే విధంగా గతంలో అనేక పర్యాయాలు యువతను పోలీసులు గంజాయి మత్తు మందు సేవిస్తుండగా, తరలిస్తుండగా పట్టుకున్న సందర్భాలు అనేక ఉన్నాయి. గంజాయి విషయంలో పోలీసులు ఎన్నిసార్లు కౌన్సిలింగ్ చేసినను యువత లోపల మార్పు రావడం లేదు. మంథని ప్రాంతానికి సమీపంలో జేఎన్టీయూ కళాశాల ఉండటంతో అక్కడికి ప్రతినిత్యం గంజాయి ఏదో రూపంలో చేరుతుంది. అక్కడ విద్యార్థుల వద్ద అనేకసార్లు గంజాయి ని పోలీసులు పట్టుకున్నారు. కాగా జేఎన్టీయూ కళాశాల నుండి అదేవిధంగా ముత్తారం మండలం, మల్హార్ మండలం నుండి మంథని ప్రాంతానికి




2 లో..

# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీకి కట్టుదిట్టమైన ఏర్పాట్లు

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండంలో ప్రభుత్వం నిర్మించిన రెండు పడకగదుల ఇళ్ల ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ హర్ష అధికారులను ఆదేశించారు. జనవరి పదకొండున జరిగే ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణతో కలిసి జిల్లా కలెక్టర్ రామగుండం నగరంలో మంత్రుల పర్యటనకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయ పరిధిలోని హెలిప్యాడ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేస్తున్న సభ, గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.

రామగుండం నగరంలో నిర్మించిన 633 రెండు పడకగదుల ఇళ్లను మంత్రులు ప్రారంభించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా జూనియర్ కళాశాల

# మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్డు మాయం!



2 లో..

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: విద్యార్థులకు పౌష్టికాహారం, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని పాలకులు, అధికారులు ప్రసంగాలకు పరిమితమయ్యారు. క్షేత్రస్థాయిలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం ద్వారా అందించే భోజన నాణ్యతను పరిశీలించే వారు కరువయ్యారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు పెరిగిన ధరల సాకు చెప్పుతూ విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు. పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాల కల్పనతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించేలా చూసుకోవాల్సిన అమ్మ ఆదర్శ కమిటీలు ప్రధానోపాధ్యాయు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. దీంతో భోజన నిర్వాహకులు ఇష్టరాజ్యంగా విద్యార్థులకు భోజనం వడ్డించి చేతులు

- విద్యార్థులకు అందని గుడ్డు
- ధర పెరగడంతో భరించ లేమంటున్న వంట కార్మికులు
- పాఠశాలల్లో వారానికోకసారి గుడ్డు వడ్డన
- పోషక ఆహారానికి దూరమవుతున్న విద్యార్థులు
- ఎంఈఓ, హెచ్ఎంల తీరుపై మండిపడుతున్న తల్లిదండ్రులు
- ధరలను నియంత్రించడంలో అధికారులు విఫలం

## మధ్యాహ్నం"కోడిగుడ్డు" మాయం..!

(మొదటి పేజీ తరువాయి..)

కడుక్కుంటున్నారు. నాణ్యమైన భోజనం లేకపోవడంతో విద్యార్థులు ఇంటి వద్ద నుండి కొందరు భోజనం తెచ్చుకుంటగా, మరికొందరు మధ్యాహ్నం పూట ఇంటికి వెళ్లి భోజనం చేసి తిరిగి పాఠశాలకు వస్తున్నారు. ఇటీవల కోడిగుడ్డు ధర అమాంతం పెరగడంతో వారానికి మూడుసార్లు భోజనంలో వడ్డించాల్సిన గుడ్డు కాస్త వారానికి ఒకసారి దర్శనమిస్తుంది. మరి కొన్ని పాఠశాలలో మధ్యాహ్న భోజనంలో గుడ్డు కాస్త కనిపించకుండా పోతుంది. ప్రభుత్వం వంట కార్మికులకు గుడ్డుకు రూ.6 చొప్పున అందిస్తుండగా మార్కెట్లో దాని విలువ రూ.8 పైగా పెరిగింది. తాము కోడిగుడ్డును అందించ లేమని వంట కార్మికులు పేర్కొంటున్నారు. గతంలో రూ.6 కంటే తక్కువగా ఉన్న గుడ్డు రూ.8 పైగా చేరడంతో ఎక్కువ సంఖ్యలో విద్యార్థు లు ఉన్న పాఠశాలల్లో మూడుసార్లకు బదులు వారానికి ఒకసారి అందిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రధానో పాధ్యాయులకు విద్యాకమిటీలకు ఈ విషయం తెలిసినా ఏమీ అనలేని పరిస్థితి నెలకొంది. కొన్నిచోట్ల రెండు సార్లు గుడ్డు అందిస్తున్నారు. కోనరావుపేట మండలంలో మొత్తం 46 ప్రభు త్వ పాఠశాలలు ఉండగా అందులో ప్రాథమిక పా ఠశాలలు 29, ప్రాథమికోన్నత పాఠశాలలు 4, ఉన్నత పాఠశాలలు 12, మోడల్ పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలలో 3154 విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తున్నారు. కోనరావుపేట మండల కేంద్రంలోని జడ్పి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించక పోవడంతో పాటు కోడిగుడ్డు వారానికి ఒకసారి పెడుతున్నారని విద్యార్థులు ఆరోపించారు. అంతేకాకుండా మధ్యాహ్నం భోజనం చేయకుండా కొందరు విద్యార్థులు ఇళ్లలోకి వెళ్లి భోజనం చేసి రావడం దీనికి నిదర్శనంగా నిలుస్తుంది. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు గుడ్లు, సరుకులు పంపిణీ చేస్తున్నట్లు పాఠశాలలకు ప్రభుత్వమే గుడ్లు పంపిణీ చేస్తే తమపై భారం పడకుండా ఉంటుందని మధ్యాహ్న భోజన కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుడ్లు, కూరగాయలు, నిత్య వసరుకుల ధరలు అమాంతం పెరగడంతో ప్రభుత్వ పాఠశాలల్లో వంటచేసే మధ్యాహ్న భోజన కార్మికులు అప్పులు చేసి వంటలు చేసే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం నెలకు మధ్యాహ్న భోజన కార్మికులకు గౌరవ వేతనంగా రూ.3 వేలు అందిస్తోంది. కేవలం బియ్యం మాత్రమే ప్రభుత్వమే సరఫరా చేస్తుంది. వంట చేసేందుకు సరుకులకు 1 నుంచి 5 వ తరగతి విద్యార్థులకు రూ.6.78 పైసలు చెల్లి స్తుండగా, 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు రూ.10.17 పైసలు చొప్పున చెల్లిస్తోంది. ధరలు పెరగడం దానికి తోడు ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో సరుకులను వంట కార్మికులు అప్పులు చేసి కొనుగోలు చేసే పరిస్థితి నెలకొంది. వారం కిందట సుద్దాలలో మధ్యాహ్నం భోజనం సరిగ్గా విద్యార్థులకు పెట్టడం లేదని తల్లి దండ్రులు ఎంఈఓ ను నిలదీశారు. పెరిగిన ధరల సాకు చెప్పి, విద్యార్థులకు గుడ్డు పెట్టడం లో కోత విధించిన పర్యవేక్షించాల్సిన ప్రధానో పాధ్యాయులు పట్టించుకోవడంలేదని విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి విద్యార్థులకు మూడుసార్లు కోడిగుడ్డును అందించేలా చర్యలు తీసుకోవడంతోపాటు, ధరల నియంత్రణ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి కుంటేలి నాగరాజు, సర్పంచ్ ల ఫోరం కన్వీనర్ కోనరావుపే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి. వారానికి మూడు రోజులు తప్పకుండా విద్యార్థులకు కోడుగుడ్డు భోజనంలో పట్టించాలి. విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే విద్య సక్రమంగా వస్తుంది. మధ్యాహ్న భోజనం తీరుపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ధరల నియంత్రణ చేసేలా ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకు వస్తాము.

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీకి కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

రామగుండంలో ప్రభుత్వం నిర్మించిన రెండు పడకగదుల ఇళ్ల ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ హర్ష అధికారులను ఆదేశించారు. జనవరి పదకొండున జరిగే ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణతో కలిసి జిల్లా కలెక్టర్ రామగుండం నగరంలో మంత్రుల పర్యటనకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయ పరిధిలోని హెలిప్యాడ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేస్తున్న సభ, గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.

రామగుండం నగరంలో నిర్మించిన 633 రెండు పడకగదుల ఇళ్లను మంత్రులు ప్రారంభించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా జూనియర్ కళాశాల మైదానంలో 633 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు, 479 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, 576 మంది నిరుపేదలకు ఇంటి స్థలాల పట్టాలు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. మంత్రుల పర్యటన దృష్ట్యా హెలిప్యాడ్ వద్ద అవసరమైన భద్రతా ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. బహిరంగ సభ నిర్వహించే జూనియర్ కళాశాల మైదానంలో బ్యారికేడ్లు, వేదిక, శబ్ద వ్యవస్థ, తాగునీటి సదుపాయాలు, ప్రజల కూర్చునే ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

లబ్ధిదారుల జాబితాలు, మంజూరు పత్రాల కాపీలు ముందుగానే సిద్ధం చేయాలని తెలిపారు అనంతరం గోదావరిఖని సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు సమయానికి అందుబాటులోకి తేవాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు, రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులు, ఇతర శాఖల అధికారులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

# చెనా మంజా విక్రయించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు

### కమిషనరేట్ పరిధిలో చెనా మంజా అమ్మకాలపై విస్తృత తనిఖీలు

### పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**

చెనా మంజా విక్రయించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని రామగుండం సిపి అంబర్ కిషోర్ హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్లలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని చెనా మంజా అమ్మకాలపై విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగింది. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజల ప్రాణభద్రతను కాపాడే లక్ష్యంతో చెనా మంజా అమ్మకాలు, నిల్వలు, రవాణాపై పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. చెనా మంజా వల్ల ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, చిన్నారులు, పక్షులు తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారని, గతంలో పలువురు గాయపడిన ఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో, ముందస్తు చర్యలలో భాగంగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక బృందాలతో మార్కెట్లు, దుకాణాలు, గోదాములు, రోడ్లపై విస్తృత తనిఖీలు చేపట్టారు. చెనా మంజా తయారీ, అమ్మకం, నిల్వ, వినియోగం పూర్తిగా నిషేధించబడిరదని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా చైనా మంజాను విక్రయించినా లేదా వినియోగించినా సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి (చెనా మంజాను వినియోగించకుండా ఉండాలని, తమ పిల్లలను కూడా దాని నుంచి దూరంగా ఉంచాలని సూచించారు. ఎక్కడైనా (చెనా మంజా అమ్మకాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, ప్రజల సహకారంతోనే ప్రమాదాలను పూర్తిగా నివారించగలమని తెలిపారు.

# గంజాయి మత్తులో చిత్తవుతున్న యువత

(మొదటి పేజీ తరువాయి..)

విచ్చల విడిగా గంజాయి సరఫరా అవుతున్నను పోలీసులు వాటిని పట్టుకోలేక పోతున్నారు. ఇప్పటికైనా పోలీసులు , ఎక్సైజ్ సిబ్బంది గంజాయి విక్రయాల పైన దృష్టి సారించి గంజాయి సరఫరా చేసే వారిని, సేవించే వారిని పట్టుకుని చట్టపరంగా శిక్షి ంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా యూరియా పంపిణీ చేయాలి

### -జిల్లా కలెక్టర్ సత్యశారద

**నర్సంపేట/ చెన్నారావుపేట, జనవరి 2, ప్రభాతవార్త**

యూరియా కంపెనీ ఎలాంటి ఆటంకాలు లేకుండా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శుక్రవారం నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పిఏసిఎస్ ఎరువుల పంపిణీ కేంద్రాన్ని, అలాగే చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలోని ఎరువుల పంపిణీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సొసైటీలో యూరియా నిల్వలు, యూరియా టోకెన్ల పంపిణీ విధానం, రైతులకు ఎరువుల పంపిణీ జరుగుతున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. అక్కడున్న రైతులతో నేరుగా మాట్లాడారు. యూరియా పంపిణీ ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు సౌకర్యంగా యూరియా పొందేందుకు ఎక్కువ సంఖ్యలో కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి రైతు తన పంట విస్తీర్ణం ఆధారంగా మాత్రమే ఎకరానికి ఒక్క బ్యాగ్ యూరియా తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం మొక్కజొన్న పంట వేసిన రైతులు మాత్రమే యూరియా తీసుకోవాలని తెలియజేశారు. నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలో 430 బస్తాలు, రామవరం గ్రామంలో 420 బస్తాలు, బంజీపేట్‌లో 170 బస్తాలు, చెంద్రాయపల్లిలో 170 బస్తాలు, జగన్నాథపల్లిలో 80 బస్తాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. అలాగే చెన్నారావుపేట మండలం లింగగిరి గ్రామంలో 444 బస్తాలు, జల్లి గ్రామంలో 444 బస్తాలు, అక్కలచెడ్ గ్రామంలో 444 బస్తాల యూరియా పంపిణీ చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. గోడౌన్‌లో ప్రస్తుతం 5,500 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని, అర్హులైన ప్రతి రైతుకు యూరియా అందేలా పంపిణీ కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సహకార అధికారి నీరజ, వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపకుల సమస్యలను తమ పరిధిలో పరిష్కరిస్తాను

### - కేయు విసి ప్రతాపరెడ్డి

**ఎడ్యుకేషన్ కేయూ, జనవరి 2 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో పనిచేస్తున్న ఒప్పంద, పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను తమపరిధిలో ఉన్న మేరకు పరిష్కరించేందుకు కృషి చేస్తానని కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ కర్ణాకర్ రావు అధ్యక్షతన నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల కార్యక్రమానికి ఆచార్య ప్రతాప్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో 1976 కాలంలో కేవలం 3కళాశాలలు మాత్రమే ఉండేవని, వాటిలో వరంగల్‌లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఒకటని గుర్తు చేశారు. శతాబ్దానికి చేరువైన సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ కళాశాల ఔన్నత్యాన్ని మరింత పెంపొందించేందుకు అధ్యాపకులు అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో ఏ కార్యక్రమాన్ని చేపట్టాలన్నా కార్యనిర్వాహక మండలి అనుమతి తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి మాట్లాడారు. అనంతరం అధ్యాపకుల సంఘం ఆధ్వర్యంలో ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రంలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, ఎన్జీవో సంఘం నాయకులు సుశీల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బెదిరింపులకు పాల్పడ్డ ముగ్గురు వ్యక్తుల అరెస్ట్

### ఎయిర్ గన్ రైఫిల్, ఎయిర్ గన్ పిస్టల్, తల్వార్, మూడు చిన్న కత్తుల స్వాధీనం

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల ఏరియాలో ఎయిర్టెల్ నెట్వర్క్ సర్వీసెస్ నిర్వహించే ఉద్యోగస్తులను కోరుట్ల మొబైల్ అసోసియేషన్ పేరుతో ఎయిర్టెల్ వాళ్ళు ఇక్కడ బిజినెస్ నిర్వహించాలంటే వాళ్ళ మొబైల్ అసోసియేషన్ వాళ్లకి రూ. 10 లక్షల డబ్బులు ఇస్తేనే ఇక్కడ బిజినెస్ చేయాలని బెదిరింపులకు పాల్పడ్డ ముగ్గురు వ్యక్తుల అరెస్ట్ చేసినట్లు కోరుట్ల సిఐ సురేష్ బాబు, ఎస్సై చిరంజీవి లు తెలిపారు. వారి వివరాల ప్రకారం ఈనెల 6 వ తారీకు కోరుట్ల పిఎస్ లో నమోదైన కేసు యొక్క వివరాలు ఏమనగా కోరుట్ల ఏరియాలో ఎయిర్టెల్ నెట్వర్క్ సర్వీసెస్ నిర్వహించే ఉద్యోగస్తులను కొంతమంది కోరుట్ల మొబైల్ అసోసియేషన్ పేరుతో ఎయిర్టెల్ వాళ్ళు ఇక్కడ బిజినెస్ నిర్వహించాలంటే వాళ్ళ మొబైల్ అసోసియేషన్ వాళ్లకి రూ. 10 లక్షల డబ్బులు ఇస్తేనే ఇక్కడ బిజినెస్ నిర్వహించగలరని, లేకుంటే ఇక్కడ బిజినెస్ చేయకుండా చేస్తామని వారిని తుపాకులు, కత్తులతో వీడియో కాల్ చేసి బెదిరించారని , దానికి భయపడి వాళ్ళు రూ. 30 వేలు ఇట్టి వ్యక్తులకి ఆన్లైన్ ట్రాన్సాక్షన్ ద్వారా పంపించామని, ఎయిర్టెల్ డివిజనల్ డిస్ట్రిబ్యూటర్ అయిన దండ బోయిన అరుణ్, ఇచ్చిన ఫిర్యాదు చేశారన్నారు. వారి ఫిర్యాదు మేరకు మార్త శివకుమార్, భోగ శ్రీనివాస్, అడ్డగట్ల సురేష్ అనే ముగ్గురు వ్యక్తుల పైన కేసు నమోదు చేసి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, మెట్టుపల్లి డిఎస్పి ఏ.రాములు ఆధ్వర్యంలో కోరుట్ల సిఐ బి.సురేష్ బాబు, కోరుట్ల ఎస్సై ఎం.చిరంజీవి రెండు టీములుగా ఏర్పడి గురువారం సాయంత్రం ఈ బెదిరింపులకి పాల్పడ్డ ఈ ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి ఒక ఎయిర్ గన్ రైఫిల్, ఒక ఎయిర్ గన్ పిస్టల్, ఒక తల్వార్, మూడు చిన్న కత్తులని, వాళ్ల వీడియో కాల్ చేయడానికి ఉపయోగించిన సెల్ ఫోన్ లని స్వాధీనపరచుకున్నామన్నారు. వారిని శుక్రవారం కోర్ట్ మందు హాజరుపరిచి రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు భవిష్యత్తులో ఎవరైనా కోరుట్ల పట్టణంలోని వ్యాపారస్తులను, రియాల్టర్లను, రైస్ మిల్లర్స్ యజమానులను బెదురింపుల పేరుతో డబ్బుల వసూళ్లకు పాల్పడినట్లతే వారిపై కూడా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని రౌడీషీట్లు ఓపెన్ చేసి, పిడి యాక్ట్ కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.



# నిరుపేద విద్యార్థిని చదువుకు భరోసా...

### అండగా నిలుస్తున్న స్టూడెంట్ అడాప్షన్ ప్రోగ్రాం కన్వీనర్ డా. గొల్లపల్లి గణేశ్..

**బీర్ పూర్ ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన విద్యార్థిని వెయ్యనూరి సువిష్ణ రాణి ట్రిబుల్ ఐటీ బాసర లో ఇంటిగ్రేటెడ్ బీటెక్ 1వ సంవత్సరం చదువుతున్నది. అయితే ఆ అమ్మాయికి తండ్రి ఇటీవల మరణించగా ఆర్థిక ఇబ్బందులతో చదువు కొనసాగించలేని స్థితిలో తన తుంగూర్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఆ విద్యార్థిని పరిస్థితిని స్టూడెంట్ అడాప్షన్ ప్రోగ్రాం కన్వీనర్ డా. గొల్లపల్లి గణేశ్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఆ అమ్మాయిని స్టూడెంట్ అడాప్షన్ ప్రోగ్రాం ద్వారా దత్తత తీసుకోగా అమెరికాలో ఉంటున్న ధర్మపురికి చెందిన ఎన్నారై విద్యార్థి చదువుకు అయ్యే ఖర్చులు సంవత్సరానికి 15 వేల చొప్పున (6 సంవత్సరాలు) చెల్లించడానికి ముందుకు వచ్చారు. అందుకు గాను మొదటి సంవత్సరం ఖర్చులు రూ. 15 వేలు శుక్రవారం రోజు అమ్మాయికి మండల విద్యాధికారి శ్రీ నాగభూషణం మరియు తుంగురు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. దాతలకు సంస్థ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా



స్టూడెంట్ అడాప్షన్ ప్రోగ్రాం కమిటీ కన్వీనర్ గణేష్ మాట్లాడుతూ పేద విద్యార్థుల చదువుకు అండగా నిలబడటం ద్వారా పేద విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపడానికి కురిచేసిన వారం అవుతామని మన చుట్టూ ఉన్న సమాజంలో మంచి జ్ఞానవంతులైన సరస్వతి పుత్రులు చాలామంది ఉన్నారని ఆర్థిక ఇబ్బందులతో అలాంటివారు చదువును మధ్యలో ఆపేస్తున్నారని అలాంటి వారిని గుర్తించి ప్రతి ఒక్కరూ అండగా నిలబడాలని ప్రతి పేద విద్యార్థికి కానీ అందించడానికి సమాజంలో ప్రతి ఒక్కరు ముందుకు రావాలని జ్ఞానవంతులకు తెలివైన విద్యార్థులకు అండగా నిలబడటం ద్వారా సమాజానికి ఒక మంచి చేసిన వారం అవుతామని ప్రతి ఒక్కరూ పేద విద్యార్థుల చదువుకో సహకరించడంలో భాగస్వామ్యం కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టూడెంట్ అడాప్షన్ ప్రోగ్రామ్ నిర్వాహకుడు డా. గొల్లపెల్లి గణేశ్, తుంగూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న ఇరువురిపై కేసు నమోదు

**ధర్మపురి ,ప్రభాతవార్త:**

గంజాయిని విక్రయిస్తున్న వేరు వేరు ప్రాంతాలకు చెందిన ఇరువురు యువకులపై కేసు నమోదు చేసి,అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై మహేష్ శుక్రవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి ధర్మపురి నుండి కమలాపూర్ రోడ్డు వైపు ఓ యువకుడు గంజాయిని వెంట తీసుకెళుతున్నట్టు సమాచారం రాగానే,తమ సిబ్బంది తనిఖీలు నిర్వహించడంతో సదరు యువకుడి వద్ద 129 గ్రాముల గంజాయి లభించింది.గంజాయి తరలిస్తున్న యువకుడు ధర్మారం మండలానికి చెందిన కూతాడి దుర్గాప్రసాద్ అని విచారణలో తేలగా,అతడిని అదుపులోకి తీసుకొని తనకు ఎక్కడి నుండి లభించిందని ప్రశ్నించగా, మంచిర్యాలకు చెందిన కంద్రకొండ వెంకటేష్ అనే వ్యక్తి తనకు విక్రయించినట్టు దుర్గా ప్రసాద్ వివరించాడు.దాంతో వెంకటేష్ ను సైతం విచారించగా తనకు మహారాష్ట్రలోని గుర్తుతెలియని వ్యక్తి విక్రయించినట్టు వివరించాడు. దుర్గాప్రసాద్ వెంకటేష్ లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

# రుద్రంగి ఎస్ఐ గా మోతిరాం బాధ్యతలు స్వీకరణ

**రుద్రంగి ప్రభాత వార్త:**



రుద్రంగి మండల ఎస్ఐగా మోతిరాం శుక్రవారం పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మోతిరాం మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణ, సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. మండలంలోశాంతి భద్రతల పరిరక్షణ మండల ప్రజలు సహకరించాలని కోరారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరం

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త.**

ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం శుక్రవారం భక్త మార్కండేయ దేవాలయం శుక్రవారం నిర్వహించారు . నేత్ర వైద్య శిబిరంకు ముఖ్య అతిథులుగా శ్రీరాముల సుదర్శన్ చార్టర్ ప్రెసిడెంట్ తాటిపాముల వినోద్ కుమార్ హాజరయ్యారు జగిత్యాల పరిసర ప్రాంత ప్రజలు 66 మంది హాజరు కాగా వారినిరేకుర్తి హాస్పిటల్ టెక్నీషియన్ ప్రభాకర్ కంటి పరీక్ష మరియు ఉచిత బ్లడ్ షుగర్ పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరం ఉన్న 27 మందిని గుర్తించి రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. కార్యక్రమం లో జగిత్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు వడ్లగట్ట శంకర్ ప్రధాన కార్యదర్శి గుండేటి గంగాధర్ కోశాధికారి సామర్ల శ్రీహరి జంబుక రాజు, కొమ్మినేని మల్లేశం, ముల్క గంగాధర్ అనుమల్ల విలాస్, మానపురి శ్రీనివాస్, చిలుక రాజన్న,దోపటి దేవదాస్ మరియు పద్మశాలి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి గాదాసు రాజేందర్ కోశాధికారి కొక్కుల ప్రభాకర్ ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# అంగన్వాడి భవనానికి భూమి పూజ

**ప్రభాతవార్త కోనరావుపేట**

కొనరావుపేట మండల కేంద్రంలో అంగన్వాడి కేంద్రానికి శుక్రవారం సర్పంచ్ కాశీరాం బిజెపి నాయకులు జింక వెంకటి లు భూమి పూజ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రామ అభివృద్ధి కావాలంటే అందరి సహకారాలు అవసరమని మండల కేంద్రాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దా దిద్దడానికి అధికారులు అన్ని పార్టీల నాయకులు సహకారాలు అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి మార్కెట్ డైరెక్టర్ మాందాల లింబయ్య ఉప సర్పంచ్ జీనుక రేవతి మాజీ ఎంపీపీ శంకర్ గౌడ్ ఏ ఈ అంజయ్య వార్డ్ సభ్యులు తోట మల్లేశం రాసారవీందర్ తదితరులు పాల్గొన్నారు

## నేరాలు-దారుణాలు

# చైనామాంజాతో బాలుడికి తీవ్ర గాయాలు

### అమ్మకం దారుని పై కేసు నమోదు

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**



చైనామాంజా దారంతో మెట్ పల్లి పట్టణంలోని దుబ్బవాడకు చెందిన శ్రియన్ అనే బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. మాంజా దారం విక్రయిదారనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్ కుమార్ శుక్రవారం తెలిపారు. ఆయన వివరాల మేరకు జెట్టి లింగం మనుమడు ఒడ్డేపు శ్రియన్ దుబ్బవాడలోని వారి ఇంటి ముందు పిల్లలతో ఆడుకుంటుండగా తెగిపోయిన పతంగి దారం వచ్చి శ్రియాన్ మెడకు చుట్టుకొనగా శ్రీయాన్ కు మెడ భాగంలో తీవ్ర రక్తం గాయమైందని వెంటనే చికిత్స నిమిత్తం నిజామాబాద్ హాస్పిటల్ కు తరలించినట్లు ఆయన తెలిపారు. అనంతరం చైనా మాంజా దారం కలిగిన పతంగులను అమ్ముతున్న సుల్తాన్ పుర కు చెందిన షేక్ సిద్ధికి హుస్సేన్ పై జెట్టి లింగం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పట్టణంలో చైనా మాంజా దారాలతో కూడిన పతంగులను వ్యాపారస్తులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కౌలు యువ రైతు ఆత్మహత్య

**మానకొండూర్, ప్రభాతవార్త:**



పంట సాగు కోసం చేసిన అప్పులు తీర్చలేక మనస్థాపానికి గురై కౌలు యువరైతు ఆత్మహత్య చేసుకునిమృతి చెందిన ఘటన మానకొండూరు మండలం వేగురుపల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. వేగురుపల్లి గ్రామానికి చెందిన ఎలగందుల శ్రీనివాస్(39) అనే యువరైతు గ్రామంలో ఓ రైతుకు చెందిన సుమారు మూడు ఎకరాల భూమిని కౌలు తీసుకొని వ్యవసాయ పంట సాగు చేశారు . ఐదు సంవత్సరాలుగా వ్యవసాయంలో ప్రతి యేటా పంట నష్టాలు రావడంతో తెచ్చిన అప్పులు సుమారుగా రూ .10 లక్షలు అప్పులయ్యాయి. చేసిన అప్పులు తీర్చలేక శ్రీనివాస్ మనస్థాపానికి గురై గురువారం వేగురుపల్లి వెల్ది గ్రామ సరిహద్దులో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీంత స్థానికులు గమనించి హుటాహుటిన శ్రీనివాస్ ను ద్విచక్ర వాహనంపై కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. శ్రీనివాస్ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్టు స్థానిక పోలీసులు తెలిపారు. మృతుడికి భార్య స్వప్న, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆర్థిక ఇబ్బందులతో భర్త మృతి చెందడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ పడాల సత్యనారాయణ గౌడ్, ఉప సర్పంచ్ కట్కూరి వెంకట్ రెడ్డి, గ్రామస్తులు కోరుతున్నారు.

# చిరుత పులి దాడిలో గొర్రె మృతి

### దేవుని తండాలో భయం భయం

**చందుర్తి,జనవరి 9 ప్రభాతవార్త:**

చందుర్తి మండలం దేవుని తండా గ్రామపంచాయతీ పరిధిలోని జలపతి తండాలో శుక్రవారం సాయంత్రం చిరుత పులి స్వైర విహారం చేసింది. గ్రామస్తుల కథనం ప్రకారం జలపతి తండాకు చెందిన భూక్యా రాజుకు సంబంధించిన గొర్రెల మందపై చిరుత పులి దాడి చేసింది. అక్కడ ఉన్నవారు కేకలు వేయడంతో చిరుత పులి పారిపోయింది.చిరుత పులి సంచారంతో జలపతి తండా ప్రాంతంలో గిరిజనులు ఆందోళన చెందుతున్నారు.చిరుత పులి భారీ నుంచి తమను రక్షించాలని గిరిజనులు అటవీశాఖ అధికారులను కోరుతున్నారు, ఇటీవల చిరుత పులి చందుర్తి మండలం ఎన్గల్, లింగంపేట అటవీ ప్రాంతాల్లో సంచరించింది. ఏది ఏమైనా చిరుత పులి భయం చందుర్తి మండల ప్రజలను వెంటాడుతుంది.



**పాస్ పోర్ట్ పోయినది..**

కొప్పెర లింగారెడ్డి, తండ్రి, సాయి రెడ్డి, గ్రామం, కాచారం, మండలం మేడిపల్లి అను నేను తేదీ 26-11-2025 రోజున ద్విచక్ర వాహనంపై కాచారం నుండి మేడి పెల్లికి వెళ్తుండగా మార్గమధ్యలో నా పాస్పోర్టు నెంE6699595, గల ఒరిజినల్ పాస్పోర్టు పోయినది. దొరికిన వారు ఈ సెల్ నెంబర్ 9440242406కు సంప్రదించగలరు.

# సాయి జీనియస్, ఎల్ఎఫ్ఎస్ హై స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :




కోరుట్ల పట్టణం లోని సాయి జీనియస్, లిటిల్ ఫ్లవర్ హై స్కూల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చౌకి రమేష్, ఎల్ఎఫ్ఎస్ వ్యవస్థాపకులు తుమ్మనపల్లి సత్యనారాయణ లు మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయం లో సంక్రాంతి ఒక ముఖ్యమైన పండుగ అని సూర్యుడు మకర రాశిలో ప్రవేశించే సమయం లో సంక్రాంతి పండగ జరుపుకుంటామని ఈరోజు ఇళ్ల ముందు కల్లాపి జల్లి గొబ్బెమ్మ లతో వాకిళ్ళు అలంకరించి హరిదాసుల, గంగిరెద్దుల విన్యాసాలతో పండుగ వాతావరణం సంతరించుకొంటుందని, మరియు ఈ సందర్భంలో అనేక స్థలాల్లో పతంగుల పోటీలను నిర్వహిస్తారు. పతంగులకు ఉపయోగించే మాంజా ధారమును ప్రభుత్వం నిషేధించింది దీని ద్వారా అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి కావున మాంజా ద్వారమును ఎవరు ఉపయోగించకూడదన్నారు. అనంతరం విద్యార్థులు భోగి మంటలు వేసి రక రకాల ముగ్గులు వేసి పాఠశాల లో సంక్రాంతి శోభ ను నింపారు. విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ చౌకి సుధ, స్కూల్ కరెస్పాండెంట్ తుమ్మనపల్లి మనోజ్ కుమార్, స్కూల్ ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మోడీ గిఫ్ట్ కానుకగా సైకిల్ల పంపిణి

మేడిపల్లి, ప్రభాతవార్త :

కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గంలో విద్యార్థుల విద్యాభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "మోడి గిఫ్ట్" కార్యక్రమం ప్రజల నుండి విశేష స్పందనను పొందుతోంది. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువులో వెనుకబడకుండా, వారి విద్యా ప్రయాణానికి బలమైన తోడ్పాటు అందించాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. మేడిపల్లి మండలంలోని వల్లంపల్లి, కల్వకోట, కొండాపూర్, మేడిపల్లి లోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. దూర ప్రాంతాల నుంచి పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు ప్రయాణ ఇబ్బందులు తొలగించి, సమయాన్ని ఆదా చేస్తూ చదువుపై మరింత దృష్టి పెట్టే అవకాశం కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్ రావు విద్యార్థులకు స్వయంగా సైకిళ్ల అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,"దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉంది. పేదరికం విద్యకు అడ్డంకి కాకూడదన్న దృఢ సంకల్పంతోనే ప్రధాని నరేంద్ర మోడి మార్గదర్శకత్వంలో, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వారి జన్మదినం సందర్భంగా 'మోడి గిఫ్ట్' వంటి వినూత్న కార్యక్రమాలను తీసుకొచ్చారు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ దశరథ్ రెడ్డి, మేడిపల్లి మండల అధ్యక్షుడు సురేష్, భీమారం మండల అధ్యక్షుడు శివ కుమార్, మండల ఉప అధ్యక్షులు రమేష్, వల్లంపల్లి గ్రామ సర్పంచ్ భూమేష్ , కొండాపూర్ సర్పంచ్ సంజన శ్రీనివాస్, ఉప సర్పంచ్ రమ్య గోపి, మాజీ మండల అధ్యక్షుడు ముంజ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింగరాజం, సీనియర్ నాయకులు ఎస్ ఎన్ రెడ్డి, జలపతి రెడ్డి, మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మధు, పి ఆర్ టి యు అధ్యక్షులు బోయినపల్లి ఆనంద్ రావు, ప్రిన్సిపాల్ సత్తార్ఖాలీ, ఎంఇఒ ఆకుల లక్ష్మీ నారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఆయా గ్రామాల వార్డు సభ్యులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు

భీమారం, ప్రభాతవార్త:



సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఉమ్మడి మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ ఆదివారం మేడిపల్లి మండల కేంద్రంలోని స్థానిక పిఎన్ఆర్ గార్డెన్లో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీలలో మేడిపల్లి, భీమారం మండలాలకు చెందిన ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొని తమ కళా ప్రతిభను ప్రదర్శించాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దయాకర్ కోరారు. అందమైన రంగవల్లులతో ఆకట్టుకునే ముగ్గులు వేసి మొదటి, రెండవ, మూడవ స్థానాల్లో నిలిచిన వారికి ఆకర్షణీయమైన బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా మేడిపల్లి, భీమారం మండలాల ఎంపీడీవోలు అంజుమ, నిరజలు వ్యవహరించనుండగా, మేడిపల్లి ఎస్సై మాడ శ్రీధర్ రెడ్డి హాజరుకానున్నారని, ముగ్గుల పోటీలో పాల్గొనదలచిన వారు మేడిపల్లి మహిళా సంఘాల సిఏలు రమ, రాజేశ్వరి, భార్గవిలను సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు

# పేద మహిళల ముఖాల్లో చిరునవ్వులు నింపిన ఇందిరమ్మ చీరల పంపిణీ

భీమారం, ప్రభాతవార్త:



పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఒద్యాడ్ గ్రామ సర్పంచ్ బొమ్మెన ప్రశాంత్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ పథకంలో భాగంగా శుక్రవారం గ్రామంలోని అర్హులైన మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, పేద కుటుంబాలకు అవసరమైన సంక్షేమ పథకాలను నేరుగా అందిస్తూ వారి జీవితాల్లో భరోసా నింపుతోందని తెలిపారు. చీరలు అందుకున్న మహిళలు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో శ్రీమంతాలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



మండలంలోని ధర్మారం గ్రామంలో గల అంగన్వాడి సెంటర్లో గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, సంవత్సరంలోపు పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణి, బాలింతలకు పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. సర్పంచ్ రంజిత్ రెడ్డి, ఉప సర్పంచ్ గణేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ ఎంఎల్ హెచ్పి దేవి ప్రసన్న, ఏఎన్ఎం పద్మ, ఆశా వర్కర్ సుమ, వార్డ్ మెంబర్ సురేష్ పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు కోరుట్ల విద్యార్థిని ఎంపిక

కోరుట్ల, ప్రభాతవార్త :

గత మూడు రోజులుగా కామారెడ్డి జిల్లాలోని విద్యా నికేతన్ పాఠశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో కోరుట్ల పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కోరుట్ల విద్యార్థిని సిరిమల్ల హిమాని గైడ్ టీచర్ చంద నాగరాజు సహకారంతో నదుల పునరుజ్జీవనం కోసం రూపొందించిన మేనేజ్ అక్యూఫెర్ రీఛార్జ్ ప్రాజెక్టు ఇన్ స్పైర్ విభాగంలో ప్రదర్శించింది. ఈ ప్రదర్శనలో భాగంగా హిమాని జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికయ్యింది ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, ఎమ్మెల్యే కాటిపెల్లి వెంకట రమణారెడ్డి, విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. జాతీయస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన సిరిమల్ల హిమాని, గైడ్ టీచర్ చంద నాగరాజులను జిల్లా విద్యాశాఖాధికారి రాము, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్, బాజోజి శ్రీనివాస్, మండల విద్యాధికారి నరేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లకొండ గంగాధర్, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

కోరుట్ల వార్త

# సెర్ప్ ఉద్యోగుల సంక్షేమ సంఘ కార్యవర్గం ఎన్నిక

మేడిపల్లి, ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలో సెర్ప్ ఉద్యోగుల సంక్షేమ సంఘనూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. నూతనఅధ్యక్షులుగా మెట్టు దాసు, ప్రధాన కార్యదర్శిగా సంఘ రత్నాకర్, కోశాధికారిగా కోల సత్యనారాయణ, సహాయ కార్యదర్శిలుగా పొట్టవతిని శాంత,గుమ్ముల తిరుపతి, ఉపాధ్యక్షులుగా అంకం పద్మ, వెంగళ దాస్ గంగాధర్ లు ఎన్నికయ్యారు. కార్యవర్గం ఎంపిక అనంతరం జగిత్యాల జిల్లా డీఆర్డీఓ రఘువరన్ను కలువగా, వారికి అభినందనలు తెలిపారు.

# చెస్ బోర్డు ల పంపిణీ కార్యక్రమంపై రివ్యూ

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలో చెస్ నెట్ వర్క్ అమెరికా అధ్యక్షులు "సుధీర్ కోడాటి చెస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో చెస్ బోర్డుల పంపిణీ కార్యక్రమ రివ్యూ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ"చెస్ ఆట విద్యార్థుల మేధస్సు ను పదును పెట్టడమే కాకుండా, చురుకుదనాన్ని పెంపొందించే అత్యుత్తమ క్రీడ" అని"చెస్ ద్వారా పిల్లల్లో మెదడు చురుకుగా పనిచేసి, అకడమిక్గా ముందంజలో నిలబడే అవకాశాలు పెరుగుతాయని, భవిష్యత్తులో ప్రతిభావంతులుగా ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో చెస్ నెట్వర్క్ కోరుట్ల మండల విద్యాధికారి గంగుల నరేశం, నిజామాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ చౌదారపు రాంప్రసాద్, పాల్గొన్నారు.

# భీమారం మండలంలో నూతనంగా 6 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల బిగింపు

భీమారం, ప్రభాతవార్త:



రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని భీమారం మండలంలోని మన్నెగూడెం సెక్షన్ పరిధిలో శుక్రవారం నూతనంగా 6 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల రూరల్ సబ్ డివిజన్ అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ బి. రఘుపతి, మన్నెగూడెం సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ బండారి అశోక్ ఆధ్వర్యంలోభీమారం, దేశాయిపేటలో 2, వెంకట్రావుపేట్ 1, మన్నెగూడెంలో 2 ట్రాన్స్ఫార్మర్లను బిగించారు. వీటి ద్వారా విద్యుత్ సరఫరా మెరుగుపడడంతో పాటు లోడ్ సమస్యలు తగ్గుతాయని అధికారులు తెలిపారు. సబ్ ఇంజనీర్ ఏ. హరిప్రసాద్, లైనమెన్ గణేష్, సురేష్, రంజిత్, జలందర్, సంబంధిత గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హమాలీ సంక్షేమ బోర్డును ప్రకటించాలి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం హమాలీ సంక్షమ బోర్డును ప్రకటించాలని తెలంగాణ హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గుంటి సామ్రాజ్యం, ఏ వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధుల సమావేశం కరీంనగర్ పట్టణంలోని ఫిలిం భవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి వారు. ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హమాలీల భద్రత, భరోసా సంక్షమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హమాలీ సంక్షమ బోర్డును ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లాలోని హమాలీ కార్మికుల సమస్యలు, బస్తా రేట్లు, పిఎఫ్ ఈఎస్ఐ, మిల్లర్ ప్రోక్యుమెంట్ ధరల విషయమై సుదీర్ఘంగా చర్చించారు.బస్తా రేట్ల పెంపుదల చాలా రోజులుగా పెండిరగ్ లోనే ఉందని, జనవరి నెల చివర ఆఖరి వరకు బస్తా రేట్లు పెంచి ఇవ్వాలని, రేట్ల పెంపదలపై రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో యూనియన్ ప్రతినిధులు మెమోరాండం అందజేశారు.అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యులు డిప్యూట్ లేబర్ కమిషనర్ కోల ప్రసాద్ గారిని కలిసి హమాలీ కార్మికుల సమ స్యలపై క్షణ్ణంగా వివ రించారు. ఉమ్మడి జిల్లాలోని రైస్ మిల్లులు, మా ర్కెట్ యార్డులు, ఎస్డ బ్ల్యూసీ, ఏఎంసి, మొదలగు గోదాములలో హమాలీ కార్మికులకు కనీస సౌకర్యాలైన త్రాగునీరు విశ్రాంతి గదులు తదితర సౌకర్యాల కల్పనలు సరిగ్గా లేవని, కార్మికులకు పిఎఫ్. ఈఎస్ఐ చెల్లించకుండానే బిల్లులు పాస్



చేసుకుంటున్నారని, కనీసం లేబర్ లైసెన్స్ పొందకుండానే ఆయా గోదాముల కాంట్రాక్టర్లు వందలాది మంది వలస కార్మికులతో పనులు చక్కబెట్టుకుంటున్నారని కార్మిక చట్టాలు కాగితాలకే పరిమితం అవుతున్నాయి చట్టాలు పాటించని ఆయా గోదాముల కాంట్రాక్టర్లపై తగు చర్యలు తీసుకునేలా చూడాలని లేబర్ కమిషనర్‌ని కోరారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేలాది మంది హమాలీ కార్మికులు పని భద్రత లేకుండా చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్నారని, కార్మికుల సంక్షమ బోర్డు కోసం హమాలీ కార్మికులందరూ సంఘటితం కావాలని హమాలీల సంక్షమ బోర్డు సాధనే లక్ష ్యంగా ఫిబ్రవరి 22న వరంగల్ పట్టణంలో వేలాది మంది హమాలి కార్మికులతో నిర్వహిస్తున్న తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహా సభలను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఉమ్మడి జిల్లాల బాధ్యులు జంగా సంపత్ యాదవ్, మోహన్, కొమ్ము మధు, చిలువేరు శంకర్, కొంతం రాజేందర్, సురేందర్, మహేందర్, అంబటి శంకర్, అరుకుటి చంద్రయ్య, కరీంనగర్, పెద్దపల్లి, జమ్మికుంట, హుజురాబాద్, సిరిసిల్ల, జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి హమాలీ యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాకతీయ హైస్కూల్లోలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు

మంథని ప్రభాతవార్త ;



మంథని పట్టణం కాకతీయ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా భోగి మంటలు ఏర్పాటు చేసి సంక్రాంతి పొంగలిని తయారు చేశారు. విద్యార్థులు సంక్రాంతి పండుగ సంబంధించిన వివిధ వేషధారణలతో అలరించారు. అనంతరము పాఠశాల విద్యార్థులకు తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి ఆదిత్య హాస్పిటల్ కేకే క్రియేషన్స్ యూట్యూబ్ ఛానల్ కళ్యాణి కుకడపు వారు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆదిత్య హాస్పిటల్ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శిరీష పిల్లలను భోగిపళ్ళతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు పండగలు ప్రతీకగా నిలుస్తాయని అన్నారు. అదేవిధంగా ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో మన సంస్కృతి సాంప్రదాయాలపై అవగాహన పెంపొందిస్తాయని అన్నారు. తల్లిదండ్రులకు, పిల్లలకు, ఉపాధ్యాయులకు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. తల్లిదండ్రుల ఉపాధ్యాయుల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ప్రాంగణము కలకలలాడింది. ఈ సంబరాలలో పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, పావని, స్రవంతి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోలనూరులో న్యాయ విజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన

**ఓదెల ప్రభాతవార్త:**



ఓదెల మండలంలోని కొలనూరు జిల్లా పరిషత్ పాఠశాలను సుల్తానాబాద్ మున్సిఫ్ కోర్టు జడ్జి దుర్గం గణేష్ శుక్రవారం కొలనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించినారు అనంతరం పాఠశాల విద్యార్థులకు న్యాయ విజ్ఞాన కార్యక్రమం పై అవగాహన కల్పించారు ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ విద్యార్థులు మొబైల్ ఫోన్స్ వాడకుండా ఉండాలని మోటార్ సైకిల్స్ నడపడం వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిట్టూరి ఏసుదాసు పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సర్పంచ్ తో పాటు ప్రజాప్రతినిధులు జడ్జిని ఘనంగా సన్మానించినారు ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్, బార్ అసోసియేషన్ మెంబర్స్ ఎస్సై దీకొండ రమేష్ ,ఎంఈఓ వై రమేష్ ,గ్రామ సర్పంచ్ పల్లె కనకయ్య ,ఉపసర్పంచ్ పాకాల సంపత్ రెడ్డి తోపాటు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ఓదెలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

**ఓదెల, ప్రభాతవార్త:** ఓదెల మండల కేంద్రము లో ముందస్తు సంక్రాంతి వేడుకలలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ముగ్గుల పోటీ నిర్వహించి అలాగే పిల్లలు హరిదాసు వేషాలు వేసి సందడి చేశారు అలాగే పిట్టల ఎల్లయ్య పల్లి, పొత్కపల్లి, కనగర్తి, ఓదెల మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలతో పాటు వివిధ గ్రామాల్లోని ఉన్నత పాఠశాలలో ముగ్గుల పోటీలు హరిదాసు వేషాలు వేసి ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలు నిర్వహించినారు ఓదెలలో సర్పంచ్ సతీష్ పాల్గొని పిల్లలతో సరదాగా గడిపారు విద్యార్థులు వేసిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు పిట్టల ఎల్లయ్య పల్లి లో సర్పంచ్ పిట్టల రవికుమార్ ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు అనంతరం పాఠశాల ప్రాంగణంలో భోగి పండుగ చేసుకొని పాయసం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనికి రెడ్డి సతీష్ ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి ఉప సర్పంచ్ శ్రీలత ప్రవీణ్ వార్డ్ సభ్యులు రాచర్ల అశోక్ దూలం సదానందం, ఆయా గ్రామాలలో సర్పంచులు ప్రజా ప్రతినిధులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# శివాజీ స్మారక సెటిల్ టోర్నమెంట్ ప్రారంభించిన ఏసిపి

**ఓదెల, ప్రభాత వార్త:**ఓదెల మండలం లోని పెద్ద కొమిర గ్రామంలో ఇటీవల మరణించిన సిరిసిల్ల బెటాలియన్ కానిస్టేబుల్ పని శివాజీ ముదిరాజ్ స్మారకార్థం సెటిల్ టోర్నమెంట్ ప్రాణభోత్సవానికి ముఖ్య అతిథిగా వచ్చిన పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ సెటిల్ టోర్నమెంట్ను ప్రారంభించారు ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ ఆత్మహత్య పరిష్కారం కాదని దీనిని అందరూ గమనించాలని అలా చేసుకోవడం వలన కుటుంబం వీధిన పాలు పడుతుందని ఎలాంటి సమస్యలు బాధలు వచ్చిన కానీ ఇంటి కుటుంబ సభ్యులకు లేదా తోటి స్నేహితులకు చెప్పి ఆ బాధలను పరిష్కారం చేసుకోవడానికి ప్రయత్నం చేయాలని అంతేకానీ ఇలా ఆత్మహత్యలు చేసుకోవడం అందరికీ బాధాకరమైన తప్ప మరోటి లేదని అందరూ ముఖ్యంగా యువత గమనించాలని వారన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జెసిపి గజ్జ కృష్ణ యాదవ్ మరియు సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి టోర్నమెంట్ను ప్రారంభించారు.

# చెనా మాంజా విక్రయాలపై ఆకస్మిక తనిఖీలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**

గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చైనా మాంజా విక్రయాలను అరికట్టేందుకు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని వివిధ పతంగులు (గాలిపటాలు) విక్రయించే దుకాణాలలో విస్తృతంగా తనిఖీలు చేపట్టి, చైనా మాంజా నిల్వలు ఉన్నాయా లేదా అనే అంశాన్ని పరిశీలించారు. చైనా మాంజా వల్ల మనుషులకు, ముఖ్యంగా చిన్నారులకు, వాహనదారులకు, పక్షలకు తీవ్ర ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని సీఐ తెలిపారు. చైనా మాంజా విక్రయం, నిల్వ మరియు వినియోగం పూర్తిగా నిషేధించబడినవని స్పష్టం చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా చైనా మాంజాను విక్రయించినా లేదా నిల్వ ఉంచినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యాపారులు ఎలాంటి నిషేధిత వస్తువులను విక్రయించకుండా పోలీసులకు సహకరించాలని సూచించారు. ఎక్కడైనా చైనా మాంజా విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ విజ్ఞప్తి చేశారు. ఈ తనిఖీలలో ఎస్ఐ రమేష్, అనూషతోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపదలో కొండంత ధీమా.. భీమా

**ఎఫ్ ఎల్ సి మధుసూదన్**

**గొల్లపల్లి, ప్రభాతవార్త :** బీమా పథకాన్ని ఉపయోగించుకోవటం వల్ల




ఆపద సమయంలో కుటుంబ సభ్యులకు కొండంత దీమానిస్తుందని ప్రతి ఒక్కరూ బీమా చేయించుకోవాలని ఎఫ్ఎల్సి మధుసూదన్ అన్నారు. మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన పబ్బ సరోజన యూనియన్ బ్యాంక్ ఖాతా ద్వారా జేజేబి వై భీమా సదుపాయాన్ని పొందారు. దురదృష్టవశాత్తు ఇటీవల మృతిచెందగా రెండు లక్షల రూపాయల భీమా చెక్కును శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు సర్పంచ్ కాశ అంజలి గంగాధర్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.భీమా ద్వారా కుటుంబానికి కొండంత దీమానిచ్చిన వారవుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాశ అంజలి గంగాధర్,ఉపసర్పంచ్ మస్కం ఆంజనేయులు,ఎఫెల్సి మధు సుధన్, సీయేఫెల్ కౌన్సిలర్లు రమేష్, వెంకటేష్, విజయ్, సిసి మహేష్,వివో జయపాల,పంచాయతీ కార్యదర్శి విక్రమ్, మహిళా సంఘ సభ్యులు. గ్రామస్తులు పాల్గొన్నారు.

# సర్పంచుల ఫోరం ఎన్నిక

**గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తాం**

**నూతన అధ్యక్షుడు తొగరు శ్రీనివాస్**

**జూలపల్లి,ప్రభాతవార్త:**

మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా పెద్దాపూర్ సర్పంచ్ తొగరు శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గ్రామాల అభివృద్ధిని కాంక్షిస్తూ తోటి సర్పంచులంతా కలిసి ఈ నిర్ణయం తీసుకున్నారు.ఈ సందర్భంగా ఎన్నికైన తొగరు శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తాం అని అన్నారు.గ్రామ పంచాయతీల బలోపేతానికి విశిష్ట కృషి చేద్దామని,ప్రభుత్వం నుండి రావలసిన నిధుల సాధనకు కలిసి నడుద్దాం అని అన్నారు.తన పై నమ్మకంతో అత్యున్నత బాధ్యతను అప్పగించిన తోటి సర్పంచులకు కృతజ్ఞతలు తెలిపారు.మండల స ర్పంచుల ఐక్యతను చాటి చెబుదాం అని సూచించారు.నూతన కార్యవర్గ బాధ్యులు వీరే: అధ్యక్షుడు: తొగరు శ్రీనివాస్ (పెద్దాపూర్),గౌరవ అధ్యక్షురాలు: పుల్లూరి ప్రశాంతి వేణుగోపాల్ రావు (వడ్కాపూర్), ప్రధాన కార్యదర్శి: పాట కుల అనూష (జూలపల్లి),ఉపాధ్యక్షులు: నాంపెల్లి సంపత్ కుమార్ (తేలుకుంట),మెండే తిరుపతి (కీచులాటపల్లి),కుంటూరి అంజమ్మ లక్ష్ మ్మయ్య (బాలరాజ్ పల్లి),దండె వెంకటేశ్వర్లు (అబ్బాపూర్),ముఖ్య సలహాదారులు: మచ్చ అరుణ యాదగిరి(వెంకట్రావుపల్లి),పొలవేణి లత వీరయ్య (నాగుల పల్లి),పెంట కావేరి కిశోర్ (కాచాపూర్),సంయుక్త కార్యదర్శులు: సూర ప్రభుదాస్ (కుమ్మరికుంట),నల్ల నరేందర్ రెడ్డి (కోనరావుపేట),సభ్యులు: లంక స్వామి (చీమలపేట)



# లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

స్కానింగ్ సెంటర్ ల ఆకస్మిక తనిఖీ.

జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి .

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి అన్నారు.పట్టణంలోని పలు స్కానింగ్ సెంటర్లను జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి,రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ఎన్ శ్రీనివాస్ లు కలిసి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉప వైద్యాధికారి మాట్లాడుతూ.. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 ప్రకారం లింగ నిర్ధారణ చేసి ఆడ ,మగ అని చెప్పడం చట్టరీత్యా నేరమని,మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి పేర్కొన్నారు.స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ మిషన్స్, డాక్టర్ల అర్హత ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకున్న విధంగానే ఉన్నాయా అని నిర్ధారించుకున్నారు.ఫారం ఎఫ్ లు ప్రతినెల 5వ తారీఖు లోపు వారికి కేటాయించబడిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేన్ద్రం , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లలో సబ్మిట్ చేయవలసిందిగా ఆదేశించారు.ఫారం ఎఫ్ లు ఆన్లైన్లో,ఆఫ్లైన్లో ఒకే విధంగా ఉండాలన్నారు.లింగ నిర్ధారణ చేసేటప్పుడు పేషంట్లకు కనపడే విధంగా ఇక్కడ లింగ నిర్ధారణ చేయబడదు లింగ నిర్ధారణ చేసినచో కఠిన చర్యలు తీసుకోబడతాయి అను ప్లెక్సీ బోర్డులు ,ఫోం బోర్డులు ఏర్పాటు



చేయవలెనని డాక్టర్ జైపాల్ రెడ్డి తెలిపారు.ఈ నిబంధనలు అతిక్రమించి లింగ నిర్ధారణ చేసినచో జరిమానా విధించబడడమే కాకుండా గర్భిణీ మినహా ప్రోత్సహించిన వారిపై కూడా జరిమానా,మూడు నెలల జైలు శిక్ష కూడా ఉంటుందని, వైద్యుల యొక్క రిజిస్ట్రేషన్ కూడ రద్దుపరుచబడతాయని తెలిపారు.ఇట్టి నిబంధనలు అతిక్రమించిన వారికి నోటీసులు జారీ చేయబడతాయన్నారు. ఈకార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి,హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్,తరాల శంకర్, అచ్యుతరావు,జగన్నాథం,తదితరులు పాల్గొన్నారు.

# రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేద్దామని స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ ముఖిమ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం పట్టణ కొమిరెడ్డి నివాస పార్టీ కార్యాలయంలో స్థానిక పార్టీ ప్రతినిధులతో కలిసి ఆయన మాట్లాడారు. 12వ వార్డులో స్థానిక వార్డు కౌన్సిలర్ దాటికి తట్టుకోలేక అక్కడి ప్రజలు ఇల్లు కట్టుకోవడానికి జంకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలో రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, నల్లల సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మిషన్ భగీరథ త్రాగునీటి పథకం అప్పటి పాలకులు, కాంట్రాక్టర్లకు కాసుల పథకంగా మారిందని, దాంతో ప్రజలకు ఒరిగిందేమీ లేదని ధ్వజమెత్తారు. అవినీతికి కేరాఫ్ గా నిలిచిన గత వార్డ్ కౌన్సిలర్లను ఓడించి అభివృద్ధికి పట్టం కడదామని అన్నారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నరసింహారావు, టిపిసిసి సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ లు బలపరిచిన అభ్యర్థిని వార్డు ప్రజలు గెలిపించాలని కోరారు. తన ఆధ్వర్యంలో శనివారం నాడు 12వ వార్డుకు చెందిన బిజెపి, టిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నర్సింగరావు కరంచంద్ ల సమక్షం లో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారని షేక్ ముఖిమ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# న్యాయవాది కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

మెట్ పల్లి కల్చరల్, ప్రభాత వార్త:

మెట్ పల్లి బార్ అసోసియేషన్ సభ్యులు గోరుమంతుల ప్రభాకర్ ఇటీవల మరణించగా, అయన కుటుంబ సభ్యులకు సహాయార్థం మెట్ పల్లి మరియు కోరుట్ల బార్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో సమీకరించిన ఆర్థిక సహాయ నిధులను శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా మెట్ పల్లి, కోరుట్ల బార్ అసోసియేషన్ల అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి, బైరి విజయ్ కుమార్ లు మాట్లాడుతూ, మరణించిన న్యాయవాది కుటుంబ సభ్యులకు ఆర్థికంగా అండగా ఉండేందుకు మెట్ పల్లి న్యాయవాదులు రూపాయలు 1,60,000/ కోరుట్ల న్యాయవాదులు 77,500/ ( మొత్తం 2,37,500/ )సేకరించి బ్యాంకులో డిపాజిట్ చేయడం



జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, మహిళా ప్రతినిధి ఆకుల మానస, క్రీడా కార్యదర్శులు బిగుల్లా శంకర్, సుతారి నవీన్ కుమార్, కార్యవర్గ సభ్యులు కట్టా నర్సాగౌడ్, మన్నె గంగాధర్, గజభీంకర్ వెంకటేష్, ఊరడి నరేందర్, రాసభక్తుల రాజశేఖర్, న్యాయవాదులు బర్ల సంతోష్, వంగల శ్రీనివాస్ ఉన్నారు.

# శ్రీ సూర్యోదయ హై స్కూల్ నందు ఫుడ్ ఫెస్టివల్ ,రంగవల్లులు


మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:



పట్టణం లోని శ్రీ సూర్యదయ హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం యందు శుక్రవారం స్కూల్ యాజమాన్యం ఆద్వర్యం లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు.ఈ సందర్భం గా విద్యార్థులు 150 పైగా ఘుమఘుమలడే ఆహార పదార్థాలను తీసుకువచ్చి ప్రదర్శన నిర్వహించి అనంతరం విక్రహించారు. అనంతరం పాఠశాల యాజ మాన్యం దొంతుల రాజు .రాజేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇట్టి ఫుడ్ ఫెస్టివల్ నిర్వహింఛమని అన్నారు. అనంతరం విద్యార్థినులు రంగవల్లులు పలువురిని ఆకట్టు కున్నయీ ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధుల దినోత్సవం

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధుల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరిపారు. వృద్ధుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని మహాలక్ష్మి దేవాలయం వద్ద వృద్ధులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు, ఇల్లెందుల శ్రీనివాస్, పోహర్ తుకారాం, మర్రి భాస్కర్, జోగ నరేష్, దొంతుల పవన్ కుమార్, జోగా జగదీశ్వర్, ఆల్ రౌండర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



# చైనా మాంజల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణంలో చైనా మాంజల వాడకం వల్ల జరుగుతున్న ప్రమాదా లను అరికట్టేందుకు మున్సిపల్ రెవెన్యూ పోలీసు శాఖ ఆధ్వర్యంలో షాపులలో విస్తృత తనిఖీలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు 19వార్డు ఇంచార్జి ,న్యాయవాది ఆకుల ప్రవీణ్ మాట్లా డుతూ, నిషేధిత చైనా మాంజల విక్రయాలు కొనసాగుతుండటమే ప్రమాదాలకు ప్రధాన కారణమని అన్నారు. మున్సిపల్ ,రెవెన్యూ పోలీసు శాఖ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి షాపులు, గోదాముల్లో తనిఖీలు చేపట్టి అక్రమంగా మాంజలు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సంక్రాంతి సెలవుల సందర్భంగా ఇంకా ఎక్కువ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని అలాగే పట్టణంలో ఇటీవల జరిగిన చైనా మాంజ ఘటనలో తీవ్రంగా గాయపడిన బాలుడు శ్రీహాస్ కుటుంబానికి ప్రభుత్వం తరపున తక్షణమే ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి న్యాయం చేయాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆకుల ప్రవీణ్ తెలిపారు. ప్రజల ప్రాణాల రక్షణే లక్ష్యంగా మున్సిపల్, రెవెన్యూ, , పోలీస్ శాఖఅధికారులు సమన్వయంతో పని చేసి చైనా మాంజల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని బి ఆర్ఎస్ పార్టీ మెట్ పల్లి 19వ,వార్డు ఇంచార్జి, న్యాయ వాది ఆకుల ప్రవీణ్ ఈ సందర్భంగా కోరారు.

# గ్రామాల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని డబ్బా, వర్షకొండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను శుక్రవారం విద్యార్థులచే ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ పోనకంటి వెంకట్, ఉపసర్పంచ్ తుమ్మల జయ సామెల్ ఉపాధ్యాయులతో పాల్గొని పండుగ సందర్భాన్ని వివరించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థులు కలిసి రంగురంగుల గాలి పటాలను ఎగురవేసి ఆనందాన్ని పంచుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ విజయభాస్కర్, రమేష్, ఉపాధ్యాయులు అల్ల కట్ట సత్యనారాయణ, రాజేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్టియన్ యూత్ అధ్యక్షుడిగా రాజశేఖర్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త : ఇబ్రహీంపట్నం మండల క్రిస్టియన్ యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా రెబ్బటి రాజశేఖర్, ఉపాధ్యక్షులుగా గుల్లపాట గంగారెడ్డి, గుండేటి రమేష్. ప్రాధాన కార్యదర్శిగా బొల్లం మహేష్ కార్యదర్శిగా గొర్రె ప్రశాంత్, కోశాధికారిగా కచ్చకాయల సంజయ్, సలహాదారులుగా ఏలేటి చిన్నారెడ్డి, సిరిపురం అమృతరాజ్, బొమ్మెన గణేష్, ఆవుల లింగారెడ్డి, ఎల్డి ప్రశాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన కార్యవర్గానికి క్రిస్టియన్ యూత్ సభ్యులు శాలువాతో సన్మానం చేసి అభినందించారు.



## క్రీడలతో స్నేహభావం.

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

క్రీడలు స్నేహభావం.. శారీరక దారుడ్యానికి దోహద పడుతాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్ 17వ బెటాలియన్ లో వార్షిక స్పోర్ట్స్ మీట్ పోటీలో పరుగు పందెం, క్రికెట్, వాలీబాల్, షెటిల్, క్యారం, చెస్ పోటీలు నిర్వహించారు. శుక్రవారం ముగింపు పోటీలు నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై పోలీస్ ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం 100 మీటర్ల పరుగు పందెం, టగ్ ఆఫ్ వార్ పోటీలను ఇంచార్జి కలెక్టర్, బెటాలియన్ కమాండెంట్ సురేష్ తో కలిసి ప్రారంభించారు . విజేతలకు ఇంచార్జి కలెక్టర్, బెటాలియన్ కమాండెంట్ బహుమతులు అందజేసి, అభినందించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ వార్షిక క్రీడలు రోజువారి ఒత్తిడిని దూరం చేస్తాయని, ఉద్యోగుల అందరి మధ్య స్నేహభావం, జట్టుగా ఎలా గెలుపు సాధించాలి అనే విషయాలకు దోహదం చేస్తాయని తెలిపారు. ఆటలతో శారీరక దారుడ్యం మెరుగుపడుతుందని వివరించారు. ఫిట్ నెస్ ఎంత కీలకమో



ఆటలు ఆడడం ద్వారా తెలుస్తుందని, రోజు యోగా, వ్యాయామం, నడక ఏదైనా తప్పనిసరిగా చేయాలని సూచించారు. తానూ 2019లో ఐపీఎస్ గా ఎంపిక అయి శిక్షణ తీసుకున్నానని, ఇక్కడ ఉన్న అందరినీ చూస్తే తానూ నేర్చుకున్న అంశాలు అన్ని గుర్తుకువస్తున్నాయని జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఫిట్ నెస్, క్రమశిక్షణ తదితర అంశాలు నిత్య జీవితంలో ఉత్తమ ప్రతిభ చూపేందుకు ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. పోలీస్ ఉద్యోగం, డ్రెస్ కోడ్ అనేది క్రమశిక్షణ, సేవ భావం, ప్రజల భద్రతకు తాము ఉన్నామనే భావన కలిగిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ రాందాస్, సురేష్, ఆర్ఐలు కుమారస్వామి, శ్రీనివాస్, శ్యాం రావు, రాంబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యక్ష అనుభవంతో విద్యార్థులకు మేలు

**"సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త**

:ప్రత్యక్ష అనుభవం విద్యార్థులకు భవిష్యత్ జీవితానికి ఎంతో మేలు చేస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. పీఎంశ్రీ కింద తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో ఉన్న తెలంగాణ ఇన్స్టిట్యూట్ అఫ్ డ్రైవింగ్ స్కిల్స్ (టైడ్స్) కు ఎక్స్ పోజర్ విజిట్ కార్యక్రమాన్ని శుక్రవారం సిరిసిల్ల గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 6వ తరగతి విద్యార్థులకు నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి బస్సు యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. ప్రత్యక్ష అనుభవం విద్యార్థులకు జీవితాంతం గుర్తు ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా టైడ్స్ లో వివిధ రకాల వాహనాలు, రెండు, నాలుగు వరుసల రహదారులు, సిమ్యులేటర్ వాహనాలపై లైట్ మోటార్ వెహికల్, హెవీ మోటార్ వెహికల్




డ్రైవింగ్, వాహనాల, విడిభాగాల పనితీరు, ట్రాఫిక్ నిబంధనలు, డ్రైవింగ్ శిక్షణ ఇస్తున్న తీరును విద్యార్థులు నేరుగా చూసి ఎంతో అనుభూతి చెందారు. తమకు వచ్చిన సందేహాలను టైడ్స్ నిర్వాహకులతో అడిగి తెలుసుకున్నారు. ఈ పరిశీలనలో జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, కో ఆర్డినేటర్లు శైలజ, పద్మజ, వెంకన్న, పాఠశాల హెచ్ఎం శారద, టైడ్స్ బాధ్యులు దురై మురుగన్ తదితరులు ఉన్నారు.

## ఎల్ ఓ సి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ ఆది

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**

తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ,కేసీఆర్ నగర్ కు చెందిన వేముల నగేష్ అనారోగ్య బారిన పడగా అత్యవసర చికిత్స నిమిత్తం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో మాట్లాడి చికిత్స కోసం రెండు లక్షల 2,00,000 రూపాయల ఎల్ఓసిని ప్రభుత్వము నుండి ఇప్పించారు.ఎల్ఓసి మంజూరుకి కృషి చేసిన ఆది శ్రీనివాస్ కు వేముల నాగేష్ కుటుంబ సభ్యులు,గ్రామ సర్పంచ్ గడ్డం రచన మధుకర్,6వ వార్డు సభ్యులు కొండ భరత్,గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు..

## బస్సు పునరుద్ధరించాలని మంత్రికి సర్పంచ్ వినతి



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

బస్సును పునరుద్ధరించేలా చొరవ చూపాలని సర్పంచ్ మల్లేశం శుక్రవారం రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కలిసి విన్నవించారు.హుస్నాబాద్ క్యాంపు కార్యాలయములో మంత్రిని కలిసిన సర్పంచ్ కాత మల్లేశం రేపాక మీదుగా ఇల్లంతకుంట వరకు కరీంనగర్ బస్సును తిరిగి ప్రారంభించాలని విన్నవించారు.స్పందించి న మంత్రి 15 రోజులలో తిరిగి ప్రారంభమయ్యేలా చేస్తానని హామీ ఇచ్చినట్లు మల్లేశం తెలిపారు.ఆయన వెంట గ్రామ ఉపసర్పంచ్ మహేష్ ఉన్నారు.

## ఘనంగా ముగ్గుల పోటీలు కైట్ ఫెస్టివల్

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు ముగ్గుల పోటీలు, కైట్ ఫెస్టివల్ శుక్రవారం ఘనంగా జరిగాయి. ప్రిన్సిపల్ విజయలక్ష్మి అధ్యక్ష తన కళాశాలలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాలకు చెందిన విద్యార్థినిలు ఎంతో ఉత్సాహంగా తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిభంబించే విధంగా సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను వివిధ రంగురంగుల ముగ్గులను అలంకరించారు. విద్యార్థులు ఒకరిని మించి ఒకరు గాలిపటాలను ఎగరవేశారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను ప్రిన్సిపల్ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో కళాశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని గజ సింగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వైపని కార్మికులకు కూడా వర్కర్ టూ ఓనర్ పథకం వర్తింపచేయాలి

**సిరిసిల్ల టౌన్ ,ప్రభాతవార్త.**

తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో పనిచేస్తున్న పవర్లూమ్ , వార్పిన్ , వైపని అనుబంధ రంగాల కార్మికులకు సంబంధించినటువంటి వర్కర్ టూ ఓనర్ , 10 శాతం యారన్ సబ్సిడీ , త్రిఫ్ట్ పథకాలకు సంబంధించి పలు డిమాండ్లపై సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బి.వై నగర్ లోని చేనేత జౌళి శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు సిఐటియు ఆధ్వర్యంలో సుదీర్ఘకాలం చేపట్టిన పోరాటాల ఫలితంగా గత ప్రభుత్వం వర్కర్ టు ఓనర్ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు . సిరిసిల్ల పెద్దూరులో స్థలాన్ని కేటాయించి వర్క్ షెడ్లను నిర్మించడం జరిగిందన్నారు నిర్మించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వర్కర్ టు ఓనర్ పథకాన్ని కార్మికులకు అందించకుండా కాలయాపన చేస్తుందని ప్రస్తుతం నిర్మించిన వర్క్ షెడ్లను ఇతర కంపెనీలు పెట్టుబడిదారులకు అప్పజెప్పే విధంగా చూస్తుందని మండిపడ్డారు.కార్మికుల కోసం నిర్మించిన వర్క్ షెడ్లను ొప్పున ప్రభుత్వం మంజూరు చేసి కార్మికులకు అందించి కార్మికులను యజమానులు చేయాలని డిమాండ్ చేశారుష్ , సత్యనారాయణ , పోచమల్లు , రాజేశం , యాదగిరి తదితరులు పాల్గొన్నారు




## మృతురాలి దహన సంస్కారానికి నగదు అందజేత

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోని ఓబులాపూర్ గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన గాలిపెల్లి మల్లవ్వ శుక్రవారం మరణించగా దహన సంస్కారాలకు సర్పంచ్ వికృతి స్నేహ లక్ష్మారెడ్డి 5 వేల రూపాయల నగదు అందించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మాట నిలబెట్టు కొని సాయం అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఆరె కొమురయ్య,మాజీ ఉపసర్పంచ్ గుండేటి ప్రశాంత్,బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అలువాల రాజేశం, లింగారెడ్డి,రాజు,ఎల్లయ్య,అనిల్,కనకయ్య పాల్గొన్నారు.

## ఆయా పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబురాలు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలములోని దాచారం ప్రభుత్వ పాఠశాలతోపాటు ఆయా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.ప్రధానోపాధ్యాయులు రాణి అధ్యక్షతన ముందస్తుగా సంక్రాంతి ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కుడుముల రేణుక నాగరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.భోగి, సంక్రాంతి,కనుమ పర్వదినాల విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు.విద్యార్థులు పాఠశాల ఆవరణను రంగు,రంగుల ముగ్గులతో అలంకరించారు.గాలిపటాలను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిత,పాఠశాల ఉపాధ్యాయులు తూముకుంట నరేందర్ రెడ్డి,శ్రీను ,ఆనంద్,శ్రీనివాస్,దావీద్,సురేష్,సంజీవ్,శ్రావణ్ పంచాయతీ కార్యదర్శి అంజలి వార్డు సభ్యులు చందు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గోదా రంగనాథ స్వామి కళ్యాణానికి ప్రభుత్వ విప్ ఆదికి ఆహ్వానం..

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**



.తంగళ్ళపల్లి మండలం తాడూరు గ్రామంలో ఈనెల 14వ తేదీన జరిగే కళ్యాణ మహోత్సవానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను సర్పంచ్ నదానందం,గ్రామస్తులు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోని, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుల డే కేర్ సెంటర్ లో అన్ని వసతులు కల్పించాలి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

:వృద్ధుల డే కేర్ సెంటర్ లో అన్ని వసతులు కల్పించాలని జిల్లా సంక్షేమ అధికారిని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల పట్టణంలోని సుభాష్ నగర్ లో వృద్ధుల డే కేర్ సెంటర్ ను త్వరలో ప్రారంభించనుండగా, ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. వృద్ధుల డే కేర్ సెంటర్ ను త్వరలో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. వృద్ధులకు ఏర్పాటు చేసిన క్యారం బోర్డ్స్, చెస్ ఇతర ఆట వస్తువులు పరిశీలించారు. ఇక్కడ ఎందరు వృద్ధులు సేద తీరవచ్చని ఆరా తీశారు. వృద్ధుల డే కేర్ సెంటర్ లో దినపత్రికలు, వార పత్రికలు, మాస పత్రికలు, కథల పుస్తకాలు అందుబాటులో పెట్టాలని, టీ, స్నాక్స్ అందించేందుకు వంట పాత్రలు, కప్పులు సిద్ధంగా పెట్టాలని సూచించారు. ఫ్లోరింగ్ పై మంచి మ్యాట్ వేయించాలని, ఇతర సామగ్రి తీసుకోవాలని, ఫిజియో థెరపి, పాలియేటీవ్ సేవలు అందుబాటులో పెట్టాలని ఆదేశించారు.ఈ పరిశీలనలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ మ్రరాజం, తహసిల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల రక్షణకు ప్రభుత్వం కృషి చేస్తుంది

**-ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



చెరువుల రక్షణకు ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్య కారుల ఉపాధి కోసం చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం లో భాగంగా జగిత్యాల జిల్లా మత్స్య శాఖ వారి ఆధ్వర్యం లో జగిత్యాల పట్టణ చింత కుంట చెరువు లో 22వేల చేప పిల్లలను వదిలిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మోతె మహిళ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నూతన కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలవగా మహిళా సహకార సంఘం సభ్యులను అభినందించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువుల రక్షణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోంది..చెరువుల రక్షణ లో మత్స్య సహకార సొసైటీ ల పాత్ర కూడా చాలా కీలకం....చెరువుల దగ్గర ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ల ను కాపాడే బాధ్యత అందరి పై ఉంది.గొలుసు కట్టు చెరువులు ఆక్రమణ తో నేడు ఆక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి.అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా అధికారులు చొరవ తీసుకోవాలని అన్నారు.చెరువు కట్ట ప్రాంతం లో రైతులు కూడా కొంత భూమి విడిచి సాగు చేయాలి అప్పుడే కట్ట దెబ్బతినకుండా ఉంటుంది...హైదరాబాద్ లో హైడ్రా తో అక్రమార్కుల పని పడుతున్నారు.గతం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యం లో చెరువుల మీద




పూర్తి హక్కులను గంగపుత్రులు ముదిరాజ్ లకు కల్పించింది.గంగ పుత్రుల రక్షణ కు సేఫ్టీ జాకెట్ లు, వ్యాపారానికి మోపెడ్ లు, బోట్ లు, టాటా ఏ సి లు,వలలు ప్రభుత్వం అందజేస్తుంది.బీట్ బజార్ మార్కెట్ లో చేపల మార్కెట్ అభివృద్ధి చేయటం జరిగింది త్వరలో ప్రారంభం అవుతుందని అన్నారు....జిల్లా వ్యాప్తం గా 89 మహిళా సహకార సంఘాలు ఉంటేజగిత్యాల లో 10 ఉన్నాయి...గంగ పుత్రులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి..మార్కెటింగ్ ,మహిళా భాగస్వామ్యం ద్వారానే లాభాలు పొందడానికి అవకాశం ఉందని అన్నారు.గత ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఈ ప్రభుత్వంప్రతి నెల 6వేల కోట్లు వడ్డీ చెల్లిస్తుంది అని సంక్షేమ పథకాలు కొనసాగిస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి సురేష్ బాబు,మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్,నాయకులు అడువల లక్ష్మణ్,మాజీ కౌన్సిలర్ లు బాలె శంకర్, మేక పద్మావతి పవన్, ఎఫ్ సి ఎస్ అధ్యక్షులు గుమ్ముల అంజయ్య,కార్యవర్గ సభ్యులు రాజేశం, మోతె నాయకులు జుంబర్తి శంకర్,ఆరుముల్ల శంకర్,పట్టణ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# జగిత్యాలలో గత కొన్ని దశాబ్దాలుగా అగ్రవర్ణాల అధిపత్యము నడుస్తుంది

**బీసీ, ఎస్సీ,ఎస్టీ, జేఏసీ చైర్మన్ విశారదన్ మహారాజ్**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త

జగిత్యాల పట్టణంలోని స్థానిక నాయి బ్రాహ్మణ సంఘం భవనంలో బీసీ, ఎస్సీ,ఎస్టీ, జేఏసీ చైర్మన్ విశారదన్ మహారాజ్ 1,లక్ష కిలోమీటర్ల మా భూమి రథ యాత్ర లో భాగంగా జగిత్యాల లో విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగిత్యాలలో గత కొన్ని దశాబ్దాలుగా అగ్రవర్ణాల అధిపత్యము నడుస్తుందనీ జగిత్యాల జిల్లా వ్యాప్తంగా వెలుమ దొరల రాజ్యమే ఉంది. వీరికి ప్రత్యామ్నాయంగా రెడ్లీలు ఉన్నారు. అంతేకానీ బడుగు బలహీన వెనుకబడిన వర్గాల వారు ఎవరూ లేరు.. ఎవరైనా బడుగు బలహీన వర్గాల వారు అధికారంలో ఉన్న వారు మళ్ళీ అగ్రవర్ణాల వారికి కిందే ఉండాలి. వెలుమల రాజ్యంలో జగిత్యాల జిల్లా కేంద్రం నడిబొడ్డున ఉన్న యావర్ రోడ్డు విస్తీర్ణం చిన్నగా ఉంది. అదే గ్రామీణ ప్రాంతమైన బుగ్గారం లో రోడ్లు చాలా విశాలంగా ఉన్నాయి కానీ అక్కడ కనీస ఆసుపత్రి వసతులు కూడా లేవు. ఒక చిన్న గదిలో పల్లె దావకాన లాంటిది ఒకటి ఉంది కనీస సదుపాయాలు కూడా లేని పరిస్థితి మన ప్రాంతంలో ఇంకా ఉండడం బాధాకరం దీనంతటికీ కారణం అగ్రవర్ణాల ఆధిపత్యమే ఓట్ల పరంగా చూసుకున్నట్లయితే బడుగు బలహీన వర్గాల



సంఖ్య ఎక్కువగా ఉన్న అధికారం మాత్రం వారి చేతుల్లో ఉండడం మన దౌర్భాగ్యం. చైనా లాంటి దేశాల్లో మహిళలు కంప్యూటర్లు తయారు చేస్తుంటే జగిత్యాలలో మహిళలు మాత్రం ఇంకా బీడీలు చుడుతున్నారు. బతుకుదెరువు కోసం ఈ ప్రాంతం నుండి బడుగు బలహీన వర్గాల వారు ఎక్కువగా గల్ఫ్ దేశాలకు వలస వెళ్తున్నారు కానీ అగ్రవర్ణాల వారు మాత్రం వారిపై పెత్తనం చెలాయిస్తూ రాజ్యం వెళుతున్నారు ఈ పరిస్థితి మారాలి అందరూ ఒక తాటిపైకి వచ్చి బడుగు బలహీన వర్గాల వారందరూ కలిసి రాజ్యాధికారాన్ని సాధించాలి పాల్గొన్నవారు,బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా అధ్యక్షులు మానాల కిషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పడాల శ్రీనివాస్ జగిత్యాల పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ శ్రీకాంత్, శివ, అస్రఫ్, ఉపేందర్, కొటేష్ తదితరులు, పాల్గొన్నారు.

## కల్లెడ విజ్ఞాన్ పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం!!రూరల్ కల్లెడ గ్రామంలోని విజ్ఞాన్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.పాఠశాల ప్రాంగణాన్ని పల్లెటూరి వాతావరణం ఉట్టిపడేలా అందంగా అలం కరించారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి తెలుగు సంస్కృతిని ప్రతిబింబించేలా ఈ వేడుకలు సాగాయి.సంక్రాంతి సంప్రదాయాలైనభోగి మంటలు, నోములు,భోగి పళ్ళు,మంగళ గౌరీ వ్రతం వంటి కార్యక్రమాలను పాఠశాలలో ఉత్సాహంగా నిర్వహించారు.పాఠశాల ఇంచార్జ్ ఉపాధ్యాయురాలు లింగమ్మమాట్లాడుతూ సంక్రాంతి పండుగ పల్లెల ప్రాముఖ్యతను, రైతుల గొప్పతనాన్ని చాటిచెబుతుందని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో ఉపాధ్యాయినీలు రజిత,మల్లేశ్వరి, పావని,ఆయా రామక్కతో పాటు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.



## 9వ రోజు శ్రీ ధనుర్మాస ఉత్సవాలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:

జిల్లా కేంద్రంలోని శ్రీ రుక్మిణి సత్యభామా సమేత మదన వేణుగోపాల స్వామి వారి ఆలయంలో శ్రీ ధనుర్మాస ఉత్సవ సందర్భంగాలోక కళ్యాణ అర్థమై భగవత్ భాగవత ఆచార్య అనుగ్రహ ప్రాప్తికై, శుక్రవారం 9వ రోజు నవాహ్నిక, ఏక కుండాత్మక, శ్రీయాగం జరిగింది. ఆలయం లో స్వామి వారికీ విశేషమైన క్షీ రాభిషేకం, జరిగిం ది., మహా పూర్ణాహుతి, కుంభ ఉద్వాసన, కుంభ సంప్రోక్షణ, మహదాశీర్వచనం, ఆచార్య మంగళాశాసనం, మహా పూర్ణాహుతితో కార్యక్రమాలు ముగిసాయి. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈనాటి కార్యక్రమంలో అర్చకులు నంబి నర్సింహా చార్యులు, (చిన్న స్వామి) నంబి విష్ణువర్ధనాచార్యులు, తిగుళ్ల సూర్యనారాయణ శర్మ, సూరజ్ శర్మ, అజయ్ శర్మ,రాధాకృష్ణ శర్మ, శ్రీరంగ వైభవ్, విష్ణు చరణ్, నవీన్ శర్మ, రాఘవ శర్మ, అజిత్ కుమార్ శర్మ, టీవీ సూర్యం, కళా శ్రీ గుండేటి రాజు,,సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం,భక్తులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## ఎంఐఎం సెక్యులర్ పార్టీ

**-ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు కాజా లియాఖత్ అలీ మొహసిన్**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త :



రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ఎంఐఎం ను బలోపేతం చేసి అత్యధిక స్థానాలు సాధించడమే లక్ష్యమని జగిత్యాల జిల్లా ఎంఐఎం అధ్యక్షుడు కాజా లియాఖత్ అలీ మొహసిన్ అన్నారు.శుక్రవారం పట్టణం లోని రూబీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆయన మాట్లాడుతూఎంఐఎం పార్టీ సంపూర్ణ సెక్యులర్ సిద్ధాంతాలతో ముందుకు సాగుతున్న పార్టీ అని, ఆ పార్టీ పతాకం కింద జిల్లాలో సేవ చేసే అవకాశం కల్పించిన పార్టీ చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ, అక్బరుద్దీన్ ఒవైసీ, యాసర్ అర్ఫాత్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గులాం అహమ్మద్‌కు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలోని ఐదు మున్సిపాలిటీలలో పార్టీ శక్తిని ప్రదర్శిస్తూ, అధిక సంఖ్యలో స్థానాలను గెలుచుకునేందుకు తన శక్తి మేరకు కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. కేవలం కౌన్సిలర్ స్థానాలకే పరిమితం కాకుండా, మున్సిపల్ వైస్ చైర్మన్ పదవులు కూడా ఎంఐఎం ఖాతాలోకి వచ్చేలా పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని పేర్కొన్నారు.ప్రజల సమస్యలపై గళమెత్తే పార్టీగా ఎంఐఎం నిలుస్తుందని, అభివృద్ధి, సమానత్వ, సేవలే తమ ప్రధాన లక్ష్యంగా ఉంటాయని స్పష్టం చేశారు .జిల్లాలో పార్టీని విస్తరించడమే కాదు, ప్రతి మున్సిపాలిటీలో గెలుపు కోసం బూత్ స్థాయిలో కార్యాచరణ ప్రారంభించామని తెలిపారు.కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సుమేర్, మాజీ కౌన్సిలర్ రజి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రగతి ఉన్నత పాఠశాలలో రంగవల్లికల పోటీలు

రాయికల్ ప్రభాతవార్త:



రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో ముందస్తు మకర సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా విద్యార్థినులకు రంగవల్లికల పోటీలను ఏర్పాటు చేయగా, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని తమ కళా ప్రతిభను ప్రదర్శించారు.పాఠశాల ప్రాంగణం రంగురంగుల రంగవల్లికలతో కళకళలాడింది. సంక్రాంతి పండుగకు సంబంధించిన సంప్రదాయాలు, సంస్కృతి ప్రతిబింబించేలా విద్యార్థినులు వేసిన రంగవల్లికలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ"విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలను పెంపొందించడమే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. పండుగల ప్రాధాన్యతను తెలుసుకొని, మన సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని" అన్నారు. అనంతరం ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ బాలె నిఖిల్ కుమార్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొని సం క్రాంతి శుభాకాంక్షలు పరస్పరం తెలియజేశారు.కార్యక్రమం ఉల్లాసభరితంగా కొనసాగింది.

# క్రీడా రంగానికి అత్యంత ప్రాధాన్యత

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సీఎం కప్2025 టార్చ్ ర్యాలీ ప్రారంభం

కరీంనగర్ స్పోర్ట్స్, ప్రభాతవార్త:

క్రీడా రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, క్రీడాకారులు అవకాశాలను సద్వినియోగం చేసుకొని రాణించాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. శుక్రవారం చీఫ్ మినిస్టర్ కప్ 2025 టార్చ్ ర్యాలీ కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం నుండి ప్రారంభమైంది. ఈ ర్యాలీని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డితో కలిసి మేడిపల్లి సత్యం ప్రారంభించారు. తెలంగాణ చౌక్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ర్యాలీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేడిపల్లి సత్యం మాట్లాడుతూ గతంలో క్రీడాకారులకు రాష్ట్రంలో ఎలాంటి అవకాశాలు ఉండేవి కావన్నారు. ఈ ప్రభుత్వం క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్నదని, క్రీడాకారులకు అవకాశాలు ప్రోత్సాహకాలు కల్పిస్తున్నదని తెలిపారు. ఫుట్బాల్ దిగ్గజం మిస్సితో ఫుట్బాల్ ఆడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల్లో, క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపారని తెలిపారు. రాష్ట్రం నుండి అనేక మంది క్రీడాకారులు ఒలంపిక్స్ స్థాయిలో రాణించాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని క్రీడల్లో రాణించాలని సూచించారు. డ్రగ్స్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ క్రీడలపై దృష్టి సారించాలన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించడంలో భాగంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. క్రీడా రంగానికి నిధులు వెచ్చిస్తూ క్రీడా సదుపాయాలు కల్పిస్తుందన్నారు. క్రీడల ద్వారా మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. క్రీడా రంగానికి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఏదో ఒక క్రీడలో రాణించాలని అన్నారు. రాష్ట్రంలో ఎంతో మంది క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో కరీంనగర్ క్రీడాకారులు ఎన్నో మెడల్స్ సాధించారని తెలిపారు. క్రీడలతో ఆరోగ్యంతో పాటు మానసిక ఉత్తేజం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మహేశ్వర్, డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్ ప్రకాష్, జిల్లా యువజన అధికారి రాంబాబు, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రమేష్,పడాల రాహుల్, సిద్ధారెడ్డి, యోగాసన సభ్యులు వీర్ల హనుమంత రావు, దండే ప్రియాంక,వేణుగోపాల్, అసోసియేషన్ సభ్యులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, కోచ్ లు ,ఆఫీస్





# శుక్రవారం సభ.....

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ మండలం పోరండ్ల, మన్నెంపల్లి గ్రామాల్లో ఎస్సీ,బీసీ



అంగన్వాడి స్కూల్లో శుక్రవారం సభ లో పాల్గొన్న గ్రామ సర్పంచ్ ఆసోద శ్రీనివాస్, ఉప సర్పంచ్ నీలం ఓదెలు, మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్, బూడిద కిషోర్, కార్యదర్శి యం డి. అమిర్ వార్డ్ మెంబర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటలక్ష్మి గ్రామ ఏఎన్ఎం మంజుల, పంచాయతీ కార్యదర్శి డి తిరుపతి జిపిఓ రవీందర్ అంగన్వాడి టీచర్లు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అచీవర్స్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ కోతిరాంపూర్ లోని అచీవర్స్ ఆక్టివ్ పాఠశాలలో సంక్రాంతి వేడుకలను ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు గాలిపటాలు ఎగరేసే పోటీలను నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ సి.హెచ్. పల్లవి విద్యార్థులకు భోగి పళ్ళు పోశారు. పాఠశాల డైరెక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ విశిష్టతను తెలియజేశారు.



# అల్ఫోర్స్ లో ముందస్తు సంక్రాంతి వైభవం

## విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

సంక్రాంతి పండుగకు భారతదేశంలో ప్రత్యేకత ఉందని, పల్లె వాతావరణాన్ని వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పడం జరుగుతుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కరీంనగర్ వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్, అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ నెక్స్ట్ ( హై స్కూల్ క్యాంపస్), మంకమ్మ తోటలోని అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్,భగత్ నగర్ లోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరేందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం సంక్రాంతి పండుగని తెలిపారు. ఈ పండుగ సమాజంలో సుభిక్షం నెలకొంటుందని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవిస్తారని చెప్పారు. సంక్రాంతి వైభవాన్ని చాటి చెప్పే విధంగా ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో చాలా గొప్పగా వేడుకగా ఉత్సవాలను విద్యార్థుల ఆనందోత్సవాల నడుమ జరుపుకోవడం జరుగుతుందన్నారు. సంక్రాంతి పండుగను మూడు రోజుల పాటు చాలా గొప్పగా తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాల్లో సైతం నిర్వహించుకోవడం చాలా గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

# హిందువులపై దాడిని ఖండిస్తున్నాం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

బంగ్లాదేశ్ దేశంలో హిందువులపై జరిగిన దాడులపై క్రైస్తవ సంఘాల పక్షాన ఉమ్మడి కరీంనగర్ జిల్లా పాస్టర్ల సంఘం పక్షాన ఖండిస్తున్నట్లు, జిల్లా పాస్టర్లసంఘం అధ్యక్షుడు సౌడమల్ల తిమోతి జయరాజు ఒక ప్రకటనలో శుక్రవారం పేర్కొన్నారు. బంగ్లాదేశ్ దేశంలో స్త్రీలని కూడా చూడకుండా కనీసం మానవత్వం మరిచి సభ్యసమాజం సిగ్గు పడేలా బంగ్లాదేశ్ లో నివసిస్తున్న హిందూ సోదర, సోదరీమణులపై పథకం ప్రకారం దాడులు జరపడం దారుణమని తెలిపారు. ఇప్పటికైన బంగ్లాదేశ్ ప్రభుత్వం హిందువుల జరుగుతున్న దాడులను ఆపేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామని ఆ ప్రకటనలో వివరించారు...

# గురుకుల ప్రవేశాలకు దరఖాస్తులా ఆహ్వానం...

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

గురుకుల పాఠశాలల్లో 202627 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మహాత్మాజ్యోతిరావుపూలే తెలంగాణా వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్సియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ రీజినల్ కో. ఆర్డినేటర్ అంజలి ఒక ప్రకటన లో తెలిపారు. జనవరి 21,2026 లోపు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో 5వ తరగతి, 6,9 తరగతుల ఖాళీ లకు ఫిబ్రవరి 22 న పరీక్ష నిర్వహిస్తామని మరిన్ని వివరాలకు https://tgcet.cgg.gov.in వెబ్సైట్ ను చూడాలని కోరారు.

# ప్రభుత్వ వైద్య శిబిరానికి విశేష స్పందన

## డిప్యూటీ డిఎంహెచ్ఓ డా : బి రాజగోపాల్

చిగురుమామిడి, ప్రభాత వార్త :

గ్రామీణ ప్రాంతాలలో ఉండే రైతులు, వ్యవసాయ కూలీలు ప్రతి ఒక్కరిని ఆరోగ్యంగా ఉంచాలనే ప్రభుత్వ ఉద్దేశంతో కలెక్టర్, జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు చిగురుమామిడి మండలం సుందరగిరి, ఇందుర్తి గ్రామాలలో శుక్రవారం రోజున ప్రభుత్వ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని సందర్శించిన డిప్యూటీ డిఎం హెచ్ఓ డాక్టర్ బి రాజగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే వైద్య సేవల్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. ఈ శిబిరంలో డాక్టర్లు వైద్య సిబ్బంది తదితరులు ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ రకాలైనటువంటి వైద్య సేవల్ని ఉచితంగా అందజేసి సరిపడా మందులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. అనంతరం నిర్మాణం పెండింగ్ లో ఉన్న హెల్త్ సబ్ సెంటర్ ని పరిశీలించారు. పెండింగ్ కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. సుందరగిరిలో నిర్వహించిన వైద్య శిబిరంలో 163 మంది ప్రజలు వైద్య సేవలను వినియోగించుకున్నారు. ముఖ్యంగా ఇందులో బిపి, షుగర్, థైరాయిడ్ కు సంబంధించినటువంటి వివిధ రక్త పరీక్షలు చేశారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా కూడా గర్భవతులకు బాలింతలకు ప్రత్యేక పరీక్షలు వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో సుందరగిరి గ్రామ సర్పంచ్ జంగ శిరీష రమణారెడ్డి, మెడికల్ ఆఫీసర్ సందీప్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ నిహారిక, పంచాయతీ కార్యదర్శి జి సంపత్, ఉప సర్పంచ్ మెడబోయిన రాజు, వార్డు సభ్యులు వంతడుపుల దిలీప్ కుమార్, ఏఎన్ఎం నిర్మల జ్యోతి, సరస్వతి, స్వరూప రాణి, ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలను పరిష్కరించాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో భోజన విరామ



సమయంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటి కన్వీనర్ పల్కల ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సర్వీసులో ఉన్న టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, జాతీయ పెన్షన్ పథకం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమికోన్నత ఉపాధ్యాయులకు సైతం ఓటు హక్కు కల్పించాలని, జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. పాఠశాలల విలీనం, మూసివేతను ప్రభుత్వం విరామించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటి ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరాటానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటి సంపూర్ణ మద్దతు ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. తిరుమల, ఆసియా, వేల్పుల రత్నం, మ్యాక రాములు, సదానందం, మారుతి ప్రసాద్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు రోడ్డు భద్రతా నియమాలు తెలపాలి

## -- ఎంవిఐ కంచి వేణు

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

బాల్యం నుండే పిల్లలకు రోడ్డు భద్రత నియమాలు పాటించడం నేర్పాలని హుజురాబాద్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. శుక్రవారం రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణంలోని విజ్ఞాన్ స్కూల్ లో రోడ్డు భద్రత నియమాల పట్ల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

రోడ్డు భద్రతా నిబంధనలను ఆచరణలో పెడితే ప్రమాదాలు తగ్గుతాయన్నారు. ప్రయాణికుల భద్రత కోసం రోడ్డు రవాణా శాఖ అనేక సిగ్నల్స్ ఏర్పాటు చేసిందని, వాటి గురించి ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలన్నారు. పాదచారుల భద్రత కోసం జీబ్రా క్రాసింగ్ లు ఉంటాయని, వాటిని ఉపయోగించడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరగవని అన్నారు. రోడ్డు పక్కన అనేక రకాల బోర్డులు ఉంటాయని, వాటి గురించి అవగాహన చేసుకోవాలని "ఆగి, చూసి, ఎడమ, కుడి, ఎడమ" వంటి నియమాలు పాటించాలని అన్నారు. పాదచారులు ఫుట్‌పాత్‌లను వాడాలని, సెల్ ఫోన్ వాడకం, హడావిడిని తగ్గించి, రాత్రిపూట లైట్ వాడాలని అన్నారు. డ్రైవర్లు పాదచారులను గౌరవించాలని, వాహనాలు లేనప్పుడు మాత్రమే రోడ్డు దాటాలని, రోడ్డు దాటే ముందు ఎప్పుడూ ఎడమ, కుడి, మళ్ళీ ఎడమ వైపు చూసి, వాహనాలతో కంటి సంబంధం ఏర్పరచుకొని దాటాలని అన్నారు. ఫుట్‌పాత్‌ల ప్రాముఖ్యత, ఫుట్‌పాత్‌లు ఉన్నచోట వాటిని వాడాలని అన్నారు. ఫుట్‌పాత్‌లు లేకపోతే రోడ్డుకు కుడివైపున నడవాలని అన్నారు. 12 సంవత్సరాల లోపు పిల్లలకు, పెద్దలు సహాయం చేయాలని, ట్రాఫిక్ నియమాలపై వారికి చిన్నతనం నుంచే అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ స్కూల్ కరెస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ యాదవ్, కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ బి. సురేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పివి నరసింహారావు పేరిట జిల్లా ఏర్పాటు చేయాలి

## -- మీనాక్షి నటరాజ్ కు విజ్ఞప్తి

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:*

భారత మాజీ ప్రధాని, బహుభాషా కోవిదుడు పివి నరసింహారావు గౌరవార్థం హుజురాబాద్ కేంద్రంగా " పివి జిల్లా " ను ప్రకటించాలని కోరుతూ తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజ్ కు వినతి పత్రం సమర్పించారు. శుక్రవారం పివి సేవా సమితి, లయన్స్ క్లబ్



ప్రతినిధులు ఆమెను కలిసి ఈ మేరకు విన్నవించారు. అనంతరం టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను కూడా కలిసి జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన మహనీయుడు పివి నరసింహారావు అని, ఆయన పేరు మీద జిల్లాను ఏర్పాటు చేయడం ఆయన సేవలకు ఇచ్చే నిజమైన గుర్తింపు అని పేర్కొన్నారు. వినతిపై స్పందించిన మీనాక్షి నటరాజ్, మహేష్ కుమార్ గౌడ్ లు సానుకూలంగా స్పందిస్తూ, జిల్లా ఏర్పాటుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తూముల వెంకటరెడ్డి, బత్తుల మనోజ్ కుమార్ తదితరులు పాల్గొని పివి జిల్లా ఏర్పాటు ప్రాధాన్యతను వివరించారు.

# ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు

## -- హాజరైన మండల విద్యాధికారిని...

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలం హిమ్మత్ నగర్ ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాలలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోనె సత్యం ఆధ్వర్యములో శుక్రవారం




ముందస్తు సంక్రాంతి వేడుకలు ఏర్పాటు చేయగా దీనికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారిని ఎస్. శోభారాణి, గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్, కాంప్లెక్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ లు హాజరై ప్రారంభించారు. అంతే కాకుండా మండలములోని ఇద్దరి పేద విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాం అందించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారిని, ప్రధాన ఉపాధ్యాయుడు గ్రామ సర్పంచ్ జడల శ్రీకాంత్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మ్యాక శ్రీనివాస్, వార్డ్ సభ్యులు రమేష్, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# తహశీల్దార్ ను సన్మానించిన సర్పంచ్

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండల తహశీల్దార్ జోగినపల్లి అనుపమ రావు ను శుక్రవారం మండలంలోని బ్రాహ్మణపల్లి సర్పంచ్ మండల కుమార స్వామి, ఉప సర్పంచ్ గాజుల రావులు మర్యాద పూర్వకంగా కలిసి, ఆమెను శాలువాతో సన్మానించారు.




# హుజూరాబాద్ వార్త



# సమ్మక్క జాతరను ప్రశాంతంగా జరుపుకోవాలి

## -- పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు...

## -- ఎస్ఐ ఆవుల తిరుపతి

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలంలో రానున్న సమ్మక్క - సారలమ్మ జాతర సందర్భంగా శాంతి భద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా పోలీస్ శాఖ ముందస్తు చర్యలు చేపట్టినట్లు వీణవంక మండల పోలీస్ అధికారి ఆవుల తిరుపతి తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జాతర సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా



పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. జాతరను భక్తిశ్రద్ధలతో, చట్ట నిబంధనలకు లోబడి, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ప్రజలను కోరారు. జాతర సందర్భంగా మద్యం సేవించి గొడవలకు దిగడం, అల్లర్లు సృష్టించడం, ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించడం, మహిళలు, భక్తులకు అసౌకర్యం కలిగించే చర్యలు చేస్తే వాటిని సహించబోమని హెచ్చరించారు. చట్టాన్ని అతిక్రమించి ఏ విధమైన గొడవలు, హింసాత్మక చర్యలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారానికి పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని పోలీస్ అధికారి స్పష్టం చేశారు. అవసరమైతే కేసులు నమోదు చేసి బాధ్యులపై కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. జాతర జరిగే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ, గస్తీ, ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. పోలీస్ శాఖకు ప్రజలు పూర్తి సహకారం అందిస్తేనే జాతరను సురక్షితంగా, విజయవంతంగా నిర్వహించగలమని ఆయన అన్నారు.

# చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే... రేపటి భవిష్యత్ తరాలకు పునాదులు-- ఏసిపిడివో

*వీణవంక, ప్రభాత వార్త:*

చిన్నారుల సంపూర్ణ ఆరోగ్యమే రేపటి భవిష్యత్ తరాలకు పునాదులని హుజురాబాద్ ప్రాజెక్ట్ సహాయ అధికారిని ప్రవళిక అన్నారు. శుక్రవారం వీణవంక మండలంలోని శ్రీరాముల పేట గ్రామములోని అంగన్‌వాడీ కేంద్రములో హుజురాబాద్ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సభను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా సభానుద్దేశించి అధికారిని ప్రవళిక మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా మహిళల, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, ప్రీ స్కూల్ పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారమైన పాలు, గుడ్లు, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని, చిన్నారులకు కురుకూరెలు, నాణ్యమైన ప్రమాణాలతో కూడిన బాలమృతంను ప్రతి అంగన్‌వాడీ కేంద్రములోని అందజేయడం జరుగుతుందని, అంతే కాకుండా బాలింతలకు, గర్భిణీలకు శుక్రవారం సభ ద్వారా అవగాహన కల్పించారు. పుట్టిన పిల్లలకు వెంటనే ముర్రు పాలు పట్టించడంతో పాటు ఆరోగ్యవంతంగా పెరుగుతారని, ఆరు నెలల వరకు తల్లి పాల పట్టించడం ద్వారా పిల్లల్లో రోగ నిరోధక పెరుగుతుందని ఆమె వివరించింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మ్యాడగోని తిరుపతి, గ్రామ కార్యదర్శి నరేష్, సెక్టార్ సూపర్‌వైజర్ పద్మ, అధికారి నాగరాజు, టీచర్ స్వర్ణరాణి, వివో అధ్యక్షురాలు జ్యోతి, లబ్దిదారులు, ప్రీ స్కూల్ పిల్లలు పాల్గొన్నారు.



# ఐదు లక్షల మందికి పైగా భక్తుల రాకకు విస్తృత ఏర్పాట్లు

**సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలి**

**జనవరి 28 నుంచి 31 వరకు జాతర నిర్వహణ**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

పెద్దపల్లి జిల్లా పరిధిలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ డి. వేణు అధికారులను ఆదేశించారు. జాతర నిర్వహణకు సంబంధించి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని స్పష్టం చేశారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో రామగుండం గోదావరి నది పరిసరాలు, అంతర్గాం గోలివాడ, వద్ద నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పురోగతిపై సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. భక్తులకు సంపూర్ణ సౌకర్యాలుజిల్లాలో గోదావరిఖని, గోలివాడ ప్రాంతాల్లో జరిగే జాతరకు ఐదు లక్షల మందికి పైగా భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున తాగునీరు, పారిశుద్ధం, విద్యుత్, వైద్య సేవలు వంటి మౌలిక సౌకర్యాలను సమగ్రంగా ఏర్పాటు చేయాలని సూచించారు. జాతర కమిటీలకు పూర్తి స్థాయిలో సహకారం అందించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. పారిశుద్ధ్యానికి ప్రాధాన్యంజాతర సందర్భంగా పారిశుద్ధ్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని, అవసరమైతే అదనపు పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని చెప్పారు. తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మించి, నిరంతరం శుభ్రపరిచేలా సిబ్బందిని నియమించాలని సూచించారు. భద్రత, వైద్య సేవలు



తప్పనిసరివిద్యుత్ అంతరాయం లేకుండా జనరేటర్లు సిద్ధంగా ఉంచాలని, గోదావరి నది పరిసరాల్లో భద్రతా కంచెలు ఏర్పాటు పనులు పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. నాలుగు రోజుల పాటు వైద్య సిబ్బంది, 108 వాహనాలు, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని, అగ్నిమాపక వాహనాలు 24 గంటలు విధుల్లో ఉండేలా చూడాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ, సీసీ కెమెరాలుభక్తుల రద్దీ దృష్ట్యా కట్టుదిట్టమైన పోలీసు భద్రత ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైన చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పుణ్యస్నానాల ప్రాంతాల్లో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. జాతర సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. జాతర పరిసర ప్రాంతాల్లో అనుమతి లేని మద్యం దుకాణాలు మూసివేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి, పోలీసు అధికారులు, కలెక్టరేట్ అధికారులు, దేవాదాయ శాఖ, సింగరేణి, ఎన్టీపీసీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రతి శాఖ తమకు కేటాయించిన బాధ్యతలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు.

# పల్లె సంస్కృతి ప్రతిబింబించిన సంక్రాంతి సందడి

**ప్రత్యేక ఆకర్షణగా దశావతారాలు, వైకుంఠ ద్వారాలు**

**ఆర్‌జి-1 ఏరియా లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో బొమ్మల కొలువు**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**






ఆర్‌జి-1 ఏరియా లేడీస్ క్లబ్ ఆధ్వర్యంలో ఇల్లందు క్లబ్‌లో బొమ్మల కొలువు వేడుకలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం సంక్రాంతి పండుగ వాతావరణాన్ని ప్రతిబింబిస్తూ ఆకట్టుకుంది. ఈ వేడుకలకు సింగరేణి సంస్థ ఉన్నతాధికారుల కుటుంబ సభ్యులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన, కొబ్బరికాయ కొట్టి బొమ్మల కొలువును ప్రారంభించారు. డైరెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఇల్లందు క్లబ్ వరకు భారీ ఊరేగింపుగా అతిథులు రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బొమ్మల కొలువులో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టి పడేలా ఏర్పాట్లు చేశారు. వైకుంఠ ద్వారాలు, చేదా బావి, పొలము, భోగి పండ్లు పోసే దృశ్యం, సమ్మక్క సారలమ్మ, చిలకలగుట్ట, నవగ్రహ వనాలు, రాశి వనాలు, గరుడ ప్రవేశంతో ఏడు విష్ణు ద్వారాలు, అమ్మొరు, శివుడు, రైసింగ్ తెలంగాణ, శాంతి బౌద్ధ విగ్రహం, ప్రాచీన వస్తువులు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. పల్లెటూరి వాతావరణాన్ని కళ్లకు కట్టినట్లు చూపిస్తూ కుటీరాలు, మంచెలు, సంక్రాంతి సంబరాల ఏర్పాట్లు చేశారు. తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలకు సంబంధించిన పురాతన పనిముట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ధనుర్మాసం సందర్భంగా దశావతారాల థీమ్‌తో అలంకరించిన బొమ్మల కొలువు భక్తిభావాన్ని కలిగించింది. ఈ బొమ్మల కొలువు అందరికీ శుభాన్ని కలిగిస్తుందని అతిథులు పేర్కొన్నారు. ప్రారంభంలో గణపతి పూజ చేసి పాలు పొంగించి వేడుకలు నిర్వహించారు. అనంతరం గణపతికి మంగళహారతులు ఇచ్చి అందరికీ కరుణ కటాక్షాలు కలగాలని ప్రార్థించారు. ప్రతి ఏడాది నిర్వహించే బొమ్మల కొలువు ఎంతో రమ్యంగా ఉంటుందని, ఈసారి ఏర్పాట్లు మరింత ఆకట్టుకునేలా ఉన్నాయని పలువురు ప్రశంసించారు. లేడీస్ క్లబ్ సభ్యులు ఆధ్యాత్మికతతో రూపొందించిన దశావతారాల థీమ్ బొమ్మల కొలువు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆర్‌జి-1, 2, 3 ఏరియాల జనరల్ మేనేజర్లు, రీజియన్ స్థాయి అధికారులు, పోలీస్ శాఖ ఉన్నతాధికారుల కుటుంబ సభ్యులు, వివిధ ఏరియాల అధికారులు, లేడీస్ క్లబ్ కార్యదర్శి శిరీష చంద్రశేఖర్, కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సంక్రాంతికి, సమ్మక్క జాతరకు వెళ్తే ఇల్లు భద్రం

**గోదావరిఖని టూటౌన్ సిఐ ఎన్.ప్రసాద్ రావు**




**యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:** సంక్రాంతికి ఊర్లకు, స్వస్థలాలకు, సమ్మక్క జాతరకు మేడారం వెళ్తే ఇల్లు భద్రమని, పోలీసు శాఖ సూచనలు తప్పక పాటించాలని గోదావరిఖని టూటౌన్ సిఐ ఎన్.ప్రసాద్ రావు సూచించారు. పండుగ సమయంలో పాఠశాలలకు సెలవులు ఉన్నందున ప్రజలు తమ పిల్లలతో కలిసి స్వస్థలకు, జాతర్లకు వెళ్ళినప్పుడు ఇంట్లో దొంగలు పడే అవకాశం ఉందని తెలిపారు. ఊర్లకు వెళ్తున్న ప్రజలు, సింగరేణి ఉద్యోగులు ఇంటికి తాళం వేసుకొని, తాళం వేసిన విషయం కనబడకుండా డోర్ కర్టెన్ వేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా ఇంటికి సీసీ కెమెరాలు అమర్చుకోవాలన్నారు. ఇంట్లో గల విలువైన వస్తువులు బంగారం, డబ్బులు బీరువాలో దాచి ఉంచకుండా బ్యాంకు లాఖరులో భద్రపరచుకోవాలని, ఊరికి వెళ్తున్న విషయం స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇచ్చి వెళ్లాలని, దీని వలన ఇంటిపై పోలీసు వారు ప్రత్యేక నిఘ ఉంచడం జరుగుతుందన్నారు. కాలనీలో అపరిచితులు, కొత్త వ్యక్తులు తారసపడినప్పుడు వెంటనే 100కు డయల్ చేసి చెప్పాలని తెలిపారు. ముఖ్యంగా ఒంటరిగా ఉన్న మహిళలను చూసి అపరిచిత వ్యక్తులు వారితో మాట్లాడి ఏ్కదెనా ఇంటి అడ్రస్ లేదా ఎవరి వివర్కాలెన అడిగి మీరు వారితో మాట్లాడుతున్న క్రమంలో ఆదమర్చి ఉన్నప్పుడు మెడలోని బంగారం ఎత్తుకుపోయే అవకాశం ఉందని, కొత్త వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు.

## పశువులలో గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం

**జూలపల్లి, ప్రభాతవార్త:**

పశువులకు సోకే గర్భకోశ వ్యాధి పట్ల పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని జూలపల్లి మండల డాక్టర్ అజారుద్దీన్ అన్నారు. నాగులపల్లి లో ఉచిత పశు వైద్య శిబిరాన్ని పశుగణ అభివృద్ధి సంస్థ, పశువర్ధక శాఖ సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ పోలవేణి లత వీరయ్య శిబిరాన్ని ప్రారంభించి, రైతులు వ్యవసాయంతో పాటు పాడి పశువులు పెంచుకోవాలని సూచించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా సూపర్వైజర్ రాఘవ మాట్లాడుతూ రైతులు పాడి పశువులకు కృత్తిమ గర్భాధారణ సూదులు వేసుకోవడం ద్వారా అధిక పాల దిగుబడి పెరుగుతుందని మేలు జాతి దూడలు జన్మిస్తాయని అన్నారు. గోపాలమిత్ర చేసే కృతిమ గర్భాదారణ ద్వారా ఆడదూడలు జన్మించే వీర్యం అందుబాటులోకి వచ్చిందని పాడి రైతులు దీనిని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్రులు మల్లేశం, యుగంధర్, పాడి రైతులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త



## రోడ్డు భద్రత నిబంధనలను ఖచ్చితంగా పాటించాలి

**డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ రంగారావు**

**5వ రోజు కొనసాగిన ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం**



**పెద్దపల్లి, ప్రభాత వార్త:** రోడ్డు భద్రత నిబంధనలను కచ్చితంగా పాటించాలని డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ రంగారావు అన్నారు. పెద్దపల్లి రంగాపూర్ గ్రామంలో గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాల ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరం 5వ రోజు శనివారం కొనసాగింది. ముఖ్య అతిథులుగా డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ రంగారావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మధు పాల్గొని మాట్లాడారు. రహదారులపై జరుగుతున్న ప్రమాదాలు అనేక కుటుంబాలను తీవ్ర విషాదం వైపు నెట్టుతున్నాయని, నిరక్ష్యంతో వాహనాలు నడపడం వల్ల వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారని, నేడు యువత చాలా మంది మద్యం తాగి, మత్తు పదార్థాలు తీసుకొని వాహనాలు నడపడం, మితిమీరిన వేగం, హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించకపోవడం వారి వల్ల 18 నుండి 45 సంవత్సరాలు ఉన్నవారు ప్రతి సంవత్సరం కొన్ని వేలాదిమంది క్షతగాత్రులు అవుతున్నారని తెలిపారు. అనంతరం జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఆవరణలో ముఖ్య అతిథులు ఆర్టీవో రంగారావు, ఎంవిఐ మధు మొక్కలు నాటి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల చేత మొక్కలు నాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం పీ.శారద, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.ఎ.సమద్, ఉపాధ్యాయులు ఆమని, కుమార్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్.జి-1 ఏరియాలో డైరెక్టర్ పర్యటన

**భద్రత, ఉత్పత్తి, సంక్షేమంపై ఉద్యోగులకు దిశానిర్దేశం**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



రామగుండం ఆర్.జి-1 ఏరియాలో డైరెక్టర్ (ఈ అండ్ ఎం) తిరుమల రావు శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. ముందుగా ఏరియా వర్క్‌షాప్‌ను సందర్శించిన ఆయన ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పని ప్రదేశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా ప్రమాణాలు, బొగ్గు ఉత్పత్తిలో ఉద్యోగుల పాత్ర, సంక్షేమ అంశాలపై స్పష్టమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు, నాయకులు, మహిళా ఉద్యోగులను సన్మానించారు. కార్యక్రమంలో ఆర్.జి-1 ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్‌తో పాటు డైరెక్టర్‌కు కార్యదర్శి విజయ్ శేఖర్ బాబు, ఈ అండ్ ఎం విభాగానికి చెందిన ఉన్నతాధికారులు, ఇతర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్, సోలార్ విభాగం జనరల్ మేనేజర్, వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆర్జీ 3 జిఎంకు సన్మానం

**రామగిరి, ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 3 నూతన జిఎంగా బాధ్యతలు స్వీకరించిన సుంకర మధుసూదన్ రావును సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జిఎం కార్యాలయంలో శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 3 ఏరియా క్లైసన్ ఆఫీసర్ గడిపల్లి మహేష్, ఎస్సీ, ఎస్టీ కేంద్ర కమిటీ సభ్యులు ఇరుగురాల శ్రీనివాస్, ఏరియా వైస్ ప్రెసిడెంట్ బత్తుల శంకర్, నాయకులు, గంగారపు వెంకటేశ్వర్లు, బూడిద సమ్మయ్య పాల్గొన్నారు.

# కొండగట్టులో భక్తురాలు మర్చిపోయిన నగదు, బంగారం అప్పగింత

మల్యాల/ప్రభాతవార్త

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికై శుక్రవారం హుజురాబాద్ పట్టణం ప్రతాప్ నగర్ కు చెందిన కవల గాలి లలిత (55) తన కుటుంబ సభ్యులతో కలిసి రాగా, కోనేరు వద్ద స్నానాలు చేస్తూ రూ, లక్ష నగదు , బంగారు నగలను కవర్ లో పెట్టి మర్చిపోగా, అదే సమయంలో సెక్యూరిటీ సిబ్బందితోపాటు పాత భక్తురాలు చూసి వెంటనే అట్టి కవర్ను అవుట్ పోస్ట్ ఏఎస్ఐ రమణారెడ్డి కి తెలిపి కవర్ ను అందజేశారు,




దీంతో అవుట్ పోస్ట్ ఏ ఎస్ ఐ రమణ రెడ్డి పోగొట్టుకున్న కవర్ గురించి మైక్ లో అనౌన్స్ చేపించారు, అప్పటికే ఆ భక్తులు కొండ దిగి వెళుతుండగా అనౌన్స్మెంట్ విని తిరిగి కొండపైకి చేరుకొని పోలీసులను సంప్రదించారు, ఈ మేరకు ఏఎస్ఐ వారి వివరాలను తెలుసుకొని వారి సమక్షంలోనే కవర్ తెరిచి అందులో నగదు రూ, లక్ష తో పాటు తులం బంగారం, చెవి కమ్మలు ,వెండి కడియాలు మొత్తం కలిపి సుమారు మూడు లక్షల విలువ కలిగి ఉంటాయని, వీటిని భక్తురాలు లలితకు అందజేసినట్లు ఏఎస్ఐ రమణారెడ్డి తెలిపారు, ఆయనతోపాటు సుధాకర్ రెడ్డి, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు

# సంక్రాంతి ముగ్గుల పోటీలను విజయవంతం చేయాలి

## వెలమ సంక్షేమ మండలి అధ్యక్షుడు సాగర్ రావు

మల్యాల/ ప్రభాతవార్త



జగిత్యాల వెలమ సంక్షేమ మండలి మహిళా విభాగం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తున్నట్లు వెలమ సంక్షేమ మండలి అధ్యక్షులు ఎ ,సాగర్ రావు తెలిపారు, జగిత్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని, సంక్రాంతి సంబరాలలో భాగంగా మహిళలకు ముగ్గుల పోటీలు ,భోగి మంటలు నిర్వహిస్తున్నట్లు సాగర రావు తెలిపారు, ముగ్గుల పోటీలలో పాల్గొనే మహిళలు తామే స్వయంగా ముగ్గులు తీసుకోరావాలని, ముగ్గుల పోటీలకు సీనియర్స్ జూనియర్స్ సబ్ జూనియర్స్ కేటగిరిలు ఉంటాయని, ఉదయం 11 వరకే ముగ్గుల పోటీకి అనుమతించబడుతుందని 12 లోపు పోటీలను ముగించబడతాయని, పాల్గొన్న మహిళలకు రిటర్న్ గిఫ్టులు అందజేయబడుతుందని తెలిపారు, ఉత్సాహం కలిగిన వారు సంబరాల కార్యక్రమ లో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు

# నేడు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాలలో అంతరాయం

మల్యాల /ప్రభాతవార్త

మల్యాల, తక్కల్లపల్లి విద్యుత్ ఉప కేంద్రాలలో నెలవారి నిర్వహణ మరో పనులు చేపడుతున్నందున శనివారం మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మల్యాల విద్యుత్ ఏఈ దయానంద తెలిపారు, దీనివలన మల్యాల సబ్ స్టేషన్ పరిధిలో గల మల్యాల, ముత్యంపేట, రాజారాం, నూక పల్లి మల్యాల క్రాస్ రోడ్, తక్కలపల్లి సబ్ స్టేషన్ పరిధిలో తక్కలపల్లి, మేడంపల్లి, మానాల, గ్రామాల గృహ వినియోగదారులతోపాటు వ్యవసాయ భావులకు విద్యుత్ అంతరాయం కలుగుతున్నందున వినియోగదారులు సహకరించాలని ఏఈ ఒక ప్రకటనలో కోరారు

# గుమ్లాపూర్ లో ఆడపిల్ల జన్మిస్తే సర్పంచ్ నగదు ప్రోత్సాహకం

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో సర్పంచ్ ఆడపిల్ల జన్మిస్తే గుమ్మాపూర్ మహాలక్ష్మి ్మ పథకం అనే పేరుతో ఆడపిల్ల జన్మించిన వారికి 5116 నగదును అందజేశారు ఈ మేరకు సర్పంచ్ ఎన్నికలలో భాగంగా ఆయన గ్రామంలో నిరుపేదలకు ఆడపిల్ల జన్మనిస్తే నగదు ప్రోత్సాకాన్ని అందిస్తానని పేర్కొన్నారు ఈ మేరకు తన సొంత ఖర్చులతో మొదటి నగదు ప్రోత్సాహాన్ని గుమ్లాపూర్ గ్రామానికి చెందిన మండల కిషన్ వేదాన్షి దంపతుల కూతురుకు అందజేశారు సర్పంచ్ లింగాల ఆనంద్ ప్రజలకు ఇచ్చిన మాట మేరకు తాను మొదటి ప్రోత్సాకాన్ని అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ లింగాల ఆనంద్ మాట్లాడుతూ గ్రామంలో ఆడపిల్ల జన్మిస్తే నగదు ప్రోత్సాకాన్ని అందిస్తానని పేర్కొన్నారు గుమ్మాపూర్ను అభివృద్ధి పథంలో పయనింప చేస్తానని తెలిపార ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇంకొండ రమణారెడ్డి మండల తిరుపతి, కోలాపురి శ్రీనివాస్, మండల సాగర్, పల్లపు సతీష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

# సంస్కృతి సాంప్రదాయాలకు వారదులు విద్యార్థులు

## ప్రజ్ఞ వికాస తరంగిణి రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు

చొప్పదండి ప్రభాతవార్త,



సంస్కృతి సాంప్రదాయాలకు వారదులుగా నేటితరం విద్యార్థులు నిలవాలని ప్రజ్ఞ వికాస తరంగాని రాష్ట్ర అధ్యక్షులు ట్రస్మ మాజీ రాష్ట్రఅధ్యక్షులు యాదగిరి శేఖర్ రావు అన్నారు ఈ మేరకు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని అక్షయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో ఆయన పాల్గొని మాట్లాడారు విద్యార్థులు దశలోనే విద్యార్థులు పండగలపై అవగాహనను పెంచుకోవాలని సూచించారు ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు వేసిన ముగ్గులు అలరించాయి గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు విద్యార్థుల అభ్యున్నతిలో తల్లిదండ్రుల పాత్ర కూడా కీలకంగా ఉంటుందని అన్నారు గ్రామీణ వాతావరణంలో క్రమశిక్షణతో కూడిన పాఠశాలను నడిపించి విద్యార్థుల భవితకు బాటలు వేయడం అభినందనీయమని పాఠశాల యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారుఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు ప్రిన్సిపాల్ తమ్మడి శ్రీమతి ట్రస్మా మండల శాఖ అధ్యక్షులు గుర్రపు ఆనంద రెడ్డి పలువురు పాల్గొన్నారు

# విద్యార్థులు యువత క్రీడల్లో పాల్గొనాలి

## సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి రాజన్న

గంగాధర,ప్రభాత వార్త :

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ సీఎం కప్ టోర్నమెంట్ సన్నాహాల కార్యక్రమంలో భాగంగా రెండు రోజులపాటు నిర్వహిస్తున్న టార్చ్ ర్యాలీ శుక్రవారం గంగాధర మండలానికి చేరుకుంది ఈ కార్యక్రమంలోపాఠశాల విద్యార్థులు యువకులు గంగాధరన్ విలేజ్ నుండి గంగాధర బ్లాక్ వరకు టార్చ్ ర్యాలీ నిర్వహించారు గంగాధర సర్పంచ్ పడాల భాగ్యలక్ష్మి ్మ రాజన్న మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రూరల్ టు గ్లోబల్ అనే నినాదంతో ప్రతి గ్రామం నుంచి క్రీడాకారులను తయారు చేసే విధంగా కార్యక్రమం రూపొందించాలని ఇందులో విద్యార్థులు యువత భాగం అవ్వాలని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని మంచిదేహధారుఢ్యాన్ని రూపొందించుకోవాలని క్రీడల్లో రాణించి గ్రామానికి మండలానికి జిల్లాకి తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గాలిపల్లి శ్రీనివాస్,జిల్లా యువజన క్రీడా అధికారి శ్రీనివాస్ గౌడ్, ప్రధానోపాధ్యాయురాలు,జి అనిత కుమారి,రమేష్ మండల ఎస్ జి ఫ్ కార్యదర్శి బాబు శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్,రాజబాబు,ప్రవీణ్, సుమంత్,మంత్రి మహేందర్,గ్రామ యువకులు ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు



చొప్పదండి వార్త




# కొండగట్టుఅగ్ని ప్రమాద బాధితులకు అండగా ప్రజా ప్రభుత్వం

## హామీ ఇచ్చి బాధితులకు అండగా నిలిచాం

## సీఎం సంక్షేమ నిధి ద్వారా నష్టపరిహారం

## చెక్కులు అందించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

మల్యాల/ ప్రభాతవార్త




మల్యాల మండలం కొండగట్టు దిగువ ప్రాంతంలో నవంబర్ 29న జరిగిన అగ్ని ప్రమాదంలో బొమ్మల దుకాణాలు కాలిపోయి సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ,83 లక్షల 12 వేల చెక్కులను శుక్రవారం రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ లతో కలిసి అందజేశారు, ఈ సందర్భంగా, మంత్రి మాట్లాడుతూ, కొండగట్టు లో జరిగిన సంఘటన దురదృష్టకరమని, ఈ విషయమై ముఖ్యమంత్రి రేవంత్ దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబాలను ఆదుకొని అండగా నిలవాలని కోరగానే సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు, తాము చెప్పిందే చేస్తామని, ప్రమాదం లో నష్టపోయిన కుటుంబాలకు అండగా నిలిచేందుకు తక్షణ సహాయం అందిస్తూ, సీఎం రిలీఫ్ ఫండ్ నుండి కూడా సహాయాన్ని మంజూరు చేశామన్నారు, అంతే కాకుండా విద్యుత్ శాఖ నుండి కూడా 20 లక్షలు , ఐదు మహిళా సంఘ గ్రూపులకు 25 లక్షలు వడ్డీ లేని రుణాలు అందిస్తామని ,తమ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ప్రజా పాలన సాగిస్తుందన్నారు, ప్రజలకు ఏ ఆపద వచ్చినా తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు, కార్యక్రమంలో జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్, తహసిల్దార్ వసంత, ముత్యంపేట సర్పంచ్ దారం ఆది రెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు ఆనందరెడ్డి, శ్రీనివాస్ గౌడ్ , రామ్ లింగారెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, మల్యాల ఉపసర్పంచ్ కట్కం వినయ్ తోపాటు మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు,

# కస్తూర్బా పాఠశాలను సందర్శించిన కలెక్టర్

మల్యాల/ ప్రభాతవార్త

మల్యాల కస్తూర్బా పాఠశాలను శుక్రవారం జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సందర్శించారు, ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులను రాబోయే పరీక్షలకు అన్ని సబ్జెక్టులలో పూర్తిస్థాయిలో పట్టు సాధించాలన్నారు, ఈ సందర్భంగా టెన్త్ విద్యార్థులకు ప్రత్యకించి చేపడుతున్న బోధన, విద్యార్థులలో సామర్థం పరీక్షల సన్నద్ధతపై కలెక్టర్ తెలుసుకున్నారు,, అనంతరం, కస్తూర్బా లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనం మెనూ అమల తీరును పరిశీలించారు, కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము, మల్యాల మండల విద్యాధికారి జయసింహారావు, కస్తూర్బా ప్రత్యేక అధికారి స్రవంతి పాల్గొన్నారు,



# రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డిలను దూషిస్తే ఊరుకునేది లేదు

**-యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నవీన్**

**-చందుర్తిలో కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం**

చందుర్తి ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పై కేటీఆర్ అనుచిత వాక్యాలు చేస్తే సహించేది లేదని వేములవాడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు న్యాత నవీన్( లడ్డు) అన్నారు, కేటీఆర్ వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం చందుర్తి మండల కేంద్రంలో కేటీఆర్ దిష్టిబొమ్మను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు, ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు న్యాత నవీన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతూ బాధ్యతయుత పదవుల్లో ఉన్న నాయకులపై దిగజారుడు వ్యాఖ్యలు చేయడం కేటీఆర్‌కు తగదని మండిపడ్డారు. కేటీఆర్ రాజకీయాల్లో నిలదొక్కుకోవడానికి వ్యక్తిగత దూషణలకు దిగడం దురదృష్టకరమని, ప్రజా సమస్యలపై మాట్లాడే ధైర్యం లేకనే ఇటువంటి చౌకబారు వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు.



వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని రాహుల్ గాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు, ఇలాంటి వాక్యాలు కొనసాగితే యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర స్థాయి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతపురి బాలు రెడ్డి నాయకులు సంకోజి హరీష్, దారం బాలు రెడ్డి, పుల్లూరి రాజు, గసికంటి అశోక్, పసుల సమర్ప, సందెల శేషి కుమార్, మేదర్ జాన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# వేములవాడ మున్సిపాలిటీని హస్తగతం చేసుకునేలా సైనికుల్లా పని చేయాలి

**- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**- మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం**

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ మున్సిపాలిటీని హస్తగతం చేసుకునేలా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం వేములవాడలోని మహా లింగేశ్వర గార్డెన్స్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో రానున్న మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలకు అండగా ఉంటూ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. రానున్న ఎన్నికల్లో ఏకాభిప్రాయంతో సెలెక్ట్ అండ్ ఎలెక్ట్ పద్ధతిలో అభ్యర్థుల ఎంపిక ఉంటుందని చెప్పారు. 28 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. గతంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు అవకాశం ఇచ్చిన వేములవాడ పట్టణాన్ని అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ఒక్క అవకాశం కాంగ్రెస్ పార్టీకి ఇవ్వాలని కోరారు. గత 50 సంవత్సరాలుగా వేములవాడ పట్టణ ప్రజలు ఎదురు చూస్తున్న చిరకాల కోరిక రోడ్డు వెడల్పు పనులు శరవేగంగా సాగుతున్నాయని, గత ప్రభుత్వం రాజన్న ఆలయాన్ని అభివృద్ధి కేవలం రంగు రంగుల వీడియోల్లో మాత్రమే చేపట్టారని, ఆ నాడు కెసిఆర్ రాజన్న తంతల మీద మాట్లాడుతూ నా లగ్గం ఇక్కడే అయ్యింది ఏటా 100 కోట్లు ఇస్తానని రాజన్న భక్తులను మోసం చేశారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 150 కోట్లతో రాజన్న ఆలయాన్ని అభివృద్ధి





చేస్తున్నామని తెలిపారు. ఆనాడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రాజన్న ఆలయ అభివృద్ధి, పట్టణ అభివృద్ధి రెండు కళలా ముందుకు పోతున్నామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, వేములవాడలో ఎమ్మెల్యేగా మీ బిడ్డగా ఉన్నానని, నాకు చెయ్యి తిరిగే వారిని మున్సిపల్ ఎన్నికల్లో గెలిపించి, వేములవాడ చైర్మన్‌గా కాంగ్రెస్ అభ్యర్థిని గెలి పించి, వేములవాడ అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

కోనరావుపేట మండలం వట్టిమల్ల ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సైకిళ్ల పంపిణి చేసినట్లు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు మిర్యాలకర్ బాలాజీ తెలిపారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ మోడీ కానుక, కరీంనగర్ ఏం పి కేంద్ర హోం సహాయక మంత్రి జన్మ దినాన్ని పురస్కరించుకొని కేంద్ర సి ఎస్ ఆర్ నిధులతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఇరవై వేయిల సైకిల్లని ఇవ్వాలన్న సంకల్పంతో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సైకిళ్లను పంపిణి చేసామన్నారు. విద్యార్థులు చెడు వ్యాసనాలకు దూరంగా ఉండి, అత్యధిక ఉత్తీర్ణత సాధించి వారు ఇచ్చిన బహుమతికి విద్యార్థులు తిరిగి బహుమతి ఇవ్వాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రెండు లేక మూడు గ్రామాలకు ఒక్క జిల్లా పరిషత్ పాఠశాల ఉండటం వల్ల విద్యార్థులకు రవాణా వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల సమయానికి పాఠశాలకు చేరుకోలేక ఇబ్బందులు పడుతుందటం గమనించిన బండి సంజయ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పదోవ తరగతి చదువుతున్న విద్యార్థులకు తన సొంత డబ్బులతో పరీక్ష ఫీజు చెల్లించడం జరిగిందన్నారు. మండలంలో మూడు వందల సైకిళ్లను అందించడం తో



విద్యార్థుల కళ్ళలో ఆనందం చూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో వట్టిమల్ల జెడ్ పి పాఠశాల హెచ్ఎం తిరుపతి రావు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లక్కం లావణ్య, మండల ఏంఇఒ మురళి నాయక్, వట్టిమల్ల సర్పంచ్ గుండ వెంకటేష్, గొల్లపల్లి సర్పంచ్ ఆమని శ్రీకాంత్, ఉప సర్పంచ్ గంగారాం సంపత్, పాలక వర్గ సభ్యులు, బిజెపి బూత్ అధ్యక్షులు జెట్టి విజయ్ కుమార్, బి జె పి మండల ఉపాధ్యక్షులు ఎడ్ల సుధాకర్, చీకటి మధు, చింతల పర్శరాములు, మండల కార్యదర్శి భైరగోని సురేష్, ఉప సర్పంచ్ బండ గణేష్ గొల్లపల్లి గ్రామ పాలకవర్గ సభ్యులు, బిజెపి నాయకులు జెట్టి హనుమండ్లు, పాలకుర్తి అంజయ్య, కాసార్ల వేణు, దదే జలపతి, గుండ శ్రీకాంత్, బండ శ్రీనివాస్, వంకాయల పోషయ్య, జెట్టి అశ్వంత్, జెశ్వంత్, గుండ సాయి, జెట్టి అభినయ్, ధర్మారం బూత్ అధ్యక్షులు మల్లెవెని విజయ్, బంటు నవీన్, మల్లేశం, గట్టు గిరీష్, బిజెపి కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పిఎం ఎస్ఆర్ఐ క్రీడా పోటీలకు రుద్రంగి విద్యార్థుల ఎంపిక

రుద్రంగి ప్రభాత వార్త:

గత రెండు రోజులుగా సిరిసిల్ల పట్టణంలో జరిగిన జిల్లా స్థాయి పిఎం, ఎస్ఆర్ఐ క్రీడా పోటీలలో రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల కు చెందిన మానసా లాంగ్ జంప్ లో ప్రథమ స్థానం, థామష్ 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానం, పరమేష్ అనే విద్యార్థులు లాంగ్ జంప్ లో ద్వితీయ స్థానంలో ముగ్గురు విద్యార్థులు గెలుపొందారు. కాగా అట్టి విద్యార్థులను రాష్ట్రస్థాయి పిఎం, ఎస్ఆర్ఐ క్రీడా పోటిలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక కావడం పట్ల స్థానిక సర్పంచ్ గండి నారాయణ, ప్రభుత్వ పాఠశాల ప్రదానోపద్యాయుడు సమ్మిరెడ్డి, ఫిజికల్ డైరక్టర్ హన్మంతు ఉపాధ్యాయులు సతీష్, గడప వేణులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.



# వేములవాడ వార్త



## భీమన్న హుండీ ఆదాయం కోటి 8 లక్షలు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ బీమేశ్వర స్వామి ఆలయంలో గత 15 రోజులలో రూ.1,08,10,394ల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ రమాదేవి తెలిపారు. శుక్రవారం హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు హుండీ లెక్కింపులో పాల్గొని లెక్కించారు. నగదు రూపంలో రూ.1,08,10,394 రాగా, మిశ్రమ బంగారం 32 గ్రామాలు, మిశ్రమ వెండి 3కిలోల 100 గ్రాములు వచ్చిందని తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో కరీంనగర్ ఏసీ ఆఫీస్ రాజమౌళి, ఆలయ ఇన్‌ఛార్జి ఎఆర్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఎఆర్ సబ్ ఇన్‌స్పెక్టర్ సాయి కిరణ్ పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ కార్యనిర్వహణాధికారులు, అధికారులు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో టాస్క్‌ఫోర్స్ టీం తనిఖీలు

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని ఎరువుల దుకాణాల్లో టాస్క్‌ఫోర్స్ టీం శుక్రవారం తనిఖీలు చేసింది. డీలర్లు యూరియా, ఇతర ఎరువులను పంటకు అనుగుణంగా ఎరువులను రైతులకు ఇవ్వా లని, మండలంలో ప్రస్తుతం ఎటు వంటి యూరియా కొరత లేదని, రైతులు ఎవ్వరూ కూడా ఆందోళన చెందవద్దన్నారు. ప్రస్తుతం మండలంలో 60 టన్నుల యూరియా ఉందని, ఇంకా అవసరాల నిమిత్తం సమయానుకూలంగా సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు నానో యూరియా వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి సాయి కిరణ్, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ సతీష్ ఉన్నారు.

## వేములవాడ హంసిణి డిజి స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలోని హంసిణి డిజి స్కూల్‌లో శుక్రవారం ముందస్తుగా సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పిల్లలకు ముగ్గులపోటీలను ఏర్పాటు చేశారు. పోటీల్లో పాల్గొన్న చిన్నారులు ఎంతో ఉత్సాహంగా రంగురంగుల ముగ్గులను వేసి, మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు సంక్రాంతి పండుగ విశిష్టతను అందంగా ప్రతిబింబించారు. విద్యార్థుల సృజనాత్మకత ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంది. ముగ్గుల పోటీలో గెలుపొందిన విద్యార్థినిలకు పాఠశాల కరస్పాండెంట్ నరాల సంతోష్ బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

మంథని వార్త

# మంథని మున్సిపల్ చైర్మన్ పదవి బీసీకి కేటాయింపు ?

## -రేసులో ఒడ్నల శ్రీనివాస్, ఇనుముల సతీష్

మంథని ప్రభాతవార్త:



త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మున్సిపల్ చైర్మన్ పదవి బీసీ కి కేటాయించే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. మేజర్ గ్రామపంచాయతీ నుండి మున్సిపల్ గా మారిన తర్వాత తొలిసారి జరిగిన ఎన్నికల్లో జనరల్ మహిళలకు ఎన్నికల కమిషన్ చైర్మన్ స్థానాన్ని కేటాయించింది. ఈసారి ఆస్థానం బీసీకి దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మంథని మున్సిపాలిటీలో 13 వార్డులకు గాను 14,414 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించు కోనున్నారు. కాగా వీటిలో అధిక శాతం బీసీ ఓటర్లు ఉండటం విశేషం. అది కాక రొటేషన్ పద్ధతిలో మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని కేటాయించే అవకాశం ఉండటంతో ఈసారి బిసి కి ఆ స్థానం దక్కే అవకాశం ఉంది. అదేవిధంగా 13 కౌన్సిలర్ స్థానాలకు గాను 2 ఎస్సి 1 ఎస్టి స్థానానికి కేటాయించగా మిగిలిన స్థానాలను రిజర్వేషన్లకు అనుకూలంగా జనాభా ప్రాతిపదికన బీసీలకు, జనరల్ కు కేటాయించనున్నారు. దీని ప్రకారం మున్సిపల్ చైర్మన్ పదవి బీసీ లకు కేటాయించే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో అధికార కాంగ్రెస్ పార్టీలో చైర్మన్ పదవి కోసం ఇప్పటి నుండే ఆశావాహులు పావులు కదుపుతున్నారు. అదేవిధంగా ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుండి సైతం బీసీ అభ్యర్థులు ఎక్కువగా రంగంలో ఉండే అవకాశం కనిపిస్తుంది. అధికార కాంగ్రెస్ పార్టీ నుండి మండల కాంగ్రెస్ ప్రచార కమిటీ కన్వీనర్ మంథని మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్ తో పాటు డిసిసి అధికార ప్రతినిధి హైకోర్టు న్యాయవాది మంథని మాజీ ఉప సర్పంచ్ ఇనుముల సతీష్ చైర్మన్ స్థానాన్ని ఆశించి రంగంలో ఉండనున్నారు. దీనికోసం గాను వారు కౌన్సిలర్ గా పోటీ చేసే వార్డులను సైతం ఎంపిక చేసుకుని ప్రచారాన్ని అంతర్గతంగా ప్రారంభించారు. 11వ వార్డు నుండి ఒడ్నల శ్రీనివాస్ కౌన్సిలర్ గా పోటీ చేయనుండగా అదేవిధంగా 7 వ వార్డు నుండి ఇనుముల సతీష్ కౌన్సిలర్ గా బరిలో నిలబడనున్నారు. వీరిద్దరూ కాంగ్రెస్ పార్టీలో కీలకంగా ఉండటంతో పాటు రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుకు సన్నిహితంగా ఉన్నారు. ఒకవేళ మున్సిపల్ చైర్మన్ పదవి బిసి మహిళలకు కేటాయించిన పక్షంలో వీరి సతీమణులు రంగంలో ఉండనున్నారు దీనికోసం వారు తగిన విధంగా ఏర్పాట్లు సైతం చేసుకున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో మంత్రి శ్రీధర్ బాబుకు అత్యంత సన్నిహితంగా ఉన్న ఒడ్నాల శ్రీనివాస్ ఎలాగైనా మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని దక్కించుకోవాలని ఇప్పటినుండే తన వంతుగా అధిష్టానం వద్ద ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఏదేమైనా మంథని మున్సిపల్ స్థానం జనరల్ కాకుండా బీసీకి కేటాయిస్తే మరోసారి మంథని మున్సిపల్ పీఠంపై బీసీ బిడ్డ కొలువు తీరనున్నారు.

## క్రికెట్ క్రీడాకారులకు టీషర్టు లు పంపిణీ

మంథని ప్రభాతవార్త;



మంథని మున్సిపాలిటీ పరిధిలో శ్రీపాద కాలనీ లోని శుక్రవారం మాజీ వార్డు సభ్యులు ఆకుల కవిత శ్రీనివాస్ ఆధ్వర్యములో టీషర్టు లు పంపిణీ చేయడం జరిగింది. శ్రీపాద కాలనీ 11టీం ఆధ్వర్యములో శ్రీపాద కాలనీ మెగా టోర్నమెంట్ ఈ నెల 8వ తేదీన నిర్వాహకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా 11టీం క్రీడా కారులు 24 మంది యువకులకు జెర్సీ టీషర్టులు అందజేశారు. అదే విధంగా టోర్నమెంట్ కి అవసరం అయినటువంటి స్టేజీ, సౌండ్ సిస్టమ్ తో పాటు క్రీడాకారులకు సదుపాయాలు సమకూర్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మెన్ కొత్త శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ గుండా పాపారావు, మూల పురుషోత్తం రెడ్డి, మెడివెల్లి చిన్న, టోర్నమెంట్ ఆర్గనైజర్లు రాకేష్, రాజేష్,రవి, ధనుంజయ్, నితిన్, కళ్యాణ్, క్రీడాకారులు బన్నీ,నవీన్, జావేద్ గణేశ్,సాయి,రాకేష్,వంశీ, యశ్వంత్,రాజశేఖర్,భాస్కర్,మారుతి, మని, ఆరిఫ్ , మణికంఠ, సాయి, సేమంతుల మల్లేష్, నరేష్ లు పాల్గొన్నారు.

## సాయి ప్రగతి విద్యానికేతన్‌లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలంలోని బేగంపేటలోని సాయి ప్రగతి విద్యా నికేతన్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో తయారై వచ్చారు. పాఠశాల ఆవరణలో రంగు, రంగుల ముగ్గుల వేశారు. అదేవిధంగా సంక్రాంతి పండుగ విశిష్టతలో భాగంగా భోగి మంటలు వేసి, వాటి చుట్టూ పిల్లలు ఆడి పాడారు. చిన్నారి నర్సరీ పిల్లలకి భోగి పళ్ళ స్నానం చేయించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల మాతృ మూర్తులకు ముగ్గుల పోటీలు నిర్వహించగా ఇందులో సుమారు యాబ్బై మంది పాల్గొన్నారు. విజేతలకు ప్రథమ బహుమతి రూ.1,116లు, ద్వితీయ బహుమతి రూ.516, తృతీయ బహుమతి రూ.316లతో పాటు రెండు కన్సోలేషన్ బహుమతులు రూ.116లను ముఖ్య అతిథులగా బేగంపేట సర్పంచ్ మంథని చంటి పటేల్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్, 2డెరెక్టర్స్ శ్రీధర్, రంజిత్ రెడ్డి, ఇన్‌చార్జ్ ప్రశాంతి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులున్నారు.

## పాఠశాలలో మోడల్ ఎన్నికల నిర్వహణ

మంథని ప్రభాతవార్త;



మండలంలోని గుంజపడుగు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం మోడల్ ఎన్నికలు నిర్వహించారు.ఈ మోడల్ ఎన్నికలలో పాఠశాల హెడ్ బాయ్,హెడ్ గర్ల్,ప్రతి తరగతికి ఒక లీడర్ లను ప్రత్యక్ష ఓటింగ్ ద్వారా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నుకున్నారు.ఎన్నికల అధికారులుగా కూడా విద్యార్థులే వ్యవహరించడం,కౌంటింగ్ ప్రక్రియను సైతం విద్యార్థులు నిర్వహించారు,నిజమైన ఎన్నికలను పోలి ఉండేలా ఎన్నిక నిర్వహించడం వలన విద్యార్థులకు బాల్యం నుండే ప్రజాస్వామ్యం పట్ల గౌరవం పెరగడం,ఓటింగ్ ప్రక్రియ పట్ల అవగాహన కలగడం,నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ఈ మోడల్ ఎన్నికల నిర్వహణ ప్రధాన ఉద్దేశ్యం అని పాఠశాల హెచ్ఎం,మండల విదధికారి లక్ష్మి ్మ తెలిపారు.ఎన్నికల నిర్వహణ అనంతరం సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా గ్రామ సర్పంచ్ దండవేన సంధ్య బానేష్,ఉపసర్పంచ్ ఎలుక లక్ష్మి ్మ సదానందం లు పాల్గొని హెడ్ బాయ్ గా గెలిచిన సుశాంత్‌ను,హెడ్ గర్ల్‌గా గెలిచిన అనూజలను అభినందిం చారు. అనంతరం సర్పంచ్,ఉపసర్పంచ్ లను ఉపాధ్యాయ బృందం శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు శివలీల, సురేష్,రవి,సంగీత,భూమయ్య,కె స్వామి,రవీందర్, వి స్వామి, నరేందర్,సతీష్ రెడ్డి,విజయలక్ష్మి ్మ,సమ్మయ్య లు పాల్గొన్నారు.

## జిఎంకు ఐఎన్‌టియుసి నాయకుల సన్మానం

రామగిరి, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 3 నూతన జిఎం సుంకర మధుసూదన్‌ను ఐఎన్‌టియుసి ఆర్జీ 3, ఎపిఎ ఏరియాల ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం జిఎం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిఎంకు శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించి బోకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సెంట్రల్ నాయకులు ఎల్లంకి రామారావు, ఉయ్యాల కుమారస్వామి, మడ్డి రాజకుమార్, బిక్షనాయక్, ఫిట్ సెక్రటరీ రామిండ్ల మనోహర్, రెసిడెన్షియల్ కమిటీ మెంబర్లు బుద్దే సదానందం, బత్తుల రమేష్, సీనియర్ నాయకులు గిరవేన కొమురయ్య, సురేష్ తదితరులున్నారు.

## మంథనిలో రహదారి భద్రత అవగాహన ర్యాలీ

**మంథని ప్రభాతవార్త;** న్యాయ సేవాధికార సంస్థ పోలీసుల సమన్వయంతో శుక్రవారం మంథనిలో రహదారి భద్రత అవగాహన ర్యాలీని నిర్వహించారు. స్థానిక కోర్టు ఆవరణలో ఈ ర్యాలీని జె ఎఫ్ సి ఎం సుధారాణి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం న్యాయవాదులు, ఆటో డ్రైవర్లు విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొని ప్రధాన కూడలీ నుండి ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో రహదారి భద్రత ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో రామగిరి,ముత్తారం, మంథని పోలీస్ స్టేషన్లకు చెందిన సీఐ, ఎస్సైలు, న్యాయవాదులు, విద్యార్థులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



## కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

**మంథని ప్రభాతవార్త ;** మంథని మండలం సురయ్యపల్లి గ్రామంలో పిఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రైతులను మోసం చేస్తున్నారని విచారణ జరిపి నిర్వాహకులు బొద్దుల శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాలని అదే గ్రామానికి చెందిన రైతు దుబ్బాక ఓదెలు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రతి 40 కిలోల వడ్ల బస్తాకు 41.50 కిలోల తూకం వేసి జోకుతున్నారని, ఒక్కొక్క రైతు నుండి 50 కిలోల నుంచి 100 కిలోల వరకు వడ్లు మంచిగా లేవని తరుగు పేరిట కటింగ్ చేసి డబ్బులు రైతుల ఖాతాలో కొడుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ సంవత్సరం అతివృష్టి వలన రైతులకు పంటలు రాక పెట్టుబడి కూడా ఎల్లక అనేక ఇబ్బందులు పడుతుండగా మార్కెట్ కు వచ్చిన రైతులను పిఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు దోచుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. పిఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు బొద్దుల శ్రీనివాస్ రైతుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నాడని మార్కెట్ కు తీసుకువెళ్లి దాన్యన్ని తరుగు తీసిన ప్రకారం అమ్ముకోవాలని లేకుంటే ఇంటికి తీసుకువెళ్లాలని బెదిరిస్తున్నాడని ఆయన పేర్కొన్నారు. తన ఇష్టం వచ్చినట్లు డబ్బులు కట్ చేసి రైతులకు కొట్టిస్తున్నాడని ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సురాయ్యపల్లి పిఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రం పై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.



## డిగ్రీ కళాశాలను సందర్శించిన మల్లేపల్లి సర్పంచ్

**మంథని ప్రభాతవార్త** ;మల్లేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోగల ప్రభుత్వ డిగ్రీ కళాశాల మల్లెపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైన లక్కాకుల సత్యనారాయణ మొదటిసారిగా శుక్రవారం సందర్శించారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ చాట్ల పరిషయ్య వారిని సాదరంగా స్వాగతం పలుకుతూ శాలువాతో సత్కరించారు.కళాశాలకు అవసరమైన బాలికల హాస్టల్ వసతిని, అసంపూర్తిగా ఉన్న భవనం పూర్తి చేయడం, కళాశాల వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణంకు మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి పూర్తి చేసేలా చూడాలని విన్నవించారు. ఈ సందర్భంగా మల్లేపల్లి గ్రామ సర్పంచ్ సత్యనారాయణ మాట్లాడుతూ కళాశాలలో నెలకొన్న సమస్యలను తీర్చడానికి తమ వంతు సహాయ సహకారాలను అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లేపల్లి ఉప సర్పంచ్ ఎరుకల రాయమల్లు ,వార్డు మెంబర్ బూడిద సందీప్ , గువ్వల ప్రశాంత్ , మాజీ సర్పంచ్ ఎరుకల శశికళమధు, ముస్కుల రాజిరెడ్డి, తాళ్లపెల్లి సత్యనారాయణ ఐక్యూఎ సి కోఆర్డినేటర్ కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్. లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, ఫర్జానా, మానస, రజిత, దుర్గం కృష్ణ, శేఖర్, శ్రీధర్, సిబ్బంది శ్రీనివాస్, రాజు, దుర్గరాజు, సురేష్ పాల్గొన్నారు.



## జీఎంను ఘనంగా సన్మానించిన సమానవాణి జాగృతి అధ్యక్షుడు

**రామగిరి, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 3 జిఎంగా బాధ్యతలు స్వీకరించిన సుంకర మధుసూదన్ ను సమానవాణి జాగృతి ఆధ్వర్యంలో శుక్రవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఇజ్జగిరి సాకేత్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లోని నిరుద్యోగ సమస్యపై జీఎం దృష్టికి తీసుకువెళ్తూ, ప్రభావిత యువతకు 2నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి, ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సిందిగా కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సమానవాణి జాగృతి సెక్రటరీ సాయి వరుణ్ మట్ట వెంకటేష్ పాటు సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలి

ధర్మపురి ఎస్సై మహేష్

ధర్మపురి, ప్రభాతవార్త

.ప్రతి ఒక్క క్రీడాకారుడు గెలుపోటములతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తిని కలిగి ఉండాలని ధర్మపురి ఎస్సై మహేష్ అన్నారు. ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మండల స్థాయి ధర్మపురి ప్రీమియర్ లీగ్స్ క్రికెట్ టోర్నీని శుక్రవారం ఆయన ప్రారంభించారు.టోర్నీ నిర్వాహకులు గొల్ల మల్లేష్,భోగ మహేష్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇట్టి టోర్నీలో 8 జట్లు పాల్గొనగా, ఒక్కో జట్టుకు ఒక్కొక్కరు స్పాన్సర్ చేశారు.సుమారు వారం రోజులపాటు నిర్వహించనున్న ఈ టోర్నీలో విజేతలకు నగదు బహుమతితో పాటు మెమొంటోలు అందజేయడం జరుగుతుందని టోర్నీ నిర్వాహకులు



తెలిపారు. క్రీడాకారులు ఆటలో ఎలాంటి గొడవలకు అవకాశం ఇవ్వకూడదని ఎస్సై సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు సంగనబట్ల దినేష్ ,జక్కు రవీందర్,వేముల రాజేష్,చిలివేరి శ్యామ్, ఉప్పుల రాకేష్,తరాళ్ళ కార్తీక్,అప్పం తిరుపతి, బెజ్జారపు లవన్, నేదురూరి శ్రీధర్, బొల్లారపు పోషన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతులతో కలిసి వరి నాట్లు వేసిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్

ధర్మపురి, ప్రభాతవార్త



జగిత్యాల జిల్లాకు నూతనంగా అలాటైనా ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిని శుక్రవారం బూరుగుపల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామంలో మహిళా కూలీలతో కలిసి వరి నాటు వేశారు. శిక్షణలో భాగంగా ధర్మపురి మండలంలోని బూరుగుపల్లె గ్రామాన్ని స్థానిక అధికారులతో కలిసి ఆమె సందర్శించారు. గ్రామంలో వరి నాట్లు వేస్తున్న మహిళా కూలీలను చూసి వారితో మాట్లాడి, వారి జీవనోపాధి గురించి అడిగి తెలుసుకున్నారు. కాసేపు వారితో కలిసి వరి నాటు వేసిన అనంతరం వారికి పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె వెంట తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ భాస్కరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు మాక్ పోలింగ్

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికల సరళి అర్థమయ్యేందుకు మాక్ పోలింగ్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ బాయ్, హెడ్ గర్ల్ ను ఎన్నుకున్నారు. ఎన్నికల్లో బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సులు, నామినేషన్ పత్రాలు, ఓటర్ సరళిని విద్యార్థులు ప్రత్యక్షంగా గమనించారు. విద్యార్థులు వరుస క్రమంలో నిలబడి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. హెడ్ బాయిగా బొమ్మన మహేష్, హెడ్ గర్ల్ గా కాటం శర్వాణి గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లలిత, ఉపాధ్యాయులు లచ్చయ్య, శంకరయ్య, శ్రవణ్ కుమార్, మాధవి, జ్యోతి, లక్ష్మణ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ

**పెగడపల్లి, ప్రభాతవార్త:**మండలంలోని బతికే పెల్లి, కీచులాటపల్లి గ్రామంలో ఇందిరమ్మ చీరలను గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం పంపిణీ చేశారు. బతకపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ సర్పంచ్ ముంజ మహేశ్వరి మధుకర్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళా సంఘాల్లో లేని ప్రతి మహిళతో సహా 18 ఏళ్లు నిండిన అర్హులైన మహిళలందరికీ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కీచులాటపల్లి గ్రామ సర్పంచ్ రాచకొండ ఆనంద్, బత్కేపల్లి ఉప సర్పంచ్ కస్తూరి పద్మ మల్లేశం, ఏఎంసి డైరెక్టర్ బాలుసాని శ్రీనివాస్ గౌడ్,వార్డు సభ్యులు బాలుసాని శ్రీనివాస్ గౌడ్, ఎలగొండ మోహన్, బాలుసాని అనిల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దెల సుధీర్, బత్తిని చంద్రశేఖర్ గౌడ్, పరిష రాములు, పంచాయతీ కార్యదర్శి నిఖిల్ రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు పంపిణీ

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని ఆరవెల్లి మండల పరిషత్ పాఠశాలలో శుక్రవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి ఆరవెల్లి సర్పంచ్ ఉప్పు లంచ భవాని లక్ష్మణ్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్టా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థిని

గొల్లపల్లి, ప్రభాతవార్త :




ఎడుక్వెస్ట్ ఒలింపియాడ్ లో సీనియర్ విభాగంలో జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన గొల్లపల్లి మోడల్ స్కూల్ 9 వ తరగతి విద్యార్థిని సిరికొండ రితిక. ఎల్టా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టెడ్ టాక్ అండ్ ఎడ్యుక్వెస్ట్ ఒలింపియాడ్ జిల్లా స్థాయి పోటీలు నిర్వహించగా రాష్ట్రస్థాయికి ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థిని రితికను డిఇఓ రాము సన్మానించారు. విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యేలా కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు సుంకరి రవి, ఉపాధ్యాయులను డిఈఓ అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రవి మాట్లాడుతూ విద్యార్థులకు ఆంగ్ల భాష పెంపొందించడం కోసం ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తద్వారా విద్యార్థులలో కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చెందుతూ రాష్ట్రస్థాయిలో విద్యార్థులు తమ ప్రతిభ చాటుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయికి ఎంపికైన గురుకుల విద్యార్థి

**గొల్లపల్లి, ప్రభాతవార్త :** గొల్లపెల్లి (మగ్గిడి) ఎం జె పి గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థి వెల్కటూర్ విగ్నేష్ పరుగు పందెంలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీలు ఈ నెల 4 వ తేదీన మెట్పల్లిలో జరిగాయి. అండర్ 12 400 మీటర్ల పరుగు పందెంలో గొల్లపల్లి (మగ్గిడి) ఎంజెపి గురుకుల పాఠశాల విద్యార్థి విఘ్నేష్ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లితండ్రులు శేఖల్ల మాజీ సర్పంచ్ వెల్కటూర్ మమత రమేష్ లను,గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ రమేష్, వ్యాయామ ఉపాధ్యాయులు ఈ సంతోష్, డి కల్పన లను పలువురు అభినందించారు.



# ధర్మపురి వార్త

## చలి తీవ్రత వల్ల మామిడి పూత ఆలస్యం

### -డివిజనల్ ఉద్యాన అధికారి అర్చన

గొల్లపల్లి, ప్రభాతవార్త :



చలి తీవ్రత వల్ల మామిడి తోటల లో పూత ఆలస్యమైందని ఇప్పటివరకు కేవలం 20 శాతం మాత్రమే పూత వచ్చిందని ఉద్యానవనాధికారి అర్చన అన్నారు. మండలంలోని రాఘవపట్నంలో మోహన్ రెడ్డికి చెందిన మామిడి తోటను శుక్రవారం పరిశీలించారు. తీవ్రమైన చలి ప్రభావం వల్ల మామిడి పూత ఆలస్యమైందని పూత దశ మూడు రకాలుగా ఉంటుందని అందులో పచ్చి పూత దశ, తెల్ల పూత దశ, జొన్నరవ్వంత దశ లు ఉన్నాయని పచ్చిపూత దశలో మాత్రమే పురుగుల మందులు పిచికారి చేసుకోవాలని దాని పుట వచ్చే అవకాశం ఉంటుందని సూచించారు. తెల్ల పూత దశలో ఉన్న మామిడి తోటలకు ఎటువంటి పురుగు మందులను పిచికారి చేయవద్దని పరాగసంపర్కం కీటకాలు నాశనమై పూతరాలిపోవడం జరుగుతుందన్నారు. మామిడి రైతులు సూచనలు పాటించి అధిక దిగుబడి పొందాలని సూచించారు. అలాగే ఆయిల్ ఫామ్ పంట సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారి వంశీకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకున్ని పరామర్శించిన మంత్రి అడ్లూరి

గొల్లపల్లి, ప్రభాతవార్త :




మండలంలోని వెనుగుమట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏల్లాల రామ్మోహన్ రెడ్డి ని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.మోహన్ రెడ్డి తల్లి ఎల్లాల సరోజన ఇటీవల మృతిచెందగా విషయం తెలుసుకున్న మంత్రి అడ్లూరి వెనుగుమట్లలో నీ వారి స్వగ్రహం లో శుక్రవారం ఆవిడ చిత్రపటానికి పూలమాల వేసి పూలు చల్లి నివాళుల ర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, వెనుగుమట్ల, లోత్తునుర్ సర్పంచ్ లు నక్క స్రవంతి జమలాకర్,ఆకుల సుమన్ గౌడ్, నాయకులు రాజేశ్వరరావు,ఎల్లాల లింగారెడ్డి, చెవులమద్ది గంగాధర్ లు ఉన్నారు

## మాజీ జెడ్పిటిసి బాదినేని రాజేందర్‌ను పరామర్శించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

బుగ్గారం ప్రభాతవార్త:

బుగ్గారం మండలం గోపులపూర్ గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ బాదినేని రాజేందర్ తండ్రి బాదినేని రాజమల్లు ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాజేందర్ సొంత గ్రామం అయిన గోపులాపూర్ గ్రామం వచ్చి పరామర్శించి. రాజమల్లు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మంత్రి వెంట వేముల సుభాష్, మండల ఉపాధ్యక్షులు నగునూరి నర్సా గౌడ్ కార్యకర్తలు తదితరులు లు ఉన్నారు.



# న్యాయవ్యవస్థను ప్రజలకు మరింత వేగవంతంగా అందించాలి

■ కోర్టులు-పోలీస్ సమన్వయం తో పనిచేయాలి

■జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





న్యాయవ్యవస్థను ప్రజలకు మరింత సులభంగా, వేగవంతంగా మరియు పారదర్శకంగా అందించాలంటే కోర్టులు మరియు పోలీస్ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి రత్న పద్మావతి అన్నారు. ఈ దిశగా జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా కోర్టు కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ కోర్టులకు చెందిన న్యాయమూర్తులు, పోలీస్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు, కోర్టు అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో ముఖ్యంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులు, వాటి పురోగతి, దర్యాప్తు నాణ్యత, చార్జ్‌షీట్‌లను సకాలంలో దాఖలు చేయడం, సమన్ల అమలు, నాన్ బెయిలబుల్ వారెంట్‌ల (ఎన్ బి డబ్ల్యు) అమలు, సాక్షుల హాజరు, ఫోరెన్సిక్ నివేదికలు వంటి కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. కేసుల విచారణలో అనవసరమైన ఆలస్యం జరగకుండా పోలీస్ అధికారులు మరియు ప్రాసిక్యూషన్ విభాగం మరింత సమన్వయంతో పనిచేయాలని జిల్లా జడ్జి గారు సూచించారు. కోర్టు ఆదేశాలను కచ్చితంగా అమలు చేయడం, నోటీసులు మరియు సమన్లను వేగవంతంగా అందించడం, కేసు డైరీలు మరియు రికార్డులను సక్రమంగా నిర్వహించడం ద్వారా న్యాయ ప్రక్రియ మరింత సమర్థవంతంగా మారుతుందని ఆమె తెలిపారు. అలాగే పోలీస్ అధికారులు, బార్ అసోసియేషన్, కోర్టు సిబ్బంది సమిష్టిగా కృషి చేసి, కేసుల్లో ఉన్న కక్షిదారులను స్వయంగా కలసి రాజీ మార్గమే రాజమార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం సాధ్యమవుతుందని అవగాహన కల్పించిన ఫలితంగా మొత్తం 1051 కేసులు పరిష్కారమయ్యాయని తెలిపారు. కేసుల పరిష్కారంలో చక్కటి సేవలందించిన న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్, పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గారు అభినందిస్తూ ప్రశంసా పత్రాలు అందజేశారు. రానున్న రోజుల్లోనూ ఇదే స్ఫూర్తితో పనిచేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అదనపు జిల్లా జడ్జి శ్రీ నారాయణ , సెక్రటరీ లీగల్ సెల్ జగిత్యాల శ్రీ వెంకట మల్లిక్ సుబ్రమణ్య శర్మ గారు, సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్ రావు గారు, మేజిస్ట్రేట్ లు, శ్రీనిజ కొహిర్కార్, అరుణ్ కుమార్, పావని, నికిషా మరియు డీఎస్పీలు రఘు చందర్, రాములు, బార్ కౌన్సిల్ జగిత్యాల అధ్యక్షులు, అలాగే జగిత్యాల జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హైకోర్టుకు చేరిన మంథని నియోజకవర్గ రియల్ ఎస్టేట్ లక్కీ లాటరీ డ్రా ల వ్యవహారం

■విచారణ జరిపిన న్యాయమూర్తి

■చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖకు ఆదేశాలు జారీ చేసిన వైనం

మంథని ప్రభాతవార్త;




మంథని నియోజకవర్గంలోని భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాలో గత కొద్దీ రోజులుగా రియల్ ఎస్టేట్ పేరిట భవనాలు, ప్లాట్లను లక్కీ లాటరీ ఖిడ్రాఖిల పేరిట పెద్ద ఎత్తున కూపన్లు విక్రయిస్తూ, ప్రభుత్వం అనుమతి లేకుండా ప్రజలను మోసం చేస్తున్న విషయం శుక్రవారం రాష్ట్ర హైకోర్టులో విచారణ జరిగింది. వివరాల్లోకి వెళితే మంథని నియోజకవర్గం పరిధిలోని మంథని, మహాదేవ్ పూర్ సర్కిల్ పోలీస్ పరిధిలో గల కాళేశ్వరం గ్రామాల్లో రియల్ ఎస్టేట్ పేరిట ప్లాట్ల అమ్మకాల కోసం ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి లేకుండా లక్కీ లాటరీలు, లక్కీ డ్రా ల పేరిట కూపన్ల అమ్మకాల పేరిట ప్రజలను మోసం చేస్తూ 1978 నిబంధనలు ఉల్లంఘిస్తూ లక్కీ డ్రా లాటరీ మనీసర్క్యులేషన్ స్కీమ్ నిర్వహిస్తున్నారనీ. కాగా అట్టి డ్రా 2026 జనవరి 15 సంక్రాంతి పండుగ రోజున జరుగుతుందని ప్రచారాలు చేస్తున్న విషయంలో త్వరిత గతిన విచారణ జరిపి భాద్యుల పై, ఇతర ఏజెంట్ల పై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ పలువురు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో హైకోర్టులో కేసు వేశారు. దీనికి సంబంధించిన పూర్తి ఆధారాలతో మంథని కి చెందిన హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేయగా శుక్రవారం విచారణ జరిపిన హైకోర్టు లక్కీ లాటరీ డ్రా ల పై చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ కు ఆదేశాలు జారీ చేశారు.

# ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా వార్త పత్రికలు

- వార్త 2026 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

వేములవాడ, ప్రభాతవార్త:



వార్త పత్రికలు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా పని చేస్తాయని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. వార్త 2026 సంవత్సరం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే తన కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వార్త పత్రిక అందిస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడారు. వార్త పత్రిక ప్రారంభమైనప్పటి నుంచి అనేక అవినీతి, అక్రమాలను వెలికి తీసిందన్నారు. ప్రజాస్వామ్యంలో పారదర్శకత, జవాబుదారితనం పెరిగి సమర్థవంతమైన పరిపాలన అందజేయడానికి పత్రికలు తోడ్పడుతాయన్నారు. సమాజంలో జరుగుతున్న సంఘటనలు, పరిణామాల సమగ్ర సమాచారాన్ని ప్రజలకు పత్రికలే అందజేస్తాయన్నారు. వినోదాన్ని కలిగిస్తూ సామాజిక ఒత్తిడిని తగ్గించడం పత్రికల సామాజిక బాధ్యతగానే పరిగణించాలన్నారు. పత్రికలకు స్వేచ్ఛ ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వార్త బ్యూరో లక్ష్మణ్, వేములవాడ ఆర్‌సి ఇన్‌ఛార్జి రేగుల రాంప్రసాద్, కొనరావుపేట రూరల్ రిపోర్టర్ శ్రీనివాస్, టౌన్ రాజు, చందుర్తి బుర్ర శ్రీనివాస్ గౌడ్, రుద్రంగి పరుశ రాము, తంగళ్ళపల్లి ఆంజనేయులు, ఇల్లంతకుంట దేవేందర్, గంబీరావుపేట రవీందర్, సిరిసిల్ల టౌన్ హరికృష్ణ, వేములవాడ రూరల్ శ్రీనివాస్, టౌన్ కొక్కుల శ్రీనివాస్, అర్బన్ బోగ మధు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంతో నెరవేరుతున్న పేదల సొంతింటి కల

◗అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

◗పట్టణంలో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు

◗పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వంతో పేదల సొంతింటి కల నెరవేరుతుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. శుక్రవారం పెద్దపల్లి పట్టణంలోని 13, 14, 32, 33 వార్డుల్లో అర్హులైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నూతన నిర్మాణాలకు ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ, శంకుస్థాపనలు చేసి వారికి ప్రొసీడిరగ్ పత్రాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదల సొంతింటి కళ నెరవేరుతుందని అలాగే అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో చాలా మేరకు సొంతిల్లు లేని పేద ప్రజలు ఉన్నారని వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి వారిని సొంతింటి వారిని చేయడం జరుగుతుందని గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పేరిట పేదలను మోసం చేసిందని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ పేదలకు ఒక్క ఇళ్లు కూడా అందించలేదని, కానీ ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం అని నిరుపేదలకు కాంగ్రెస్ సర్కార్ అండగా ఉంటుందని తెలిపారు. పెద్దపల్లి పట్టణంలో శరవేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, పెద్దపల్లి పట్టణం సుందరంగా మారుతుందని, గతంలో నిర్వీర్యం అయిన అభివృద్ధి పనులు కాంగ్రెస్ హయంలో సుందరంగా మారుతుందని గుర్తు చేశారు. గత ప్రభుత్వం పెద్దపల్లి పట్టణాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతన బస్సు డిపో, బైపాస్ రోడ్డు, 50 పడకల నుండి 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ, నూతన కోర్టు భవనం లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో చేయడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రానికి వచ్చే అన్ని రహదారులను అభివృద్ధి పరుస్తూ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులో అనేక రకాల అభివృద్ధి పనులు చేసుకోవడం జరుగుతుందని వాటిని ప్రజలందరూ గమనిస్తున్నారని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పెద్దపల్లి పట్టణం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, ఎఈ, మున్సిపల్ అధికారులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలు నాశనం చేసుకోవద్దు

❖డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు కృషిచేయాలి ❖పెద్దపల్లి డిసిపి బి.రాంరెడ్డి

రామగిరి, ప్రభాతవార్త:

విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని, అలాగేవిద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యలను చేరుకోవాలని పెద్దపల్లి డిసిపి బి.రాంరెడ్డి సూచించారు. శుక్రవారం కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్ పోలీస్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద గంజాయి మత్తుపదార్థాల నియంత్రణ, సైబర్ క్రైమ్స్, ట్రాఫిక్ రూల్స్, రోడ్డు సేఫ్టీపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలతో విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే విద్యార్థులు ఉన్నత లక్ష్యలను ఎంచుకొని లక్ష సాధన దిశగా అడుగులు వేయాలని, విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, మత్తు పదార్థాలైన గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తీసుకుంటే భవిష్యత్తు అంధకారం అవుతుందని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత లక్ష్యలకు చేరుకుని తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా వుండాలని వీటి వినియోగం వలన తమ జీవితాలను అంధకారం చేసుకోవడంతో పాటు, ఆరోగ్య, ఆర్థికపరంగా చాలా నష్టపోతారని, ముఖ్యంగా మీ కోసం జీవించే తల్లిదండ్రుల సంతోషాన్ని దూరం చేస్తారని, మీ గ్రామాలలో, మీ చుట్టూ ప్రక్కల ప్రాంతం లో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగిస్తున్న, విక్రయిస్తున్న తక్షణమే స్థానిక పోలీసులకు, నార్కోటిక్ విభాగం 1908 నంబర్ కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యం వుంచబడుతుందని డీసీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని టూ టౌన్ సీఐ నక్క ప్రసాదరావు స్థానిక సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కాశీమల్ల సుధాకర్, మాజీ సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, ఎస్సై కొట్టే ప్రసాద్, బంజారా ప్రవచనకర్త ఎస్‌పి.నాయక్, ఏఎస్ఐ బాలాజీ నాయక్, సిబ్బంది జంగిలి రమేష్, దాసి సతీష్, శ్రీనివాస్, ఎండి.పసియోద్దీన్ తదితరులున్నారు.



# ఈ నెల 10 నుంచి 16 వరకు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఈ నెల 10 నుంచి 16 వరకు అన్ని పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ప్రకటించమని జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ,ప్రైవేటుపాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, కరస్పాండెంట్ లకు తెలియచేయునది సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జనవరి10వ తేదీ నుంచి16 వరకు ప్రభుత్వము అన్ని పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. ప్రభుత్వము ప్రకటించిన విధంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు విధిగా సెలవులు ప్రకటించాలని, ఏదేని పాఠశాలలు నడిపిస్తున్నట్లు తమ దృష్టికి సమాచారం వచ్చినట్లయితే సెలవుల్లో ఉపాధ్యాయులను పాఠశాలలకు రమ్మని ఒత్తిడి చేసినట్లయితే ఆ పాఠశాలల యజమాన్యములపైన కఠిన చర్యలు తీసుకుంటామని, పాఠశాలలకు సంబంధించిన వివరములను ఉన్నతాధికారులకు సిఫారసు చేయవలసి వస్తుందని జిల్లా విద్యాశాఖాధికారి జి.శారద ఆ ప్రకటనలో తెలిపారు.

# రాష్ట్ర కరాటేకు కొత్త ఊపిరి

జనరల్ సెక్రటరీగా మల్యాల రామస్వామి ఏకగ్రీవ ఎన్నిక

అభినందన సభలో కరాటే మాస్టర్లకు ఘన సన్మానం.

గోదావరిఖని ప్రభాత వార్త:



తెలంగాణలో కరాటే క్రీడ అభివృద్ధికి మరో కీలక అడుగు పడింది. తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశం విజయవంతంగా ముగిసింది. ఈ సమావేశంలో మల్యాల రామస్వామిని రాష్ట్ర జనరల్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కరాటే వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి.సమావేశానికి తెలంగాణలోని ముప్పై మూడు జిల్లాల నుంచి ప్రెసిడెంట్లు, సెక్రటరీలు హాజరయ్యారు. వీరితో పాటు సుమారు నూట ఇరవై మంది కరాటే మాస్టర్లు పాల్గొని, కరాటే క్రీడ భవిష్యత్తుపై విస్తృతంగా చర్చించారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కరాటేను విస్తరించాలనే లక్ష ్యంతో కార్యాచరణపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకున్నారు.ఈ సమావేశానికి కరాటే అసోసియేషన్ అధ్యక్షుడు, స్పోర్ట్స్ అథారిటీ పరిశీలకుడు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమానికి ప్రాధాన్యత చేకూర్చారు. కరాటే క్రీడను యువతకు మరింత చేరువ చేయాలని, శిక్షణా ప్రమాణాలు పెంచాలని వారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లాకు చెందిన కరాటే మాస్టర్లు ముండయ్య, సదానందం, సమ్మయ్య, సతీష్, వెంకటేష్, మొగిలి, రమేష్, చిరంజీవి, రామ్ లక్ష ్మణ్, శశి, రామ్ చరణ్‌లను ప్రత్యేకంగా శాలువాలతో సన్మానించారు. కరాటే అభివృద్ధికి వారు అందిస్తున్న సేవలను సభ కొనియాడింది.కొత్త నాయకత్వంతో తెలంగాణలో కరాటే క్రీడ మరింత బలోపేతం అవుతుందని క్రీడా వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. యువతను క్రీడల వైపు మళ్లించి, రాష్ట్రానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే లక్ష ్యంగా అసోసియేషన్ ముందుకు సాగనుంది.

# రోడ్డు ప్రమాదాల నివారణ పై విద్యార్థులకు అవగాహన

రామగిరి, ప్రభాతవార్త:

మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో రోడ్ సేఫ్టీపై మెగా సంస్థ శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించింది. జాతీయ రోడ్ సేఫ్టీ మాసాన్ని పురస్కరించుకొని మెగా ఇంజనీరింగ్ ఇండియా లిమిటెడ్ నిర్వహించిన అవగాహన సదస్సులో రోడ్ సేఫ్టీ నిపుణులు ఈసరి సూర్యప్రకాశ్ రెడ్డి హజరై ప్రజెంటేషన్ ఇచ్చారు. రోడ్ ప్రమాదాలకు కారణాలు, దీని వల్ల జరిగే అనర్థాలు, తీసుకోవాల్సిన చర్యలు, ట్రాఫిక్ నిబంధనలు, ఆర్థిక నష్టం, కుటుంబాలు ఇబ్బంది పడడం లాంటివి ఫిగర్స్ తో సహ విద్యార్థులకు స్పష్టంగా వివరించారు. ప్రపంచంలోనే రోడ్డు ప్రమాదాల్లో భారతదేశం మొదటి స్థానంలో ఉందని విద్యార్థులకు కనువిప్పు కలిగించారు. ఇటీవలనే కళాశాలలో చదువుతున్న మెకానికల్ ఫైనలియర్ విద్యార్థి విఘ్నేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధకరమని వాపోయారు. అనంతరం విద్యార్థులతో రోడ్ సేఫ్టీపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో రెసిడెన్స్ ఇంజనీర్ కోటేశ్వర్ రావు , మెటిరియల్ ఇంజనీర్ టి వెంకటేశ్వర్లు, సీనియర్ ఇంజనీర్ భీమ్లేష్, సేఫ్టీ ఇంజనీర్ బ్రహ్ ప్రేమానంద్, ప్రాజెక్టు ఇంజనీర్ రత్తయ్య, వినేశ్, శ్రీనివాస్, అశోక్, దీపక్, చౌరేషియా, సతీష్, భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి విద్యాసంస్థల్లో ముందస్తు సంక్రాంతి సందడి

భోగి పళ్లు, ముగ్గుల పోటీలతో ఉత్సవ వాతావరణం

విద్యార్థుల రంగవల్లికలతో కళకళలాడిన పాఠశాల





**గోదావరిఖని, ప్రభాతవార్త:** అడ్డగుంటపల్లి కృష్ణవేణి పాఠశాలలో ముందస్తుగా సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో భోగి పళ్లు పోయడం, ముగ్గుల పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ఆవరణ అంతా పండుగ వాతావరణంతో కళకళలాడింది.ఈ వేడుకలకు పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు చిన్నారులకు భోగి పళ్లు పోసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు వేసిన రంగురంగుల ముగ్గులను పరిశీలించి, ఉత్తమంగా రూపొందించిన రంగవల్లికలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇంటికి అందం ఇంటి ముందున్న ముగ్గుతోనే వస్తుందని తెలిపారు. సంప్రదాయ పండుగలను పిల్లలకు పరిచయం చేయడం ద్వారా సంస్కృతి విలువలు అలవడతాయని పేర్కొన్నారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్ రెడ్డి కలిసి భోగి మంటలను వెలిగించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి ఆటపాటలతో సంక్రాంతి ఆనందాన్ని పంచుకున్నారు.పిల్లలకు పండుగ వాతావరణాన్ని సృష్టించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. సంప్రదాయాలకు అద్దం పట్టేలా నిర్వహించిన ఈ వేడుకలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపాయి.

# విద్య, నైపుణ్యాల ద్వారా బాలికల సాధికారతకు నాంది

కిట్ల పంపిణీతో కార్యక్రమానికి శ్రీకారం

రామగుండం ఎన్టీపీసీ ఈడీసీ హాల్‌లో జీఈఎం 2025

గోదావరిఖని ,ప్రభాతవార్త;



శీతాకాల శిక్షణ ప్రారంభోత్సవం ఉత్సాహంగా జరిగింది. సమీప ప్రాంతాల బాలికలను విద్య, నైపుణ్యాభివృద్ధి, ఆత్మవిశ్వాసంతో ముందుకు నడిపించే లక్ష ్యంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అధికారికంగా శ్రీకారం చుట్టారు.డీఎంఎస్ అధ్యక్షురాలు రాఖీ సమంత కార్యక్రమాన్ని ప్రారంభించి పాల్గొన్న విద్యార్థినులకు జీఈఎం కిట్లను అందజేశారు. ఈ కిట్ల పంపిణీ బాలికల సమగ్ర అభివృద్ధికి ఎన్టీపీసీ తీసుకుంటున్న కట్టుబాటును ప్రతిబింబించిందని నిర్వాహకులు తెలిపారు. చదువుతో పాటు జీవన నైపుణ్యాలు అలవర్చుకోవడం ద్వారా తమ లక్ష్యాలను ధైర్యంగా చేరుకోవాలని ఆమె బాలికలకు సూచించారు.జీఈఎం కిట్లు అందుకున్న విద్యార్థినులు ఉత్సాహంతో ఉల్లాసంగా పాల్గొన్నారు. నెలరోజుల పాటు కొనసాగే ఈ శిక్షణ కార్యక్రమానికి ఇది సానుకూల ఆరంభంగా నిలిచింది. జీఈఎం 2025 ముఖ్య ఉద్దేశాలను ఈ సందర్భంగా వివరించారు. అభ్యాసం, అవగాహన, విలువాధారిత విద్య ద్వారా బాలికలను సాధికారత వైపు నడిపించడమే లక్ష ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జీఈఎం కార్యక్రమానికి సంబంధించిన అధికారులు, సభ్యులు పాల్గొని విద్యార్థినులను ప్రోత్సహించారు. శిక్షణ కాలంలో ప్రతి ఒక్కరూ అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.జీఈఎం వంటి కార్యక్రమాల ద్వారా మహిళా సాధికారత, సమాజాభివృద్ధికి ఎన్టీపీసీ రామగుండం నిరంతరం కృషి చేస్తోందని నిర్వాహకులు తెలిపారు. ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ ప్రారంభోత్సవంతో జీఈఎం 2025 శీతాకాల శిక్షణ కార్యక్రమం

# ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలి

తల్లిదండ్రులు హెల్మెట్ ధరించేలా చేయడం పిల్లల బాధ్యత

ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్

రోడ్డు భద్రతా మాసోత్సవాలపై అవగాహన కార్యక్రమం



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పెద్దపల్లి, రంగంపల్లి లోని మహాత్మా జ్యోతిబాఫూలే బాలికల రెసిడెన్షియల్ స్కూల్ లో రోడ్ భద్రతపై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ...ప్రతి విద్యార్థికి ప్రథమ చికిత్సపై అవగాహన ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల్లో గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత వివరించారు. ప్రతి విద్యార్థి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలన్నారు. తల్లిదండ్రులు హెల్మెట్ ధరించేలా చేయడం పిల్లల బాధ్యత అని గుర్తుచేశారు. రోడ్డు భద్రతా నియమాల ప్రాధాన్యతను వివరించారు. వాహనం నడిపేటప్పుడు మ్యొబైల్ ఫోన్ మాట్లాడకూడదని, అధిక వేగంతో వాహనం నడపకూడదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడవడం ప్రాణాలకు ప్రమాదకరమని హెచ్చరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ నిబంధనలు క్రమంగా పాటిస్తూ గమ్యాన్ని చేరుకోవాలని తెలిపారు. బీసీ వెల్ఫేర్ శాఖ నుండి రెసిడెన్షియల్ స్కూల్లో చదివే విద్యార్థులకు తమ తల్లిదండ్రులు తప్పనిసరిగా ట్రాఫిక్ నియమనిబంధనలు పాటిస్తూ, హెల్మెట్ వాడుతామని, సీట్ బెల్ట్ పెట్టుకుంటామని, వాహన సంబంధిత అన్ని పత్రాలు సరిగా ఉంచుకునేలా తల్లితండ్రులకు అవగాహన కల్పించి వారి వద్ద నుండి ట్రాఫిక్ రూల్స్ తప్పనిసరిగా పాటిస్తాం అని అండర్ టేకింగ్ పత్రం తీసుకురావాలని విద్యార్థులకు పత్రాలు అందజేయడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్ఐ సహదేవ్ సింగ్, ప్రిన్సిపాల్ మణిదీప్తి తదితరులున్నారు.

# ఆపదలో ఆదుకున్న వారే నిజమైన హెల్పింగ్ హాండ్స్

పెద్దపల్లి డిసిపి రాంరెడ్డి



**రామగిరి, ప్రభాతవార్త:** ఆపదలో ఆదుకున్న చేతులే నిజమైన హెల్పింగ్ హాండ్స్ అని పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి అన్నారు. కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన కొంతం అనిత కుమారుడు కొంతం చందు కి రోడ్డు ప్రమాదంలో తలకి తీవ్రమైన గాయం కావడంతో శస్త్ర చికిత్స కోసం సిటీ న్యూరో హాస్పిటల్‌లో వైద్యం కోసం చేర్పించగా, వైద్యం కోసం సుమారు 10 లక్షలు ఖర్చు అవుతుండగా, నిస్సహాయ స్థితిలో నిరుపేద కుటుంబానికి చెందిన వారు హెల్పింగ్ హ్యాండ్స్ సాయం కోరగా, మనిషికి మనిషి సాయంగా మానవత్వాన్ని బ్రతికించండి అంటూ... హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యుల కలిసి జమ చేసిన రూపాయలు 1,20,200 కమాన్ పూర్ ఎస్ఐ కొట్టే ప్రసాద్ ఆధ్వర్యంలో డీసీపీ రామ్ రెడ్డి, ఏసిపి మడత రమేష్, సీఐ నక్క ప్రసాదరావు చేతుల మీదుగా బాధితుడి తల్లి అనితకి అందించడం జరిగింది. మునుముందు కూడా హెల్పింగ్ హ్యాండ్స్ అందరి సహకారం ఇలానే ఉండాలని కోరారు. కొంతం అనిత మాట్లాడుతూ తన కుమారుడి ప్రాణాలను కాపాడిన ప్రతీ చేయికి రుణపడి ఉంటానని తమ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షలు నారగోని సతీష్, మల్యాల విజయ్, సముద్రాల వేణుగోపాల చార్యులు, మహమ్మద్ జావీద్, నగునూరి నర్సయ్య, మహమ్మద్ అఫ్సర్, కాస రవి, పెద్దపల్లి కుమార్, గర్రెపెల్లి వెంకన్న, బండి సంతోష్, నల్లెల్లి ఈశ్వర్, ఎండి తాజ్, ఈరగోని సాయి పాల్గొన్నారు.

## జాతీయస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు కోరుట్ల విద్యార్థిని ఎంపిక

కోరుట్ల, ప్రభాతవార్త :



గత మూడు రోజులుగా కామారెడ్డి జిల్లాలోని విద్యా నికేతన్ పాఠశాలలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో కోరుట్ల పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కోరుట్ల విద్యార్థిని సిరిమల్ల హిమాని గైడ్ టీచర్ చంద నాగరాజు సహకారంతో నదుల పునరుజ్జీవనం కోసం రూపొందించిన మేనేజ్డ్ అక్వ్యాఫెర్ రిఛార్జ్ ప్రాజెక్టు ఇన్ స్పైర్ విభాగంలో ప్రదర్శనిచ్చింది. ఈ ప్రదర్శనలో భాగంగా హిమాని జాతీయ వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికయ్యింది ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి, ఎమ్మెల్యే కాటిపెల్లి వెంకట రమణారెడ్డి, విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు. జాతీయస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైన సిరిమల్ల హిమాని, గైడ్ టీచర్ చంద నాగరాజులను జిల్లా విద్యాశాఖాధికారి రాము, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్, బాజోజి శ్రీనివాస్, మండల విద్యాధికారి నరేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వడ్లకొండ గంగాధర్, ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## బంపర్ లక్కీడ్రా పేరుతో మోసం

గంగాధర,ప్రభాత వార్త :

మండలంలోని బురుగు పల్లి గ్రామంలో మదీనా మటన్ సెంటర్ నిర్వాహకుడు మహమ్మద్ షాదుల్లా అనే వ్యక్తి మదీనా మటన్ సెంటర్ బంపర్ లక్కీ డ్రా అని పేరుతో వంద రూపాయలు పెట్టి ఎవరైనా కూపన్ కొనుగోలు చేస్తే లక్కీ డ్రా పొందిన వారిలో మొదటి బహుమతి పొందిన వారికి కారు, రెండవ బహుమతి పొందిన వారికి మేక,మూడవ బహుమతి పొందిన వారికి రిఫ్రిజిరేటర్, బహుమతిగా ఇవ్వడం జరుగుతుంది అంటూ అమాయక ప్రజలను మోసం చేస్తూ డబ్బులు సంపాదిస్తున్నా వ్యక్తి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు గంగాధర ఎస్సై వంశీకృష్ణ తెలిపారు

## రాష్ట్ర, జిల్లా కమిటీల్లో కాటారం మండలానికి సముచిత స్థానం..

**-రాష్ట్ర జాయింగ్ సెక్రటరీగా పులి అశోక్**

**-కార్యవర్గ సభ్యునిగా దాసరి గట్టయ్య నియామకం**

కాటారం, జనవరి 9, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పద్మశాలి కుల సంఘం జిల్లా కమిటీని ఘనంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు కామారపు మురళి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల కార్యక్రమంలో కాటారం మండలానికి చెందిన పలువురు నాయకులకు రాష్ట్ర, జిల్లా కమిటీల్లో కీలక బాధ్యతలు అప్పగించారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ జాయింట్ సెక్రటరీగా పులి అశోక్, రాష్ట్ర కమిటీ ఎగ్జిక్యూటీవ్ మెంబర్‌గా దాసరి గట్టయ్య నియమితులయ్యారు. అలాగే జిల్లా కమిటీలో కాటారం మండలం నుండి జిల్లా జాయింట్ సెక్రటరీగా మాచర్ల రాజేందర్, జిల్లా కార్యవర్గ సభ్యునిగా పలాత్రి బలరాంలను ఎంపిక చేశారు. ఈసందర్భంగా కాటారం డివిజన్



నుండి తమ ఎంపికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి నూతన కార్యవర్గ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కుల బాంధవుల అభివృద్ధికి, సంఘం బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

# చొప్పదండి మున్సిపాలిటీని బీజేపీకి అప్పగించండి

**అభివృద్ధి చేసి చూపిస్తాము బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి.**

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి మున్సిపాలిటీ నీ బీజేపీకి అప్పగిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తామని, చొప్పదండి పట్టణ రూపురేఖలు మార్చడానికి కృషి చేస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం రోజున చొప్పదండి పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్ల అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో, ఆయా మున్సిపాలిటీలల్లో బీజేపీ అధికారంలో లేకపోయినప్పటికీ మున్సిపాలిటీ అభివృద్ధిల కోసం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల కోసం చొప్పదండి ప్రజలంతా ఆలోచించాల్సిన సమయం ఇదని, గతంలో కాంగ్రెస్ , బి ఆర్ ఎస్ లకు మున్సిపాలిటీని అప్పగిస్తే చేసింది



ఏంటో ఆలోచించాలన్నారు. చొప్పదండి పట్టణం అభివృద్ధిలో వెనుకబడి పోవడానికి కారణం ఆ రెండు పార్టీలే నన్నారు. అందుకే కేంద్రం లో అధికారంలో ఉండి నిధులు తీసుకువచ్చే పార్టీ బిజెపి కి ఈ ఎన్నికల్లో అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం వద్ద నయాపైసా లేదని, మున్సిపాలిటీకి ఇప్పటి వరకు పైసా ఇవ్వలేదని ఆయన ఘాటుగా విమర్శించారు.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు వేస్తే చొప్పదండి అభివృద్ధిని వ్యతిరేకించినట్టేనని, అందుకే చొప్పదండి అభివృద్ధి కోసం బిజెపిని గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ అండదండలతో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ సహాయ సహకారాలతో చొప్పదండి మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేయాలనే సంకల్పం బిజెపికి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్ల ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీ నారాయణ,రాష్ట కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి,జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ , ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దూలం కళ్యాణ్,మండల అధ్యక్షుడు మొగిలి మహేష్,మాజీ మండలాధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి,మాజీ పట్టణాధ్యక్షులు రాజన్నల రాజు,బత్తిని ప్రశాంత్,జిల్లా నాయకులు గుంజే శ్రీను,మంచికట్ల మల్లేష్,సంగ నరేష్,సమర సింహారెడ్డి,పట్టణ నాయకులు జిట్టా కుమార్,చల్లా అనూష్,బొడిగె సురేష్,అర్థవెల్లి శ్రీను,ఒలుగొత్తుల సురేష్,దండె మహేష్,శ్రీగాధ హరీష్,రాజేందర్,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

# పలిమెలలో సిఎం కప్ టార్చ్ ర్యాలీ

**-ఉత్సాహంగా పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు**

పలిమెల, జనవరి 9, ప్రభాతవార్త

సీఎం కప్-2026 క్రీడా పోటీల్లో భాగంగా పలిమెల మండలంలో టార్చ్ ర్యాలీ (క్రియేషన్ ఆఫ్ అవార్నెస్) కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పలిమెల మండల చౌరస్తా నుంచి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు టార్చ్ ర్యాలీ సాగి, క్రీడలపై ప్రజల్లో అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ జవ్వాజి పుష్పలత-తిరుపతి టార్చ్ ర్యాలీలో పాల్గొని గ్రామపంచాయతీ వరకు ర్యాలీగా నడిపించారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో సమావేశం నిర్వహించి, మండల పరిధిలో త్వరలో నిర్వహించబోయే గ్రామస్థాయి క్లస్టర్ లెవెల్ క్రీడా పోటీల వివరాలను ప్రజలకు వివరించారు.

**-క్రీడలతో శారీరక, మానసిక వికాసం : ఎంపీడిఓ సాయి పవన్..**




పలిమెల మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) సాయి పవన్, ఎస్ఓ రఘు మాట్లాడుతూ..ముఖ్యమంత్రి కప్ పోటీలు గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడతాయని అన్నారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. మండల విద్యాధికారి తిరుపతి, మండల పంచాయతీ అధికారి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ..ప్రభుత్వం క్రీడలకు ఇస్తున్న ప్రాధాన్యం చరిత్రాత్మకమని పేర్కొన్నారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించాలన్నారు.

**-విద్యార్థులు, క్రీడాకారులతో కళకళలాడిన ర్యాలీ..**

టార్చ్ ర్యాలీలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, పోలీస్ అధికారులు,పాఠశాల విద్యార్థులు, అలాగే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా క్రీడలే ఆరోగ్యం", ప్రతిభకు వేదిక – సీఎం కప్" వంటి నినాదాలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి.

**-గ్రామీణ యువతకు గొప్ప అవకాశమం**

ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ యువతకు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే గొప్ప అవకాశం లభిస్తుందని పలువురు వక్తలు తెలిపారు. క్రీడల ద్వారా యువతను వ్యసనాల నుంచి దూరంగా ఉంచి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి సీఎం కప్ దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.

**-విజయవంతంగా ముగిసిన కార్యక్రమం**

పలిమెల మండలంలో నిర్వహించిన ఈ టార్చ్ ర్యాలీ, అవగాహన సమావేశం ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల సమన్వయంతో అత్యంత విజయవంతంగా ముగిసింది. చీఫ్ మినిస్టర్స్ కప్ పోటీలకు పలిమెల మండలం నుంచి భారీ స్థాయిలో పాల్గొనాలని ప్రజాప్రతినిధులు, అధికారులు పిలుపునిచ్చారు.

## పులి అశోక్‌ను సన్మానించిన బిజేపి నాయకులు

కాటారం, జనవరి 9, ప్రభాతవార్త

పద్మశాలి కుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమించబడ్డ కాటారం గ్రామానికి చెందిన పులి అశోక్‌ను శుక్రవారం భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు దుర్గం తిరుపతి నేత, జిల్లెల శ్రీశైలం యాదవ్, బొంతల రవీందర్ ముదిరాజ్, జల్లారపు మల్లయ్య, గోగుల రాజేష్ నేత, తదితరులు పాల్గొన్నారు.



## కాటారంలో ఘనంగా 'సీఎం కప్' టార్చ్ ర్యాలీ..

కాటారం, జనవరి 9, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 'సీఎం కప్-2026' క్రీడల పోటీలపై ప్రజల్లో, విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు శుక్రవారం కాటారం మండలకేంద్రంలో భారీ టార్చ్ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి రఘు, ఎంపీడిఓ అడ్డూరి బాబు, తహశీల్దార్ ఎ.నాగరాజు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పంతకాని సడవలి, మార్కెట్ కమిటీ ఛైర్‌ఫర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్యతో పాటు ఇతర ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడల ప్రాముఖ్యతను వివరించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు, పీడీలు, పిటీలు ర్యాలీలో పాల్గొని సీఎం కప్ విజయవంతం కావాలని నినాదాలు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారిని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ సీఎం కప్-2026 పోటీలను నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ అవగాహన ర్యాలీ ద్వారా యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెరిగిందని నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడాకారులు, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత చైనా మాంజా విక్రయాలపై జిల్లా వ్యాప్తంగా పోలీసుల విస్తృత తనిఖీలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, శుక్రవారం జిల్లా వ్యాప్తంగా నిషేధిత చైనా మాంజా (నైలాన్ / సింథటిక్ దారాలు) విక్రయాలు జరుగకుండా పోలీస్ శాఖ ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా పట్టణాలు, మండల కేంద్రాలు, గ్రామాల్లోని గాలిపటాల దుకాణాలు, స్టేషనరీ షాపులు, తాత్కాలిక విక్రయ కేంద్రాలను విస్తృతంగా తనిఖీ చేశారు. నిషేధిత చైనా మాంజాను విక్రయించినా, నిల్వ ఉంచినా, రవాణా చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.చైనా మాంజా వల్ల మనుషులకు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు, చిన్నారులకు తీవ్రమైన ప్రమాదం పొంచి ఉందని, అలాగే పక్షులు, పర్యావరణానికి తీవ్ర నష్టం కలుగుతుందని తెలిపారు. గతంలో చోటుచేసుకున్న ప్రమాదాలు, ప్రాణనష్టాల నేపథ్యంలో చైనా మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని అన్నారు. ప్రజలు నిషేధిత చైనా మాంజాను కొనుగోలు చేయకుండా సహకరించాలని, ఎవరైనా చైనా మాంజాను విక్రయిస్తున్నట్లు గానీ, నిల్వ ఉంచినట్లు గానీ సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 కు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## తపోవన్ హైస్కూల్లో భోగి.. ఫుడ్ ఫెస్టివల్ సంబరాలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త

జగిత్యాల పట్టణం లోని తపోవన్ హైస్కూల్లో





శుక్రవారం చిన్నారులకు భోగి పండ్లు పోసి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు.తదుపరి ఫుడ్ ఫెస్టివల్ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. విద్యార్థినీ విద్యార్థులు తమ తల్లిదండ్రుల సహకారంతో విభిన్న రకాలైన కూరగాయలు,పండ్లు, పిండివంటలు మరియు స్వీట్లు తయారుచేసి ప్రదర్శనకు ఉంచారు. పోషకులు, అతిథులు ఈ ప్రదర్శనకు హాజరై వాటిని తిలకించడం, మెచ్చుకోవడం చాలా ఆనందంగా అనిపించింది. బాలురు ఆనందంగా గాలిపటాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అనుమల్ల శ్యామ్ మాట్లాడుతూ మా పాఠశాలలో సంస్కారవంతమైన విద్యతో పాటు అన్ని రకాల జాతీయ, రాష్ట్రీయ పండుగలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. పోషకులకు తల్లిదండ్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అనుమల శ్వేత మరియు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పోషకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్టడీ సర్కిల్లో దరఖాస్తుల కు ఆహ్వానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డు కులాల స్టడీ సర్కిల్,ఆధ్వర్యంలో నిర్వహించే 202526 సంవత్సరానికి ఐదు నెలల ఫౌండేషన్ కోర్సు రాష్ట్రస్థాయి అన్ని పోటీ పరీక్షలతో పాటుగా, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కొరకు బ్యాంకింగ్, ఆర్.ఆర్.బి., ఎస్.ఎస్.సి.అన్ని ఇతర పోటీ పరీక్షలకు, భోజన వసతి సౌకర్యాలతో పాటు స్టడీ మెటీరియల్స్ అందించే ఉచిత శిక్షణ కార్యక్రమానికి జగిత్యాల జిల్లాకు చెందిన అర్హులైన ఎస్.సి. ఎస్.టి. బి.సి. మైనారిటీ, వికలాంగుల స్త్రీ,పురుష అభ్యర్థుల నుండి ఆన్లైన్ వెబ్ సైట్ హెచ్ టిటిపి://టి ఎస్ స్టడీ సర్కిల్. సిఓ.ఇన్ వెబ్సైట్ ద్వారా 2026 జనవరి 9 నుండి 30 వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు కోరుతున్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల ఖర్చుల పరిశీలన

గొల్లపల్లి, ప్రభాతవార్త :



గత నెలలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచులుగా, వార్డు సభ్యులుగా పోటీచేసిన అభ్యర్థుల ఖర్చుల వివరాలను శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎన్నికల ఖర్చుల అబ్జర్వర్ సాయి కృష్ణ పరిశీలించారు. మండలంలో 27 గ్రామ పంచాయతీలలో 27 సర్పంచుల గాను 203 మంది సర్పంచులు పోటీచేశారు, 246 వార్డు సభ్యులకు గాను 613 మంది పోటీ చేశారు. గెలిచిన, ఓడిన అభ్యర్థులు తమ ఎన్నికల ఖర్చుల వివరాలను అబ్జర్వర్ కు అందజేశారు.అభ్యర్థుల బ్యాంకు ఖాతాలు,వారు చేసిన ఖర్చు వివరాలను అబ్జర్వర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల ఖర్చుల అబ్జర్వర్ సాయి కృష్ణ, ఎంపీడీవో రవీందర్రావు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## అనారోగ్య బాధితుడికి ఆర్థిక సహాయం



**చందుర్తి ప్రభాతవార్త** చందుర్తి మండల కేంద్రానికి చెందిన మర్రి మల్లేశం అనారోగ్యానికి గురై కరీంనగర్ లో ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా వైద్యానికి 8 లక్షల రూపాయల వరకు ఖర్చు అయిందని, మెరుగైన చికిత్స కోసం మరో 10లక్షల కావాలని డాక్టర్లు అంచనా వేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు, మల్లేశం జీవనోపాధి కోసం గ్రామంలో ఏయర్ కంప్రెషర్ నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు, మల్లేశం కు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న రామన్నపేట గ్రామానికి చెందిన ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ వారు మల్లేశం వైద్య చికిత్స కోసం 20వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు, ఇంకా ఎవరైనా దాతలు ఉంటే మల్లేశం ఆరోగ్యానికి మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయాన్ని అందించలని కోరారు.

## పూణే శిక్షణ తరగతుల్లో చందుర్తి సర్పంచ్

చందుర్తి ప్రభాతవార్త



మహారాష్ట్రలోని పూణే లో ఈనెల 8,9వ తేదీల్లో జరిగిన సర్పంచ్ ల శిక్షణ తరగతులకు చందుర్తి సర్పంచ్ పులి సత్యం హాజరయ్యారు8,9వ తేదీల్లో పూణే యశోదలో జరిగే శిక్షణ తరగతులకు రాజన్న సిరిసిల్ల జిల్లా నుండి ఒక సర్పంచ్ ఎంపిక కాగా చందుర్తి సర్పంచి ఈ కార్యక్రమానికి ఎంపికయ్యారు, మహిళా స్నేహపూర్వక గ్రామపంచాయతీ, మహిళల అవసరాలు, భద్రత, సాధికారికకు ప్రాధాన్యత నిచ్చే స్థానిక పాలక సంస్థ మహిళల భాగస్వామ్యం, సేవలు, హింస లేని వాతావరణం కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఈ అంశాన్ని ప్రోత్సహించడానికి మాడల్ మహిళా స్నేహ పూర్వక గ్రామపంచాయతీ అనే అంశంపై శిక్షణ ఇచ్చినట్టు చందుర్తి సర్పంచ్ సత్తయ్య తెలిపారు, ఈ శిక్షణ తరగతులకు చందుర్తి సర్పంచ్ ఎంపిక కావడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్తయ్య మాట్లాడుతూ మహిళా సంక్షేమం,అభివృద్ధి, అంగన్వాడి, ఆరోగ్యం, గ్రామాల్లో పరిశుభ్రత తదితర వాటిపై పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చినట్లు ఆయన తెలిపారు, చందుర్తి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి జిల్లాకే ఆదర్శంగా నిలుపుతానని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

ప్రభాతవార్త కొనరావుపేట



సీఎం శ్రీ ఎంపీపీ ఎస్ కొనరావుపేట పాఠశాలలో ఆహారోత్సవ కార్యక్రమం ఏక్ భారత్. శ్రేష్ఠ భారత్ కార్యక్రమం తో పాటు ముందస్తు సంక్రాంతి సంబరాలు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు ఇందులో భాగంగా హర్యానా రాష్ట్రానికి చెందిన అనేక రకాల ఆహార పదార్థాలను తయారు చేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మదన్ లాల్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యాతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని అన్నారు విద్యార్థుల వేషధారణ అందరిని అలరించాయి ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మస్కూరి కాశీరాం మండల విద్యాధికారి మురళి నాయక్ ఉప సర్పంచ్ జింక రేవతి జింక రేవతి.వార్డ్ మెంబర్లు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు. మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సనుగుల పాఠశాలలో విద్యార్థులకు 'మోదీ గిఫ్ట్' సైకిళ్ల పంపిణీ

చందుర్తి ప్రభాతవార్త



చందుర్తి మండలం సనుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పదవ తరగతి విద్యార్థులకు శుక్రవారం సైకిళ్లను పంపిణీ చేశారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ 'మోదీ గిఫ్ట్' పేరుతో విద్యార్థుల కోసం పంపిన ఈ సైకిళ్లను బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సైకిళ్ల ను అందజేశారు. ఈ సందర్భంగా సిరికొండ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించాలనే ఉద్దేశంతో విద్యార్థుల సౌకర్యార్థం కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోసర్పంచులు బొడిగే లావణ్య అనిల్, నరాగుల వాణి గంగ స్వామి బిజెపి పార్టీ మండల అధ్యక్షులు మొకిలే విజేందర్ నాయకులు మార్త సత్తయ్య, చిర్రం తిరుపతి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబురాలు

రుద్రంగి ప్రభాత వార్త:




రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబురాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.సంక్రాంతి పండగ పురస్కరించుకొని మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలుగు వాళ్ల సంస్కృతి సాంప్రదాయాల్లో ఈ పండుగలు ఒక భాగమని అన్నారు. సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవలిసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సంస్కృతి సాంప్రదాయాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. అనంతరం పోటీల్లోగెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి,ఎలిగేటి నరేష్, ఎర్రం గంగ నర్సయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలపై నల్ల బ్యాడ్జీలతో నిరసన

చందుర్తి ప్రభాతవార్త:



సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుండి మినహాయింపు తో పాటు, జాతీయ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని చందుర్తి మండలం ఎన్గల్ జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఆల్ ఇండియా జాయింట్ యాక్షన్ కమిటీ ఆఫ్ టీచర్స్ ఆర్గనైజేషన్స్ పిలుపు మేరకు జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని మండలంలోని ఎన్గల్, సనుగుల ప్రభుత్వ పాఠశాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ పట్టివేత : ఎస్సై రమేష్

చందుర్తి ప్రభాతవార్త



అక్రమంగా మట్టిని తరలిస్తున్న టిప్పర్ ను శుక్రవారం పట్టుకున్నట్లు చందుర్తి ఎస్సై రమేష్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం జోగాపూర్ గ్రామంలో ఎలాంటి అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్న టిప్పర్ ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. తదుపరి చర్యలపై రెవెన్యూ అధి కారులకు అప్పగించనున్నట్లు పేర్కొ న్నారు. గత మూడు రోజుల క్రితం బండపల్లి గ్రామంలో అనుమతి లేకుండా మట్టిని తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేశారు, పోలీసులు అక్రమ మట్టి, ఇసుక రవాణపై ఉక్కు పాదం మోపుతున్నారు.

## పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి వేడుకలు

చందుర్తి ప్రభాతవార్త



సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం చందుర్తి మండలంలోని నర్సింగాపూర్, ఆశిరెడ్డిపల్లి, సనుగుల ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వేసిన రంగవల్లులు, గొబ్బెమ్మలు పండగ ప్రాచీర్యాన్ని ప్రతిబింబించేలా చేశాయి. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ రానున్న తరాలకు సంస్కృతి సాంప్రదాయాలను అందించేందుకు కృషి చేయాలని సూచించారు. సంక్రాంతి ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు, ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కట్కూరి ముఖేష్, జలంధర్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్గల్ అంగన్వాడి కేంద్రంలో అక్షరభ్యాసం

హాజరైన సర్పంచ్ శోభారాణి

**చందుర్తి ప్రభాతవార్త** చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో ఒకటవ అంగన్ వాడి కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు గ్రామ సర్పంచి అసనిపర్తి శోభారాణి సుధాకర్ అక్షరాభ్యాసం చేయించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన, జన్మదిన వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు, అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు, అంగన్వాడి కేంద్రం అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జలంధర్ అంగన్వాడి ఉపాధ్యాయులు గడ్డం జ్యోతి, మాదాసు రమా పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

చందుర్తి ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చందుర్తి సీఐ, వెంకటేశ్వర్లు తెలిపారు, రోడ్డు భద్రత కు సంబంధించి రోడ్డుప్రమా దాలు జరగకుండా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న స్థలాలను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు వేములవాడ నుండి కోరుట్ల వెళ్లే దారిలో చందుర్తి మండలం లో మర్రిగడ్డ, చందుర్తి బస్టాండ్ వద్ద, మూడపల్లి పోచమ్మ గుడి వద్ద మూలమలుపు, రుద్రంగి మండల కేంద్రంలో మూలమలుపు ఉన్న ప్రమాదలు సంబవించే రోడ్డును తనిఖీ చేసి ప్రమాదలు జరిగే రోడ్డుపైన రంబుల్ స్ట్రిప్, ఫ్లడ్ లైట్స్ , సోలార్ లైట్లు, అజార్డ్ మార్కర్స్ వేగనియంత్రణకు అమర్చుటకై స్థలాలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణాశాఖ సభ్యులు సంగీతం శ్రీనాథ్, వాహన తనిఖీ అధికారి వంశీధర్, ఆర్ అండ్ బి ఏఈ నవ్య, ఎస్సై రమేష్, మర్రిగడ్డ సర్పంచ్ దూది మనిషా శ్రీనివాసరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంత తపురి బాలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దాం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేద్దామని సర్పంచ్ జలగం అరవిందరావు కోరారు. శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతకాలంగా నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ సభ దోహదపడుతుం దన్నారు. గ్రామంలో నెలకొన్న ఏదైనా సమస్యలు ఉంటే మీ సభ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే పరిష్కారం దిశగా కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ బిట్ల బాబు, కార్యదర్శి, వార్డు సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ

చందుర్తి ప్రభాతవార్త

అంగన్వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ అన్నారు, చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో శుక్రవారం అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు గ్రామ సర్పంచి చిలుక మల్లేశ్వరి అంజి బాబు ఆధ్వర్యంలో అక్షరభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం, జన్మదిన వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు, కేంద్రంలో చిన్నారులకు, గర్భవతులకు, బాలింతలకు మంచి పౌష్టికాహారం అందివ్వడం జరుగుతుందన్నారు. ఐసిడిఎస్ సేవల గురించి ఆరోగ్య లక్ష్మి పథకం గురించి గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు రాధిక, పద్మ, పిల్లల తల్లులు పాల్గొన్నారు. అలాగే మండలంలో మర్రిగడ్డ గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు గ్రామ సర్పంచి దూది మనిషా శ్రీనివాసరెడ్డి అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ విజయ తదితరులు పాల్గొన్నారు.



## చెరువులు,కుంటల పరిశీలన

మెట్ పల్లి, ప్రభాతవార్త:



మండలంలోని ఆత్మకూర్ బొమ్మెన కుంట, పెద్ద చెరువు నింపాలని కొంత కాలంగా గ్రామస్థులు కోరగా.. సంబంధిత చెరువులు కుంటలను ఇరిగేషన్ అధికారులు ఈఈ సురేష్, డీ ఈ అరుణ్ లు, సర్పంచ్ చిట్యాల రాజార్నా, రైతులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈఈ మాట్లాడుతూ.. రైతుల సాగు నీటి సమస్య పరిస్కారం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కసడి తిరుపతి, రైతులు మగ్గిడి భూమారెడ్డి ,చౌటుపల్లి అంజయ్య ,లక్కం మహిపాల్, దుద్దుల తిరుపతి, విడిసి చైర్మెన్ రమేశ్, సుధాకర్, మత్స్య కార్మికులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త:



పట్టణంలోని సింగాపూర్ లో ఉచిత మెగా ఆయుర్వేదిక్ వైద్య శిబిరం శుక్రవారం నిర్వహించగా విశేష స్పందన లభించింది. ఇందులో భాగంగా ప్రజలు తమ ఆరోగ్య సమస్యలపై ఆయుర్వేదిక్ డాక్టర్ బెజ్జారపు మురళి పరీక్షి ంచి వారికి తగిన పరీక్షలు నిర్వహించి తగిన మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గంగాసాగర్ పిల్లల సమస్యలపై వారు పరీక్షి ంచి పిల్లలకు తగు మందులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బెజ్జారపు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ యామ రాజయ్య, సాయి శ్రీనివాస హాస్పిటల్ మేనేజ్మెంట్ ఆవుట్ల లక్ష్మణ్ హాస్పిటల్స్ సిబ్బంది ముధం సింధు, ప్రసాద్, మనీ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ పార్వతీపురం వసతి గదులలో నాగుపాము

భయాందోళనకు గురైన భక్తులు

**వేములవాడ టౌన్, ప్రభాతవార్త** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పార్వతిపురం ధర్మశాల ఆఫీసులో నాగుపాము ప్రత్యక్షమైందివెంటనే అప్రమత్తమైన అధికారులు స్నేక్ క్యాచర్ కు సమాచారం ఇవ్వగా నాగుపామును పట్టుకొని పట్టణ శివారులోని నిర్మానుష్య ప్రాంతంలో వదిలివేశారు. శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం వద్ద తరచూ పాములు ప్రత్యక్షం కావడంతో భక్తులు భయాందోళనకు గురవుతున్నారు

## వేములవాడలో 3వ పటేల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:



రాష్ట్ర వ్యాప్త పటేల్ 3వ క్రికెట్ ప్రీమియర్ లీగ్ పటేల్ యూత్ ఫోర్స్ ఫౌండర్ తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ ఆధ్వర్యంలో వేములవాడలో ఘనంగా ప్రారంభమ య్యాయిఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవహ్యాజరయ్యి టాస్ వేసి క్రికెట్ మ్యాచ్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు సామాజిక వర్గాన్ని ఒక్క తాటిపైకి చేర్చుట కోసం ప్రతి సంవత్సరం క్రికెట్ ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తున్నాంఅనితెలిపారు ఈ కార్యక్రమంలో పొలాస నరేందర్, మారం కుమార్, కూరగాయల మల్లేశం, మరాఠీ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# ముదిమాణిక్యం లో అయుదేళ్ల పాటు....

## జిపి సిబ్బందికి 15 లక్షల ఉచిత ప్రమాద బీమా

## సర్పంచ్ బోయిని రమేష్

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం లో గ్రామ సర్పంచ్ బోయిని రమేష్ అద్యక్షతన తొలి పాలకవర్గ సమావేశం శుక్రవారం రోజు జరిగింది. ఇట్టి పాలకవర్గ సమావేశంలో పలు అంశాల్ని, అభివృద్ధి పనుల కోసం తీర్మాణాలు చేశారు. ఇందులో ముఖ్యంగా ముదిమాణిక్యం గ్రామంలో చదువుకున్న నిరుద్యోగుల కోసం గ్రామపంచాయతీ పాత భవనాన్ని లైబ్రరియంగా చేయుటకు తీర్మానించనైనది. గ్రామ పంచాయతీ సిబ్బంధి కోరకు దుస్తులు పనిముట్లు పంపిణీ చేయడం జరిగింది. అదే విధంగా వారికి సర్పంచ్ సొంత ఖర్చులతో అయిదేళ్ల పాటు ప్రతి ఒక్క పారిశుద్య కార్మికుల



కోసం 15 లక్షల ప్రమాద భీమా కల్పించడం జరిగిందని, దీనికీ సంబందించిన బ్నాడ్ పేపర్లు కూడా వారికి సమర్పించడం జరిగిందని సర్పంచ్ రమేష్ తెలిపారు.గ్రామంలోని వివాహ వార్షిక దినోత్సవ సందర్భంగా దంపతులకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఒక్క మొక్కను బహుకరణ చేయడము జరుగుతుందన్నారు. నూతన గ్రామపంచాయతీ చుట్టు ప్రహరీ గోడ నిర్మాణం చేయ్నుడ గురించి తీర్మానించనైనది.వైకుంత రథం, బాడీ ప్రిజర్ బాక్స్ (దాతల సహకారంతో) కొనుగోలు చేయడం జరుగుతుందని చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరుణ్,ఉప సర్పంచ్ పూదరి పరుశరాములు , పాలకవర్గ వార్డు సభ్యులు పచ్చిమట్ల శ్రీనివాస్, పోతరాజు మునీందర్ , పూదర రేణుక, దోనపాటి స్రవంతి, వేల్పుల శ్రీకాంత్ . పచ్చిమట్ల జగన్, బోయిని రేణుక, కాదాసు సరస్వతి, వేల్పుల శ్రీకాంత్, జేరిపోతుల పరశురాములు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన సర్పంచులకు సన్మానం

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలంలోని మల్లారెడ్డి గ్రామ పెద్దమ్మ తల్లి ఆవరణలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డి పల్లి తెలంగాణ ముదిరాజ్ జాక్ సంయుక్త నిర్వహణలో నిర్వహించిన సర్పంచుల సన్మాన సభలో వీణవంక మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులకు, ఉప సర్పంచులతో పాటు కరీంనగర్ జిల్లాలోని ముదిరాజ్ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు శుక్రవారం ముదిరాజ్ సంఘ నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ జాక్ రాష్ట్ర చైర్మన్ పొల్కం లక్ష్మి నారాయణ ముదిరాజ్, రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గుండ్లపల్లి శ్రీనివాస్ ముదిరాజ్, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు లింగాల పుష్పలత ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త నీరజ ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి లక్ష్మయ్య ముదిరాజ్, గౌరి శంకర్ ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు, (మత్స్య విభాగం) మంద నగేష్, పోరాట సమితి కరీంనగర్ పట్టణ అధ్యక్షుడు నిమ్మల కిషన్ ముదిరాజ్, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, ముదిరాజ్ జాక్ కరీంనగర్ జిల్లా చైర్మన్ గోనెల సమ్మన్న, అమ్మ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్ తో పాటు మాజీ సర్పంచ్ మేకల ఎల్లా రెడ్డి, కళాకారులు పాల్గొన్నారు.



# జాతీయ స్థాయిలో బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు కానిపర్తి క్రీడాకారులు ఎంపిక

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలం కానిపర్తి గ్రామానికి చెందిన క్రీడాకారులు జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారు. కమలాపూర్ మండలం కానిపర్తి గ్రామానికి చెందిన సందెల అజయ్, కథర్ల గణేష్, పొలబోయిన












వికాస్, కన్నెబోయిన సిద్ధార్థ అల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ ఛాంపి యన్ షిప్‌కు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని కాకతీయ యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ పి. మధు ఒక ప్రకటనలో తెలిపారు. అదే గ్రామానికి చెందిన సీనియర్ ప్లేయర్, కోచ్ దాసరి రమేష్ కుమారుడు రాజు, జేఎన్టీ యూ హైదరాబాద్ యూనివర్సిటీకి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఈ ఐదుగు రు క్రీడాకారులు ఈ నెల చెన్నైలో 14-17 తేదీల్లో జరగబోయే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారు. ఒకే గ్రామం నుండి ఐదుగురు క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అవడం పట్ల సీనియర్ క్రీడాకారులు రమేష్, కుమార్, శ్రీనివాస్, గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# కమలాపూర్ జూనియర్ కళాశాలలో రంగవల్లి పోటీలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో రంగవల్లి, వ్యాసరచన పోటీలు అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. జనవరి 12న జరగనున్న స్వామి




వివేకానంద జన్మదినం (జాతీయ యువజన దినోత్సవం) పురస్కరించుకుని నిర్వహిస్తున్న యువజన ఉత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ జి. మాధవి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండుగ యొక్క సాంస్కృతిక ప్రాముఖ్యతను వివరించారు. దేశాభివృద్ధిలో, సమాజ నిర్మాణంలో విద్యార్థులు, యువత కీలక పాత్ర పోషించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓఎ జ్యోతి, అధ్యాపక బృందం సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, కవిత, శారద, రజిత, సరోజన, చంద్రశేఖర్, కుమార్, కుమారస్వామి, శోభ, యామిని, సురేందర్ రెడ్డి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ నైపుణ్యాలను ప్రదర్శించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# క్రీడల్లో విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

**-- కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి**

**కమలాపూర్, ప్రభాత వార్త:**

సిఎం కప్ టార్చ్ కార్యక్రమంలో భాగంగా కమలాపూర్ మండల కేంద్రంతో పాటు అంబాల, గూడూరు, శనిగరం గ్రామాల మీదుగా ప్రజాప్రతినిధులు, విద్యార్థులు



అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఝాన్సీ రాణి మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ లకు బానిసలు కాకుండా, శారీరక దారుధ్యం, మానసిక ఉల్లాసం కోసం క్రీడలలో పాల్గొనాలన్నారు. గ్రామ స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడలలో రాణించడానికి విద్యార్థులు కృషి చేయాలనే లక్ష్యంతోనే మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, క్రీడా శాఖ మంత్రి వాకాటి శ్రీహరి సీఎం కప్ టార్చ్ ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్, కమలాపూర్ ఎస్ఐ మధు, మండల విద్యాధికారి శ్రీధర్, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్, గుండపు చరణ్ పటేల్, పోడేటి బిక్షపతి, డైరెక్టర్ జనగాని శివకృష్ణ, విష్ణుదాసు వంశీధర్ రావు, దూడ శ్రీకాంత్, శనిగరం రమేష్, పుల్ల శోభన్ బాబు, భాషబోయిన రమేష్, అబ్బరవీణ అనిల్, మనీష్, శివానందం ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మకు అక్షరమాలపై అవగాహన

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



మెప్మా ఆధ్వర్యంలో హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఆర్పీలకు, ఓబిలకు అమ్మకు అక్షరమాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య మాట్లాడుతూ పట్టణాల్లో అక్షరాస్యత పెంచడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అన్నారు. ప్రతి ఒక్కరిని ఏ విధంగా చదివించాలి అనే అంశంపై ఆయన వారికి వివరించారు. ఇది మనమే వారికి చెప్పే విధానంలోనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా టిఎంసి మల్లీశ్వరి, సిఆర్పీలు అరుణ, శోభారాణి, సిఎల్ఆర్పీ రమాదేవి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో ఫాతిమా జయంతి వేడుకలు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

హుజురాబాద్ పట్టణంలోని మామిండ్లవాడలో మొదటి ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 195వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య, కమిటీ చైర్మన్ ఎస్కె జలీల్, ఈశ్వర్ రెడ్డి, వేల్పుల రత్నం, భీమోజు సదానందం, సాదుల రవీందర్, విష్ణుదాస్ గోపాల రావు, ఉప్పు శ్రీనివాస్, కొలిపాక సమ్మయ్య, లక్ష్మణమూర్తి, అజ్జు, ఎండి. ఖాలీద్ హుస్సేన్, వేల్పుల ప్రభాకర్, బాబా, జిలాని, ఎండి. సల్మాన్ పాల్గొన్నారు.



# శంభునిపల్లి గ్రామపంచాయతీకు జాతీయ స్థాయి ఉత్తమ బహుమతి

**-- మహిళా సాధికారతలో శంభునిపల్లి విజయం**

**కమలాపూర్, ప్రభాత వార్త:**

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని శంభునిపల్లి గ్రామపంచాయతీ జాతీయ స్థాయిలో ఉత్తమ బహుమతి గెలుచుకుంది. మహిళా ఆదర్శ గ్రామ పంచాయతీల నిర్వహణ ఉత్తమ పద్ధతుల వర్క్‌షాప్‌లో శంభునిపల్లి గ్రామపంచాయతీ ఈ అవార్డును సాధించిందని కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబు తెలిపారు. పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మహారాష్ట్రలోని పుణెలో నిర్వహించిన జాతీయ వేదికపై వివిధ రాష్ట్రాలకు చెందిన విజయవంతమైన మోడల్ గ్రామాల విభాగంలో శంభునిపల్లి గ్రామపంచాయతీ డాక్యుమెంటరీ ప్రదర్శించబడింది. మహిళా సాధికారత - గ్రామాల సాధికారత అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా ఎన్నికైన మహిళా ప్రతినిధులు, అధికారులు, నిపుణులు పాల్గొన్నారు. శంభునిపల్లి గ్రామానికి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు రావడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా 8 గ్రామ పంచాయతీలకు ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు వచ్చింది. అందులో శంభునిపల్లి ఒకటి కావడం సంతోషంగా ఉందని గ్రామపంచాయతీ సెక్రెటరీ సాహితీ రెడ్డిని ఎంపీడీవో అభినందించారు.





## వేణుగోపాలస్వామి దేవాలయం వద్ద జరుగుతున్న పనులను పరిశీలించిన సర్పంచ్

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం కమచర్ల గ్రామంలోని శ్రీ శ్రీ సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో గోదాదేవి కల్యాణోత్సవాల కొరకు గుడి వెనకాల జరుగుతున్న పనులను శుక్రవారం సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి పటేల్ పరిశీలించారు. గుడి వెనకాల, పిచ్చి మొక్కలు చెత్తాచెదారం పేరు పోవడంతో జెసిబి సాయం తో తొలగించారు. అలాగే ఐదో వార్డులో వీధి దీపాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వార్డు ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి సిబ్బంది తో వీధిపాలను వెంటనే అమర్చడం జరిగింది. వార్డు సందర్శనలో బాగా ప్రజల సమస్యలను సర్పంచ్ శారద అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణానగర్ చెందిన ప్రజలు సర్పంచ్ శారద కుమారస్వామి, వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందని సర్పంచ్ శారద కుమారస్వామి పటేల్ గ్రామస్తులకు సూచించారు.

## సింగరేణి ఆర్జీ 3లో సందర్శించిన డైరెక్టర్

రామగిరి, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 3 ఏరియాను సంస్థ డైరెక్టర్ ఇఅండ్ఎం ఎం.తిరుమల్ రావు శుక్రవారం సందర్శించారు. జిఎం కార్యాలయంలో జిఎం ఎన్.మధుసూదన్‌తోపాటు ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి యంత్రాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగించి, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలన్నారు. తదుపరి ఓసిపి 1 డంపు పై నడుస్తున్న 37 మెగావాట్ల సోలార్ ప్లాంట్ స్థలాన్ని పరిశీలించి, పనులను వేగవంతం చేసి త్వరితగతిన సోలార్ ప్లాంట్ ఉత్పత్తి అందుబాటు లో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి తీసుకుంటున్న చర్యల గురించి జిఎం వివరించారు. అనంతరం జిఎంలు ఎస్.మధుసూదన్, బి.వెంకటయ్య, ఇతర అధికారులు డైరెక్టర్‌ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సోలార్ జనరల్ మేనేజర్ సీతారామం, ఎస్ఓటూజిఎం డైరెక్టర్ వై.విజయ శేఖర బాబు, ఏరియా ఇంజినీర్ సుధాకర్ రెడ్డి, ఎస్ఓటూజిఎం ఎం.రామ్మోహన్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జి.శంకర్, ఏరియా సర్వే ఆఫీసర్ జనార్ధనరెడ్డి, ఎస్టేట్స్ అధికారి ఐలయ్య, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బిరుద్దీన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెరిక సంఘం పాలకుర్తి మండల నూతన కమిటీ ఎన్నిక





పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పాలకుర్తి మండలం కుక్కల గూడూరులో పురగిరి క్షత్రియ పెరుక సంఘం నూతన కమిటీ ఎన్నిక శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథులుగా పెరిక సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు కందుల సంధ్యారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పోతరాజుల రాజేందర్, ఉపాధ్యక్షులు నలిమెల సాగర్, పనాస తిరుపతి, ప్రధాన కార్యదర్శి బుద్దే సాగర్, కార్యదర్శులుగా కందుల శ్రీనివాస్, చెల్లె శ్రీనివాస్, కోశాధికారిగా ముద్దసాని సత్తయ్య, కార్యవర్గ సభ్యులుగా బుద్దే గంగయ్య, బుద్దే చంద్రయ్య, బడుగు తిరుపతి, కందుల సారయ్య, కానుగంటి సత్తయ్యలు ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి కందుల సంధ్యారాణి శుభాకకాంక్షలు తెలిపారు. సంఘ ఐక్యతతో పాటు యువతను సంఘ కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వామ్యం చేయాలని, విద్య, ఉపాధి మరియు సామాజిక సేవా కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని సూచించారు.

## ఛత్రపతి శివాజీ యువసేన నుంచి రూ.73,247 ఆర్థిక సాయం

రామగిరి, ప్రభాతవార్త:



కమాన్‌పూర్ మండల కేంద్రంలోని బాపూజీ నగర్‌కు చెందిన కొంతం చందు (రామ్మూర్తి కుమారుడు) ఇటీవల రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయ్యాలై హైదరాబాద్‌లోని సిటీ న్యూరో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. వైద్యులు చికిత్సకు సుమారు రూ.10 లక్షల వరకు ఖర్చవుతుందని పేర్కొనగా, ఇప్పటికే రూ.2 లక్షల వరకు అప్పు చేసి వైద్యం చేయిస్తున్న నిరుపేద కుటుంబ పరిస్థితి స్థానికులను కదిలించింది. ఈ దుస్థితికి స్పందించిన ఛత్రపతి శివాజీ యువసేన 'మనిషికి మనిషి సాయం' అనే నినాదంతో ముందుకొచ్చింది. కార్యకర్తలు, మిత్రులు, కమాన్‌పూర్ ప్రజలు, సోషల్ మీడియా ద్వారా విరాళాలు సేకరించి మొత్తం రూ.73,247 ఆర్థిక సాయాన్ని సమీకరించారు. ఈ మొత్తాన్ని కమాన్‌పూర్ సర్పంచ్ రంగు సత్య నారాయణ, కమాన్‌పూర్ ఎస్సై కొట్టే ప్రసాద్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపల్లె ఉపసర్పంచ్ కొత్తపెల్లి సతీష్, బీజేపీ నాయకులు మచ్చగిరి రాము, జంగాపెల్లి అజయ్, కాంగ్రెస్ నాయకులు పిన్‌రెడ్డి కిషన్‌రెడ్డి, 10వ వార్డు సభ్యుడు మెరుగు కుమార్, బీఆర్ఎస్ నాయకుడు గుర్రం లక్ష్మమల్లు పాల్గొన్నారు. అలాగే యువసేన వ్యవస్థాపకుడు జంగపెల్లి శ్రీనివాస్, నాయకులు జంగపెల్లి సతీష్, మల్యాల శేఖర్, కొమ్ము శ్రీనివాస్, మేకల శ్రీనివాస్, బొడ్డుపెల్లి సాగర్, వోద్నాల హరీష్, జంగపెల్లి రవి, దయ్యాల సురేష్, కామ సంతోష్ తదితరులు హాజరయ్యారు.

## ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చే టి ఎస్ యు టి ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ స్టేట్ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ 2026 నూతన సంవత్సర క్యాలండర్ ను ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అద్భుతంగా అభివృద్ధి చెందుతున్నాయని అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను పెంచి అభివృద్ధి చేయాలన్నారు. దేశంలో లేని అత్యున్నతమైన ఇంటిగ్రేట్ పాఠశాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించడం రాష్ట్రంలో విద్య అభివృద్ధి పై దృష్టి అన్నారు. ఉపాధ్యాయులకు రావలసిన అన్ని బకాయిలు త్వరలోనే అందుతాయి అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుక్కోవాల శ్యాంసుందర్ అంబటి భూమేశ్వర్, ఉపాధ్యక్షులు డా. టి. శ్రీనివాస్, కోశాధికారి ఓజ్జ శ్రీనివాస్, పి. వి. ప్రసాద్, ఓట్ కన్వీనర్ వేముల శ్రీనివాస్, మాసం చిరంజీవి, బబ్బురి రాజేందర్, బల్ల సత్యనారాయణ, ప్రభాకర్,టి. చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## పలు రూరల్ గ్రామాలలో విద్యుత్ అంతరాయం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

2026 జనవరి 10వ తేదీ శని వారం రోజున ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రం వాటర్ వర్క్స్,33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రం అంతర్గామ లలో మరమత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిపిలివేయడం జరుగుతుందని హస్నాబాద్, లింగంపేట్,చెల్గల్ ప్రాంత ఇండస్ట్రియల్ విద్యుత్ వినియోగదారులు,అంతర్గామ, అంబరిపేట, ఒడ్డెరా కాలనీ గ్రామాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలనిఅలాగే మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రం టి ఆర్ నగర్ లో మరమత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిపిలివేయడం జరుగుతుందని టి ఆర్ నగర్,ధరూర్ నర్సింగాపూర్ గ్రామాల్లో విద్యుత్ వినియోగదారులు సహరకరించగలరు. సహకరించవలసిందిగా జగిత్యాల డివిజనల్ ఇంజనీర్ విద్యుత్ శాఖ కె.గంగారాం ఓ ప్రకటనలో తెలిపారు.

## జగిత్యాల జిల్లా సెర్ప్ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యవర్గ అధ్యక్షునిగా ఎన్నికైన డా.మెట్టు దాసు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల జిల్లా కేంద్రంలోని సెర్ప్ కార్యాలయంలోఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం శుక్రవారం రోజున నిర్వహించారు ఈ కార్యవర్గ సమావేశంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించుకోవడం జరిగింది.అనంతరం జగిత్యాల జిల్లా నూతన కార్యవర్గాన్ని ఓటింగ్ ద్వారా ఎన్నుకోవటం జరిగింది అధ్యక్షులుగా డా,మెట్టు దాసు,ప్రధాన కార్యదర్శిగా సంఘ రత్నాకర్,కోశాధికారిగా కోల సత్యనారాయణ,సహాయ కార్యదర్శిలుగా పొట్టవతిని శాంత,గుమ్ముల తిరుపతి ఉపాధ్యక్షులుగా,అంకం పద్మ వెంగళ దాస్ గంగాధర్ లను ఎన్నుకున్నారుఈ సందర్భంగా నూతనంగాఎన్నికైన అధ్యక్షుడు మెట్టు దాస్ మాట్లాడుతూ ఉద్యోగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సంఘం అభివృద్ధికి కృషిచేస్తానని తనపై నమ్మకంతో అధ్యక్షుడుగా భారీ మెజారిటీతో గెలుపించిన ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన స్పెషలాఫీసర్ రమణారావు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఎస్ .కె.ఎన్.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం రోజున ఇంటర్మీడియట్ బోర్డు నుండి ఆకస్మిక తనిఖీ కి వచ్చిన స్పెషల్ ఆఫీసర్ రమణ రావు జగిత్యాల జిల్లాలోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, రాబోయే ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్ మార్చి 2026 ప్రాక్టికల్ ఎగ్జామ్స్ కు సంబంధించిన మోలిక వసతులు ,లాబొరేటరీస్ బలోపేతం చేయడం కొరకు కమిషనర్ మంజూరు చేసిన నిధి నుండి కావలిసిన కెమికల్స్, లిక్విడ్స్ , పరికరాలను సమకూర్చుకోవడానికి గాను జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల ల ప్రిన్సిపల్స్ తో సమావేశం ఏర్పాటు చేసి, అనేక విషయాలపై చర్చించి, అవసరమైన సూచనలు చేశారు.ఇందులో భాగంగా సారంగాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ను తనిఖీ చేయడం జరిగింది. అలాగే విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ పరీక్షల సన్నద్ధత కొరకై తగిన సూచనలు చేశారు.జిల్లా కేంద్రం లోనీ ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జరిగిన సమావేశంలో జిల్లా విద్యాధికారి బి. నారాయణ,వివిధ కళాశాల ల ప్రిన్సిపల్స్ ఇంచార్జి ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

## టి ఎస్ యు టి ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త.




ఎస్ యు టి ఎఫ్ క్యాలెండర్ ను జగిత్యాల ఎం ఎల్ ఎ డాక్టర్ సంజయ్ కుమార్ శుక్రవారం ఆయన కార్యాలయం లో ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల లు ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అద్భుతంగా అభివృద్ధి చెందుతున్నాయని అదే విధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను పెంచి అభివృద్ధి చేయాలన్నారు. దేశంలో లేని అత్యున్నతమైన ఇంటిగ్రేట్ పాఠశాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించడం రాష్ట్రంలో విద్య అభివృద్ధి పై దృష్టి అన్నారు. ఉపాధ్యాయులకు రావలసిన అన్ని బకాయిలు త్వరలోనే అందుతాయి అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుక్కోవాల శ్యాంసుందర్ అంబటి భూమేశ్వర్, ఉపాధ్యక్షులు డా. టి. శ్రీనివాస్, కోశాధికారి ఓజ్జ శ్రీనివాస్, పి. వి. ప్రసాద్, ఓట్ కన్వీనర్ వేముల శ్రీనివాస్, మాసం చిరంజీవి, బబ్బురి రాజేందర్, బల్ల సత్యనారాయణ, ప్రభాకర్,టి. చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు..